ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
కడప fb.com/vaartha
PUBLISHED FROM KADAPA, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
16-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 16, పేజీలు : 8+4 వెల : 6.50

బాల్య వివాహాల కేసుల్లో పోక్సో ఎందుకు? 5లో
ఐదేళ్లలో రెండు లక్షల సహకార సొసైటీలు

# రాష్ట్రంలో మరో ఉక్కు నగరం

## జమ్మలమడుగులో ఉక్కు ఫ్యాక్టరీకి భూమిపూజ చేసిన సిఎం జగన్, జిందాల్

### రూ. 8,800 కోట్లతో సున్నపురాళ్లపల్లె కొండలవద్ద నిర్మాణం

### ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా నిరాడంబరంగా కార్యక్రమం



బుధవారం సున్నపురాళ్లపల్లెలో ఉక్కు కార్మాగారినికి భూమిపూజ చేస్తున్న సిఎం జగన్, జిందాల్

**జమ్మలమడుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** జమ్మలమడుగు మరో ఉక్కు నగరంగా మారబోతోంది. రానున్న 30 నెలల్లో ఉక్కు కర్మాగారం నిర్మాణం కానుంది. రూ.8800 కోట్ల పెట్టుబడితో, 30 లక్షల టన్నుల సామర్థ్యంతో సున్నపురాళ్లపల్లె కొండలపై అధునాతన ఉక్కు కర్మాగారం కొలువు దీరబోతోంది. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి లభించనుంది. కర్మాగారంలో 75% ఉద్యోగాలు స్థానికులకే కల్పించనున్నట్లు సిఎం జగన్ ప్రకటించడంతో స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి.

**నిరాడంబరంగా భూమి పూజ కార్యక్రమం..**
ఉక్కు కర్మాగార నిర్మాణానికి బుధవారం ఉదయం 11 గంటల సమయంలో సిఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి జేఎస్‌డబ్ల్యూఎస్ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్‌లు కలిసి సంయుక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం అద్భుతం, నిరాడంబరంగా సాగింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ జిల్లాలో అమలులో ఉండడంతో కేవలం వెయ్యి మందితో మాత్రమే సభను నిర్వహించారు. జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి ఇక్కడికి వచ్చిన ప్రతి అన్నకు, తమ్ముడికి పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు. దేవుడి దయతో ఇవాల వైఎస్ఆర్ జిల్లాలో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పెద్దఎత్తున జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని వీలైనంత తక్కువ మందితో జరపాల్సి వచ్చింది. మమ్మల్ని కూడాపిలవండి అనికార్యకర్తలు, ఎమ్మెల్యే ≫2

# 3 రాజధానులే.. మార్పు లేదు

### - సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి, మూడు రాజధానుల ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. పరిపాలనా వికేంద్రీకరణ, మూడు రాజధానుల అంశానికి అనుగుణం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. బుధవారం సచివాలయ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ విశాఖ కార్యనిర్వాహక అంటే పరిపాలనా రాజధానిగా ఉంటుందన్నారు. అమరావతిలో అసెంబ్లీ, కర్నూలులో న్యాయ రాజధానిగా ఉంటుందన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పడితే ఆ ప్రాంతాన్ని న్యాయరాజధానిగానే పిలుస్తామన్నారు. న్యాయ సంబంధమైన అనేకంశాలు అక్కడికి వస్తాయన్నారు. అమరావతిలో అసెంబ్లీ ఉంటుంది కాబట్టి శాసన రాజధాని అంటామన్నారు. పరిపాలనా రాజధాని, శాసన రాజధాని సమాంతరంగా ఉంటాయన్నారు. పాలనా వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని ఆయన వెల్లడించారు. మూడు రాజధానులకు సంబంధించి కొన్ని ప్రసార మాధ్యమాలు, వ్యక్తులు అక్కసుతో సందిగ్ధతను సృష్టిస్తున్నాయన్నారు. విశాఖే పరిపాలనా రాజధానిగా ఉంటుందని ఎక్కడా ఎవ్వరు వ్యాఖ్యానించలేదన్నారు. రాజధాని వ్యవస్థలపై రియల్ ఎస్టేట్ కోసం కొందరు వాదనలు చేస్తున్నారన్నారు. ఎవ్వరు ఈ విషయంలో అపోహాలకు గురికావాల్సిన పనిలేదన్నారు. కొందరు కావాలనే అయోమయం సృష్టిస్తున్నారన్నారు. ఎన్నికల కోసం మేము రాజకీయం చేయబోమన్నారు. ఎన్నికలంటే ఒక మాట, లేదంటే మరో మాట చెప్పమన్నారు. అధికార వికేంద్రీకరణ చేయాలని శివరామకృష్ణ కమిటీ చెప్పలేదా? అని ప్రశ్నించారు. వచ్చిన అవకాశాన్ని వదులకుని చంద్రబాబు ఘోర తప్పిదం చేసారన్నారు. పరిపాలనా వికేంద్రీకరణ ప్రభుత్వం చేసితీరుతుందన్నారు. బుగ్గన ఏ సందర్భంలో రాజధానుల గురించి వివరించారో, వాటిని ఎవరు ఎలా వక్రీకరించారనే అంశాన్ని గమనించాలన్నారు. రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణతో పాటు ప్రాంతీయ అభివృద్ధి నిరంతరంగా సాగుతుందన్నారు.

# తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు వ్యతిరేక గాలి

## కెసిఆర్ కుటుంబాన్ని ఓడించేది బిజెపినే

### బిజెపి ఒబిసి యువ మోర్చ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్

**అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో:** బిఆర్‌ఎస్‌కు తెలంగాణలో వ్యతిరేక గాలి వీస్తోందని, కెసిఆర్ కుటుంబాన్ని ఓడించేది బిజెపినేనని బిజెపి ఒబిసి యువ మోర్చ జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. అనంతపురం పర్యటనలో భాగంగా స్థానిక బిజెపి నేతలతో కలిసి ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో అభివృద్ధి ఒక్క బిజెపితోనే సాధ్యమవుతోందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రజా సమస్యలను ఏ మాత్రం చర్చించకుండా సభలోలేని ప్రధాని మోడీని దూషించడానికే పరిమితం అయ్యారని విమర్శించారు.

ఏపిలో పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి నిధులు కేటాయిస్తే ఇక్కడి ప్రభుత్వాలు కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకే వాడుకుంటున్నారని ఆరోపించారు. కర్ణాటకలో అక్రమ ప్రాజెక్టులపై ఆయన స్పందిస్తూ రెండు రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కేంద్రం నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నది అవాస్తవమని, ఏవైనా బిల్లులు రావాల్సి ఉంటే వాటిని పెడితే మంజూరు చేయడం జరుగుతుందని



స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి, అరాచక పాలన సాగిస్తూ సంపదను ఓట్ల కోసం వినియోగిస్తూ అభివృద్ధిని పూర్తిగా వదిలి వేసి మంత్రులు, ప్రభుత్వ పెద్దలు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. కేంద్రం అన్ని రాష్ట్రాలకు నిధులు, పథకాలలో పెద్ద పీట వేస్తోందని అయితే జగనన్న పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. గిరిజనుల పట్ల ప్రేమతో 70 ఏళ్ల తర్వాత రాష్ట్రపతిగా బిజెపి చేస్తే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కేవలం జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతుంటే ప్రభుత్వం కనీసం నిధులు కేటాయించక పోవడం దుర్మార్గమని, గిరి ≫2

# నైపుణ్యాభివృద్ధిలో యువతకు ప్రత్యేక శిక్షణ

### విద్య పూర్తయిన వెంటనే యువతకు ఉపాధి అవకాశాలు

### గ్రామీణ యువతకు అత్యంత ప్రాధాన్యత : సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యార్థులు చదువులు పూర్తయిన వెంటనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో ప్రభుత్వ కార్యచరణ ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోను, జాతీయంగాను, అంతర్జాతీయం అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం విద్యార్థులకు అందించే దిశలో కార్యచరణ రూపకల్పనకు ఆయన అధికారులకు కీలకాదేశాలు అందజేసారు. అంతే కాకుండా ఆయా నైపుణ్యత రంగాల్లో ప్రావీణ్యత సాధించిన యువకులు రుణ సదుపాయం కల్పించి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు సహకారం అందిస్తోంది. పారిశ్రామిక రంగంలో స్థానికంగా ఉన్న యువతకు 75శాతం అవకాశం కల్పించనున్నది వివిధరంగాల్లో మానవ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణాత్మకంగా కార్యచరణ చేపట్టామన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే దిశలో మన యువతను తీర్చిదిద్దాలని సిఎం జగన్ ప్రయత్నిస్తున్నారు.

స్థానికంగా మానవవనరుల వినియోగాన్ని అధికంగా వినియోగించడం వలన రాష్ట్రం సాంకేతిక రంగంలో అంతర్జాతీయంగా రాణిస్తుందని సిఎం జగన్మోహన రెడ్డి అభిప్రాయపడుతున్నారు. అందుకు అనుగుణంగానే ఆయన అధికారులకు కీలకాదేశాలను జారీ చేస్తూ స్కిల్, కమ్యూనికేషన్ టెక్నిక్స్‌కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణతీసుకునే పనిలేకుండా ,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సి కంపెనీలను ఎపికి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ఇందులో భాగంగా విశాఖకు ఇన్ఫోసిస్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి కళాశాలలను ఏర్పాటు చేస్తామన్నారు.

ముఖ్యంగా మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక ≫2

# స్వర్గీయ ఎన్టీఆర్ బొమ్మతో రూ.100 వెండినాణెం

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి, చలనచిత్ర నటుడు నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా కేంద్ర రూ.100 వెండి నాణెం ముద్రణకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హైదారబాద్‌లో ఎన్టీఆర్ కుమార్తె, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పుందేశ్వరి నుంచి మింట్ అధికారులు సలహాలు. సూచనలను స్వీకరించారు. ఎన్టీఆర్ నాణెం తీసుకుకుని రావాలని తాను కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరినట్లు పురందేశ్వరి ఈ సంబదర్భంగా మీడియాకు తెలిపారు. ఆమె వ్యక్తిగతంగా చొరవ తీసుకున్న నేపథ్యంలో మింట్ నుంచి ఆమోద లభించినట్లు తెలిపారు. సంబందిత అధికారులు 3ఫోటోలను పరిశీలించారన్నారు. నాణెం, రూపకల్పన, ప్రోసీజర్‌కు నెలరోజుల సమయం పడుతుందని తెలిపారు. ఈ తరువాతే విడుదల చేస్తారని ఆమె వివరించారు. తన తండ్రి ఆశీర్వాదంవలనే ఇదిసాధ్యమైందని, దీన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు పురందేశ్వరి చెప్పారు.

67.99 కోట్లకు పెరిగిన ప్రపంచ దేశాల వైరస్ బాధితులు 5లో



# చర్చించారు... చేతులు దులుపుకున్నారు!

### ఆగమేఘాలపై టిటిడి పాలకమండలి సమావేశం

### మండలి ఎన్నికల కోడ్ నెపంతో 2023-24 బడ్జెట్ ఆమోదానికే పరిమితం?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రతిమూడునెలలకోసారి జరిగేలాగ పరిపాటిగా బుధవారం ఉదయం హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా 2023-24 వార్షిక బడ్జెట్ రూపకల్పన చేసి చర్చించి ఆమోదించడానికి ప్రాధాన్యతనిస్తారు. ఇంకా పలు కీలక అంశాలపై చర్చజరిపి నిర్ణయాలు తీసుకోవడానికి ప్రాధాన్యత ఉంటుంది. సహజంగానే టిటిడి పాలకమండలిలో పలు ప్రాధాన్యత అంశాలు రూపొందించి సభ్యులందరూ కూలంకుషంగా చర్చించి ఆమోదిస్తారు. ఆ తరువాత ఈ వివరాలను పాలకమండలి వెల్లడిస్తే ప్రజలకు తెలుస్తుంది. అయితే బుధవారం ఉదయం దాదాపు మూడున్నరగంటలపాటు సాగిన టిటిడి పాలకమండలి సమావేశంలో సుమారు 3,500 కోట్ల రూపాయల అంచనాతో బడ్జెట్‌ను ఆమోదించడం, తదుపరి కొన్ని మార్కెటింగ్ కొనుగోళ్లు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై కేవలం చర్చించినట్లు తెలుస్తోంది. అయితే ప్రాధాన్యతా అంశాలు ఏవనేది ఇవేమీ బయటకు రానీయడానికి పాలకమండలి ససేమిరా అంగీకరించకపోవడంతో సమావేశం మొక్కుబడిగా సాగినట్లు సమాచారం. రాష్ట్రంలో శాసనమండలి పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాలతోబాటు స్థానిక సంస్థల తరపున మండలి ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడటంతో "ఎన్నికల కోడ్"తో సమావేశంలో చర్చకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చారని తెలుస్తోంది. ఈ వివరాలేవీ వెల్లడించడానికి అటు పాలకమండలి ఇటు అధికారవర్గాలు నోరుమెదపలేదు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మాసంలో చివరి వారంలో బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించి, ఆమోదించడం జరుగుతుంది. అయితే ఈ ఏడాది శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పాలకమండలి అంతర్గతంగా చర్చించి ఆమోదించిందనే సమాచారం తెలుస్తోంది. మార్చి 16వతేదీ ఈ ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు కోడ్ అమలులో ఉంది. గత ఏడాది ఏడునెలల కాలంలో స్వామివారి హుండీ ఆదాయం 1,200కోట్ల రూపాయలకు చేరింది. ఇదివరకు టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలకంటే రానున్న ఆర్థిక సంవత్సరంలో దాదాపు 3,500 కోట్ల రూపాయల మేరకు ఆదాయం రాబడి అంశాలపై బడ్జెట్ అంచనాలు తయారు చేసినట్లు సమాచారం. ఈ వివరాలన్నీ మళ్ళీ మార్చి 16వ తేదీ తరువాతే అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

2022-23 వార్షిక బడ్జెట్‌లో 3,096కోట్ల రూపాయలు అంచనాతో రూపొందించారు. అయితే ఈ బడ్జెట్ అంచనాల కంటే అధికంగానే ఆదాయం చేకూరింది. ఇందులో ఒక్క హుండీద్వారానే వెయ్యికోట్ల రూపాయల మేరకు అంచనా వేయగా సరాసరి 1,400కోట్ల రూపాయలు చేరినట్లు అంచనా. దీంతో 2023-24 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలు కూడా 3,500 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. కాగా 2021-22 ఏడాదికి సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి 2,937.82కోట్ల రూపాయలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించింది. బుధవారం తిరుమలలో పాలకమండలి సమావేశంలో చర్చించి చేతులుదులుపుకున్నారనే చర్చ జరిగింది.

ఇఎపిసెట్‌లో ఇంటర్మీడియట్ మార్కులకు 25% వెయిటేజీ 2లో



# మాజీ మంత్రి జి. కుతూహలమ్మ కన్నుమూత

### డిప్యూటీ స్పీకర్, మంత్రిగా సేవలు

### నేడు లక్ష్మిరెడ్డి పల్లిలో అంత్యక్రియాలు

**చిత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** సమైక్య రాష్ట్రంలో మంత్రి, డిప్యుటీ స్పీకర్‌గా విధులు నిర్వర్తించిన మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ మంగళవారం రాత్రి మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తిరుపతిలో నివాసంలో వుంటూ వైద్య సేవలు తీసుకొంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి నిద్రపోయిన ఆమె బుధవారం తెల్లవారుజామున చూస్తే తుదిశ్వాస విడిచారు. ప్రకాశం జిల్లా కందుకూరు గ్రామంలో 1 జూన్ 1949లో జన్మించిన ఆమె వైద్యవృత్తిని అభ్యసించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రిగా ఆమె బాధ్యతలు నిర్వర్తించారు. అలాగేఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ≫2



# ప్రభుత్వ ఉద్యోగ నేతలకు హైకోర్టులో ఊరట

### షోకాజ్ నోటీసులపై స్టే

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలకు రాష్ట్ర హైకోర్టు ఊరట నిచ్చింది. వేతనాలు, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలపై గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను కలిసిన నేతలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల షోకాజ్ నోటీసులు ఇచ్చింది. దీనిపై ఉద్యోగ సంఘ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ ఉద్యోగుల దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ సందర్భంలో హైకోర్టు న్యాయమూర్తులు కీలక వ్యాఖ్యలు చేసారు. ఉద్యోగులకు ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యోగుల ప్రాథమిక హక్కులు కాలరాయడం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఉద్యోగులపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. జీతాలు, పెన్షనులు రావడం లేదని గవర్నర్‌కు ఫిర్యాదు చేయడంలో తప్పేమిటని ప్రశ్నించింది. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతభత్యాలు., బకాయిలు అందేలా చట్టం చేయాలని కోరుతూ ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నేతలు ఇటీవల గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేసారు. తమకు వేతనాలు రావడంలేదని వినతి పత్రం అందించారు. అయితే ఉద్యోగులు గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం రోసా నిబంధనలు విరుద్ధమని, దీనిపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వం వారికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీంతో ఉద్యోగులు హైకోర్టు ఆశ్రయించగా, ఇటీవల షోకాజ్ ఉత్తర్వుల అనంతర చర్యలు నిలిపివేయాలని ఇటీవల ఆదేశించింది. తాజాగా ఉత్తర్వులపై స్టేను విధించింది. ప్రభుత్వాన్ని దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.



ఉక్కు కర్మాగారం నమూనాను పరిశీలిస్తున్న సిఎంజగన్, జిందాల్

# ఉక్కు నగరం

≫సుధీర్‌రెడ్డిని అడుగుతున్నా.. కోడ్ అడ్డంకిగా ఉందన్న విషయాన్ని పెద్ద మనసుతో అర్థం చేసుకోండి అని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పేర్కొన్నారు.

**స్టీల్ ప్లాంట్ పునాది రాయి చిరకాల స్వప్నం**

ఈ రోజు మనం పునాది రాయి వేస్తున్న ఈ కార్యక్రమం మనం చిరకాల స్వప్నం. స్టీల్ ప్లాంట్ వస్తే ఏ రకంగా నగరాలుగా మారిపోతున్నాయి అన్న దాన్ని మనం గమనించాం. విశాఖపట్నం తీసుకున్నా, కర్ణాటకలోని విజయనగరం పక్కనే జిందాల్ వారు పెట్టిన ఫ్యాక్టరీ చూసినా, ఇతర ప్రాంతాల్లో ఉన్న స్టీల్ ప్లాంటులు చూసినా జిల్లా అంతా ఎంత అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నది మనం చూశాం. అదే జరగాలి అని అప్పట్లో నాన్న గారు ఉన్నప్పుడు ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కలలు కని ఇక్కడ స్టీల్ ప్లాంట్ కావాలని ఆలోచన చేశారు. ఆయన చనిపోయిన తరువాత జిల్లాను ఏ నాయకుడు పట్టించుకోకపోవడంతో జిల్లా మొత్తం వెనకబడాటుకు గురి కావడం మన కళ్లతో మనం చూశాం.

**మరలా దేవుడి ఆశీస్సులతో ఇవాళ..**

ఈ రోజు దేవుడు మళ్లీ ఆశీర్వదించాడు. మీ బిడ్డ మీ అందరి చల్లని ఆశీస్సులతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడు. ఆ తరువాత మళ్లీ ఈ ప్రాంతానికి ఒక్కొక్కటిగా పరిశ్రమలు వస్తూ మంచి రోజులు వస్తున్నాయి. అందులో భాగంగానే ఇవాళ దేవుడి దయతో మనం ఎప్పటి నుంచో స్వప్నంగా ఎదురుచూస్తున్న స్టీల్ ప్లాంట్‌కు ఇవాళ శంకుస్థాపన చేస్తున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టు మరో 24-30 నెలల్లో ప్రారంభమవుతుంది. ఆ మిలియన్ టన్నుల ప్లాంటును రెండు దశలలో కట్టడానికి జిందాల్ కార్యాచరణ తయారు చేశారు.

ఇందులో మొదటి దశ మరో 24 నుంచి 30 నెలల్లో పూర్తవుతుంది. ఇది రూ.3300 కోట్లతో పూర్తవుతుందన్నారు. ఆ తరువాత సెకెండ్ ఫేజ్ మరో 5 సంవత్సరాలలో రూ.5500 కోట్లతోనూ కలిపి మొత్తంగా రెండు దశల్లోనూ రూ.8800 కోట్లతో ఈ ప్రాంతంలో 3 మిలియన్ టన్నుల సామర్థ్యం స్టీల్ ప్లాంట్ ఈ ప్రాంతంలో వేగంగా అభివృద్ధి జరుగుతుంది. ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ఒక మంచి వ్యక్తి చేతుల మీదుగా జరుగుతుంది. జిందాల్ గ్రూపు ఛైర్మన్ సజ్జన్ జిందాల్ 28.5 మిలియన్ టన్నుల స్టీల్ సామర్థ్యంతో దాదాపు రూ.1.75లక్షల కోట్ల పెట్టుబడులతో స్టీల్ ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా ఉన్న వ్యక్తి. అటువంటి వ్యక్తి మన ప్రాంతానికి వచ్చి ఇక్కడ 3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ప్రారంభించిన ఈ స్టీల్ ప్లాంట్ అక్కడితో ఆగిపోదు. బళ్లారిలో కూడా జిందాల్ గ్రూప్ స్టీల్ ప్లాంట్ మొదలు పెట్టినప్పుడు 3 మిలియన్ టన్నుల సామర్థ్యం అనే చెప్పారు. ఇవాళా అది పెరుగుతూ వస్తూ 13 మిలియన్ టన్నుల ప్లాంట్ అవడంతో ఆ ప్రాంతం రూపురేఖలు అన్ని పూర్తిగా మారాయన్నారు.

**రూ.700 కోట్లతో మౌలిక సదుపాయాలు..**

ఈ ప్లాంట్‌కు మద్దతివ్వడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. కారణం ఈ ప్రాంతం సముద్ర తీరానికి దగ్గరగా కాకుండా విసిరేసినట్లు దూరంగా ఉంటుంది. కాబట్టి ఇక్కడ స్టీల్ ప్లాంట్ పెట్టడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. అయినా దేవుడి దయతో మనకు మంచి రోజులు వచ్చాయి. ఈ ప్లాంట్ కోసం ఇక్కడ మిగిలి ఉన్న భూములన్నీ రూ.40కోట్లతో కొనుగోలు చేసి దాదాపు 3500 ఎకరాలలో సజ్జన్ జిందాల్ గారికి జిందాల్ ఫ్యాక్టరీకి ఇవ్వడమే కాకుండా దాదాపు రూ.700 కోట్లతో ఇక్కడ మౌలిక సదుపాయాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. కారణం ఇక్కడ జిందాల్ స్టీల్ ఫ్యాక్టరీతో పాటు పక్కన అనుబంధ పరిశ్రమలు కూడా వ్యవస్థ ఏర్పడుతుంది. ఫలితంగా ఇక్కడో స్టీల్ సిటీ ఆవిర్భావమవుతుందన్న ఉద్దేశంతో గొప్ప అడుగులు వేస్తున్నాం. ఈ ప్లాంట్‌కు సంబంధించి 67వ నంబరు జాతీయ రహదారిని కలుపుతూ ఏడున్నర కి.మీ మేరకు నాలుగు లైన్ల రోడ్డు వేస్తున్నాం. ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల రైల్వే లైను కొరకు కొత్తగా మరో పది కి.మీ లైన్ నిర్మాణం కూడా జరుగుతుంది. గండికోట రిజర్వాయర్ నుంచి 2 టీఎంసీల నీటి సరఫరా కోసం ప్రత్యేక పైపులైను ద్వారా అందించే కార్యక్రమం చేపడుతున్నాం.

నిరంతరంగా విద్యుత్తు సరఫరా కోసం తలమంచిపల్లె సబ్‌స్టేషన్ నుంచి ఈ ప్లాంట్ కోసం ప్రత్యేకంగా 220 కేవీ లైన్ కూడా నిర్మిస్తున్నాం. ఈ రకమైన మౌలిక సదుపాయాలు ఈ ప్లాంట్‌కు అందించేందుకే దాదాపు రూ.700 కోట్లు మనం ఖర్చు చేస్తున్నామని మీ బిడ్డగా గర్వంగా చెబుతున్నానన్నారు. ఈ ప్లాంట్ వల్ల ఈ ప్రాంతానికి మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నారు. ఇప్పటికే కొప్పర్తిలో 550 ఎకరాలు కేటాయించి ఎల్రక్టానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను తీసుకొచ్చాం. ఇక్కడకు దాదాపు రూ.10వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు వస్తే మొత్తంగా లక్ష మందికి ఉద్యోగాలు వచ్చే గొప్ప కార్యక్రమం జరుగుతుంది. అందులో భాగంగా ఇప్పటికే అక్కడ రూ.1100 కోట్లతో పెట్టుబడులు వచ్చాయి. 11500 మందికి ఉద్యోగాలకు సంబంధించిన కార్యాచరణ కూడా వేగంగా జరుగుతుంది. అదే కొప్పర్తిలో జగనన్న మేగా ఇండస్ట్రియల్ హబ్ పేరుతో 3,155 ఎకరాలు కేటాయించి అడుగులు ముందుకు వేస్తున్నాం. అక్కడ కూడా రూ.18వేల కోట్ల రూపాయలు పెట్టుబడులతో పరిశ్రమలు వచ్చే అవకాశాలను క్రియేట్ చేస్తున్నాం. తద్వారా 1.75లక్షల ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉందన్నారు.

**చదువుకున్న ప్రతి పిల్లాడికి ఉద్యోగం దిశగా..**

ఈ రకంగా చదువుకున్న ప్రతి పిల్లవాడికి మన ప్రాంతంలోనే మన దగ్గరే ఉద్యోగాలు వచ్చే అవకాశాన్ని మన పిల్లలకు రావాలన్న తపన. తాపత్రయంతో అధికారంలోకి వచ్చిన వెంటనే 75% ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలని మీ బిడ్డ ప్రభుత్వం ఏకంగా చట్టాన్ని తీసుకొచ్చిందది. వీటన్నింటితో మన ప్రాంతం అంతా బాగుపడాలని, మన పిల్లలకు మంచి ఉద్యోగ అవకాశాలు రావాలని మనసారా కోరుకుంటూ తప్పిస్తున్నాను.

**జిందాల్ గారికి ధన్యవాదాలు..**

అదే విధంగా ఈ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు సజ్జన్ జిందాల్ గారికి ధన్యవాదాలు. ఈ ప్రాంతం అభివృద్ధిలో బాగా వెనకబడి ఉంది. ఈ తరహా పెట్టుబడికి ఇక్కడ పెట్టడం ద్వారా ఈ జిల్లా ముఖ చిత్రం మారిపోనుంది. ఇక్కడికి వచ్చిన స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా మీరు ఈ ప్రాంతం అభివృద్ధికి ఒక ఆశ కల్పించారు. మీరు స్టీల్ ప్లాంట్ కోసం పెడుతున్న రూ.8800 కోట్లు పెట్టుబడితో ఆగిపోకూడదని విశ్వసిస్తున్నాను. ఇంకా మిగిలిన గ్రీన్ హైడ్రోజన్, సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల దిశగా కూడా పెట్టుబడులు పెట్టాలని ఆశిస్తున్నాం. ఈ రంగంలో దాదాపు 30వేల కోట్ల పెట్టుబడులకు అవకాశం ఉంది. మీరు పెట్టిన పెట్టుబడి ద్వారా మీరు ఆ దిశగా కూడా నమ్మకాన్ని కల్పించారు.

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ ఏపీ..**

ఈ సందర్భంగా నేను రెండు మాటలు చెప్పాలనుకుంటున్నాను. గడిచిన మూడు సంవత్సరాలుగా ఏపీ రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో స్థిరంగా కొనసాగుతుంది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే 2019 నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ స్థానంలో స్థిరంగా కొనసాగుతున్నాం. ఏపీ రాష్ట్ర పరిశ్రమలకు ఎంత అనుకూలంగా ఉంది. పారిశ్రామికవేత్తలు ఏపీలో పరిశ్రమల స్థాపనకు ఎంతటి సానుకూలంగా ఉన్నారన్న విషయాన్ని ఈ ర్యాకింగ్ ద్వారా తెలుసుకోవచ్చు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే 2021-22లో 1143 శాతం గ్రోత్ రేటుతో ఏపీ దేశంలోనే వేగవంతమైన గ్రోత్ ఏటు గల రాష్ట్రంగా మొదటి స్థానంలో నిల్చింది. ఈ రెండు అంశాలు ఏపీలో పరిశ్రమలకు ఈ మేరకు అనుకూలంగా ఉందన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

**ఫోన్ కాల్ దూరంలో ప్రభుత్వం..**

నేను మరో విషయం మీకు స్పష్టం చేస్తూ హామీ ఇస్తున్నాను. మీకు ఏ సమస్య ఉన్నా ఎలాంటి అసౌకర్యం కలిగినా కేవలం ఒక ఫోన్ కాల్ దూరంలోనే అందుబాటులో ఉంటాం. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ సమస్యను పరిష్కరిస్తుంది. ఈ అందరి తరుపున నేను సజ్జన్ జిందాల్‌కు హామీ ఇస్తున్నాను. ఈ రోజు స్టీల్ ప్లాంట్ కోసం 3 మిలియన్ టన్నులతో ప్రారంభమైన ఈ అడుగులు ఇక్కడితో ఆగిపోకుండా ఇంకా విస్తరణ జరగాలని కోరుకుంటున్నాను. ఇక్కడ వస్తున్న పెట్టుబడులను మనసారా ఆహ్వానిస్తూ పారిశ్రామిక వేత్తలకు అండగా ఉంటామని మీ తరుపున హామీ ఇస్తున్నాను. ఈ ప్రాంతానికి మంచి జరగాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అని సీఎం తన ప్రసంగం ముగించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

## నిరుపేదలకోసమే
# పేదలందరికి ఇళ్లపథకం

### గత ప్రభుత్వాల హయాంలో ఎవరికీరాని ఆలోచన ఇది: మంత్రి ధర్మాన

**గుంటూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా గత ప్రభుత్వాల్లోఎపుడూ లేని విధంగా రూ.12 వేల కోట్లతో భూములు సేకరించి దాదాపు 32 లక్షల మందికి ఇంటి స్థలాలు , ఇల్లునిర్మించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖమంత్రి, గుంటూరుజిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. బుధవారం గుంటూరుజిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో పాల్గొన్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. జిల్లాలో పేదలందరికీ ఇళ్ల పథకం జిల్లా కలెక్టర్ కృషి వల్ల వేగవంతంగా కొనసాగుతోందని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం అమలులో హౌసింగ్ శాఖతోపాటు రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో కృషిచేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఇంటి నిర్మాణాలతో పాటు లేఅవుట్లలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఎన్ని సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు.. తగాదాలకు, అశాంతికి కారణమవుతున్న శాశ్వత పరిష్కారం కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రూ.వెయ్యికోట్ల ఖర్చుతో భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రస్థాయిలోని ఉన్నతాధికారి నుంచి గ్రామస్థాయిలోని సిబ్బంది వరకు రెవెన్యూయంత్రాంగాన్ని పెద్దఎత్తున వినియోగించటం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 65శాతం డ్రోన్ సర్వే పూర్తయిందని, ఏప్రిల్ నాటికి డ్రోన్ సర్వే పూర్తిచేసి డిసెంబర్ 2023 నాటికి భూసర్వే ప్రక్రియను పూర్తిచేసి భూ యజమానులకు హక్కు పత్రాలు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలో భూముల రీసర్వే కార్యక్రమం నిర్దేశించిన లక్ష్యాల మేరకు సక్రమంగా జరుగుతుందన్నారు. విద్య,వైద్యం ద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూరుశాతం అక్షరాస్యత సాధన దిశగా ఎల్‌కేజీ నుంచి ఉన్నత విద్యవరకు ఉన్న విద్యాసంస్థల భవనాల నిర్మాణం, అత్యాధునిక వసతుల కల్పన, మెరుగైన విద్యాబోధన, బోధనా సిబ్బంది ఖాళీలభర్తీ, విద్యార్థులకు భోజన వసతి, కుటుంబాలకు ఆర్థిక ఆసరాకల్పిస్తూ దూరదృష్టితో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వసతులు, నైపుణ్యం కలిగిన వైద్యులు ఉన్నా ఎక్కువ మంది రోగులకు గుంటూరు జీజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారని ప్రజా ప్రతినిధులు తెలిపారని, దీనిపై పూర్తివిచారణ చేసి కారణాలను విశ్లేషించి, వైద్యులనిర్లక్ష్యం ఉంటే చర్యలు తీసుకోవాలని ఆదేశించటం జరిగిందన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ సక్రమంగా జరిగిందని, మిరపకు మంచి రేటు వచ్చిందని, వ్యవసాయ దారులు నకిలీ విత్తనాలు, పురుగు మందుల వలన నష్టపోకూడదని, వాటిని అరికట్టేందుకు వ్యవసాయ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించటం జరిగిందన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ, అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, భూసేకరణకు సంబంధించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సంక్షేమ కార్యక్రామల ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

| SINGAM KUIL RED WEDNESDAY<br>DrawDate on:15/02/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:174 | DAY - KUIL SERIES Dr No:174 |
| 1st Prize Rs.100000/- 148526 | 1st Prize Rs.100000/- 827742 |
| 2nd Prize Rs.7000/- 48544 | 2nd Prize Rs.7000/- 94126 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05433 08479 09530 10967 39524 | 04109 11965 13933 14449 29788 |
| 56589 57024 71172 78381 83515 | 35427 41423 44432 65140 81146 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0189 1408 2613 3507 4110 4225 5468 | 2068 2094 2104 3559 4110 4307 6078 |
| 5607 6431 8015 | 8388 9082 9209 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1572 1837 2336 3071 5372 5663 6172 | 0330 0558 0594 1673 5236 5269 6299 |
| 6556 7704 9908 | 6794 7255 8148 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0249 1612 3221 4039 5490 7619 8990 | 0025 2050 3939 5111 6248 7933 9086 |
| 0255 1706 3237 4069 5613 7630 9294 | 0070 2223 4288 5143 6369 7937 9159 |
| 0293 1860 3432 4119 5633 7681 9366 | 0725 2388 4318 5162 6537 7968 9233 |
| 0315 1991 3514 4147 5765 7726 9379 | 0797 2420 4447 5193 6553 8030 9423 |
| 0666 2228 3537 4304 6376 7744 9541 | 1017 2529 4448 5194 6775 8376 9601 |
| 0714 2253 3699 4456 6404 7807 9611 | 1101 2551 4519 5240 7023 8502 9770 |
| 0850 2354 3767 4549 6487 8223 9697 | 1154 2569 4542 5442 7060 8540 9783 |
| 0914 2459 3774 4697 6554 8274 9782 | 1176 2599 4550 5465 7132 8586 9812 |
| 0989 2472 3783 4764 7029 8287 9828 | 1321 2639 4630 5695 7144 8604 9882 |
| 1107 2560 3797 4788 7116 8541 9829 | 1373 2659 4662 5768 7171 8673 9977 |
| 1266 2570 3940 4823 7120 8673 | 1489 2748 4665 5897 7213 8698 |
| 1285 2710 3952 5068 7203 8679 | 1656 2925 4721 5900 7356 8727 |
| 1302 2853 3994 5097 7457 8773 | 1687 2954 4750 5962 7595 8800 |
| 1445 2940 4007 5102 7532 8800 | 1927 3167 4872 6163 7711 8864 |
| 1470 3045 4010 5125 7607 8842 | 1982 3529 4955 6211 7747 8980 |

| ROSA DEAR PEARL WEDNESDAY<br>DrawDate on:15/02/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:174 | DAY - DEAR SERIES Dr No:174 |
| 1st Prize Rs.100000/- 749861 | 1st Prize Rs.100000/- 937137 |
| 2nd Prize Rs.7000/- 42282 | 2nd Prize Rs.7000/- 48848 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23660 31424 35064 38058 41351 | 08427 15783 38359 54259 63098 |
| 41430 43212 75959 87447 89386 | 69369 80887 83071 86233 91065 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0373 1271 3205 4380 7390 7778 7908 | 1062 1522 2930 3107 3688 4573 5525 |
| 8057 8196 8531 | 7270 8708 9816 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0295 0981 4338 5234 6198 6514 7317 | 1483 1923 1925 2220 3256 3618 5173 |
| 7720 8405 9006 | 8166 8423 9551 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0019 2013 2977 5011 7519 8267 8932 | 0162 1808 3428 5390 6766 8055 9558 |
| 0110 2056 3134 5056 7606 8287 8955 | 0166 1890 3668 5569 6818 8089 9582 |
| 0161 2084 3252 5057 7656 8296 8978 | 0193 1976 3824 5572 6850 8187 9595 |
| 0226 2090 3337 5237 7727 8325 9032 | 0204 2234 3855 5718 7087 8382 9622 |
| 0340 2109 3371 5522 7743 8345 9115 | 0521 2422 3948 5883 7121 8408 9710 |
| 0388 2268 3431 5732 7849 8351 9621 | 0616 2461 3958 5884 7126 8450 9840 |
| 0513 2309 3440 6112 7885 8366 9682 | 0805 2539 4073 5938 7208 8465 9862 |
| 0721 2347 3795 6145 7928 8588 9712 | 0807 2558 4318 6102 7216 8570 9897 |
| 0728 2357 4041 6470 7973 8596 9744 | 0990 2623 4866 6281 7346 8639 9906 |
| 0901 2483 4099 6559 8075 8643 9802 | 1055 2647 4869 6293 7531 8866 9931 |
| 1067 2606 4153 6680 8084 8647 | 1074 2893 4938 6364 7535 8886 |
| 1348 2614 4160 6825 8088 8731 | 1186 2975 5093 6414 7596 8977 |
| 1864 2648 4255 6889 8132 8818 | 1282 3270 5199 6610 7614 9181 |
| 1976 2718 4385 6990 8234 8881 | 1408 3302 5214 6628 7682 9231 |
| 1998 2835 4529 7152 8260 8924 | 1601 3401 5259 6672 7839 9250 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY<br>DrawDate on:15/02/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:174 | DAY - VAIRAM SERIES Dr No:33 |
| 1st Prize Rs.100000/- 413465 | 1st Prize Rs.50000/- 624259 |
| 2nd Prize Rs.7000/- 15950 | 2nd Prize Rs.7000/- 07253 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07667 07686 08296 35176 51199 | 03887 36044 44185 48088 51212 |
| 53262 58057 69190 70560 77672 | 65205 80213 90163 91454 98711 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1073 2176 3569 4731 4995 7307 7491 | 0894 0978 1276 2138 3268 3554 4971 |
| 7746 8404 8860 | 7369 7383 9717 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1442 1678 2494 3522 5440 5982 6935 | 0018 0076 0258 1408 1409 3981 6951 |
| 8332 9247 9676 | 8923 9114 9960 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0188 1688 2968 4275 5727 7639 8972 | 0228 2258 3839 5051 5745 7016 8728 |
| 0251 1747 3147 4381 6153 7772 9088 | 0333 2506 3893 5057 5774 7040 8995 |
| 0282 1850 3171 4556 6348 7789 9223 | 0436 2518 3940 5262 5818 7104 9224 |
| 0406 1944 3197 4557 6563 7885 9231 | 0442 2609 3982 5292 5923 7151 9428 |
| 0492 1954 3387 4573 6652 8017 9525 | 0467 2646 4169 5316 5947 7152 9506 |
| 0728 2188 3466 4786 6685 8068 9532 | 0612 2863 4203 5355 6050 7275 9633 |
| 1018 2255 3495 4883 6978 8156 9540 | 0865 2866 4212 5365 6114 7547 9670 |
| 1187 2452 3605 4915 7052 8254 9815 | 1001 2986 4330 5386 6148 7784 9776 |
| 1198 2526 3610 4921 7124 8260 9872 | 1162 3071 4415 5388 6448 8039 9791 |
| 1224 2861 3632 4922 7139 8380 9899 | 1491 3147 4479 5400 6494 8237 9986 |
| 1232 2895 3660 5065 7310 8484 | 1528 3231 4618 5475 6550 8238 |
| 1370 2910 3930 5354 7335 8690 | 1862 3462 4781 5497 6588 8315 |
| 1405 2924 4006 5369 7384 8868 | 1979 3482 4835 5592 6655 8332 |
| 1563 2949 4019 5379 7564 8914 | 2052 3671 4913 5596 6898 8412 |
| 1606 2957 4270 5580 7596 8949 | 2142 3754 5003 5670 6933 8600 |

| NALLANERAM MANI FORTUNE WEDNESDAY<br>DrawDate on:15/02/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:174 | DAY - MANI SERIES Dr No:33 |
| 1st Prize Rs.50000/- 118127 | 1st Prize Rs.50000/- 849690 |
| 2nd Prize Rs.7000/- 01710 | 2nd Prize Rs.7000/- 38702 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12947 17106 20449 48939 58952 | 00722 31217 53616 54261 84904 |
| 71219 73130 79407 83272 97111 | 88424 89662 90243 90429 93985 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0929 2910 4949 5138 5613 5890 6193 | 2283 2711 2751 3624 3781 4707 5492 |
| 6830 7499 8924 | 5806 7616 7906 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0301 1425 1643 5031 6051 6080 6364 | 0053 0566 0748 0951 2155 2969 4969 |
| 7355 8026 8957 | 6195 7513 8083 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 2313 3339 4665 6104 7283 9045 | 0180 2108 3936 5450 6688 8162 9445 |
| 0120 2340 3365 4777 6226 7293 9075 | 0216 2268 4239 5504 6773 8395 9455 |
| 0132 2439 3507 4808 6231 7460 9262 | 0284 2499 4398 5527 6785 8613 9542 |
| 0298 2533 3593 4899 6265 7490 9285 | 0431 2554 4746 5535 6843 8657 9556 |
| 0321 2536 4015 5089 6343 7523 9311 | 0484 2834 4797 5601 6867 8791 9664 |
| 0408 2576 4138 5179 6418 7557 9494 | 0759 2845 4851 5632 7001 8810 9784 |
| 0491 2581 4139 5194 6480 7597 9578 | 0773 2879 4869 5778 7009 8821 9891 |
| 0663 2596 4146 5306 6490 8123 9707 | 0870 2948 4911 5831 7013 8835 9910 |
| 0773 2723 4152 5422 6558 8154 9865 | 0889 3041 4914 6060 7048 8858 9929 |
| 0859 2856 4159 5594 6594 8228 9986 | 0986 3064 5143 6129 7083 9055 9988 |
| 0979 2953 4211 5656 6599 8278 | 1163 3083 5165 6145 7264 9207 |
| 1229 3023 4255 5690 6618 8411 | 1250 3150 5191 6222 7327 9219 |
| 1286 3042 4322 5712 6652 8852 | 1344 3465 5215 6248 7708 9364 |
| 1291 3058 4541 5767 6903 8971 | 1355 3544 5284 6336 8036 9410 |
| 1811 3206 4593 5812 7029 8980 | 1559 3762 5415 6686 8159 9429 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY<br>DrawDate on:15/02/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:174 | DAY - VISHNU SERIES Dr No:174 |
| 1st Prize Rs.50000/- 427538 | 1st Prize Rs.50000/- 637611 |
| 2nd Prize Rs.7000/- 52284 | 2nd Prize Rs.7000/- 48158 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10343 27607 28422 33274 56043 | 21155 21188 43992 51349 55233 |
| 57985 59962 71817 92673 98817 | 58245 74636 83904 87822 89953 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0317 2561 2845 3528 4067 4098 5308 | 1214 4134 4705 5865 7386 7671 8427 |
| 5579 5675 8374 | 9011 9802 9955 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0944 4624 5093 6843 6896 7974 9022 | 0774 0979 1074 4428 5620 5717 6205 |
| 9102 9372 9735 | 8514 8892 9614 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1714 2829 4763 5621 7110 8756 | 0011 1285 2889 4080 5457 7113 8777 |
| 0116 1734 3075 4822 5710 7567 8806 | 0082 1594 2974 4106 5666 7167 8829 |
| 0122 1894 3101 5177 5809 7651 8921 | 0086 1753 3002 4118 5675 7479 9091 |
| 0130 1956 3213 5191 5874 7657 9155 | 0141 1862 3048 4507 6076 7523 9124 |
| 0280 2006 3348 5215 5945 7743 9186 | 0284 1972 3057 4695 6089 7612 9334 |
| 0394 2018 3355 5285 6018 7795 9411 | 0371 1988 3072 4715 6148 7683 9344 |
| 0415 2048 3395 5334 6289 7810 9571 | 0559 2094 3149 4759 6240 8094 9419 |
| 0461 2050 3627 5389 6344 7825 9643 | 0695 2101 3175 4816 6474 8278 9521 |
| 0480 2301 3887 5457 6380 7882 9686 | 0893 2407 3182 4910 6482 8424 9616 |
| 0928 2359 4195 5511 6674 7946 9753 | 0927 2418 3272 4931 6510 8527 9683 |
| 0935 2414 4198 5549 6689 8302 | 0950 2536 3540 5049 6512 8662 |
| 1242 2576 4294 5578 6719 8405 | 0992 2613 3615 5130 6608 8668 |
| 1305 2718 4304 5581 6760 8418 | 1004 2634 3736 5368 6622 8696 |
| 1443 2779 4313 5585 6847 8709 | 1072 2790 3889 5396 6936 8716 |
| 1707 2824 4701 5618 6907 8735 | 1185 2838 3974 5400 7036 8753 |

| SWARNALAXMI LION EMERALD WEDNESDAY<br>DrawDate on:15/02/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:174 | DAY - LION SERIES Dr No:33 |
| 1st Prize Rs.50000/- 153413 | 1st Prize Rs.50000/- 139419 |
| 2nd Prize Rs.7000/- 64739 | 2nd Prize Rs.7000/- 41726 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18660 29218 31543 42340 42627 | 17569 28605 39207 39860 41449 |
| 53501 64926 75648 86542 97424 | 52821 63616 74539 85619 96382 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0606 0741 2908 4797 5493 6262 7501 | 1538 4581 5008 5293 5333 5569 6779 |
| 9423 9802 9954 | 7964 8449 8585 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1144 1240 1248 2172 3435 3726 5443 | 0723 1127 2364 2410 4025 5937 7233 |
| 5645 6466 7410 | 7528 7882 7904 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0149 2053 3344 4557 5718 8037 9163 | 0023 1707 3733 4702 6411 7828 9376 |
| 0259 2176 3365 4721 5762 8291 9176 | 0193 1732 3919 4783 6553 7878 9515 |
| 0513 2202 3478 4737 6197 8297 9493 | 0240 2007 3926 4833 6578 8004 9518 |
| 0526 2238 3744 4738 6284 8318 9637 | 0259 2084 3993 4988 6584 8226 9576 |
| 0713 2348 3753 4784 6441 8409 9674 | 0328 2192 4030 5019 6591 8297 9579 |
| 0750 2414 3758 4864 6572 8436 9741 | 0342 2254 4085 5176 6894 8313 9728 |
| 0786 2415 3823 4981 6893 8712 9799 | 0471 2377 4130 5459 6925 8445 9827 |
| 0965 2615 4021 5011 6922 8716 9806 | 0535 2498 4190 5477 7053 8562 9909 |
| 1284 2696 4225 5088 7246 8764 9872 | 0952 2612 4330 5599 7075 8580 9930 |
| 1549 2878 4270 5239 7302 8949 9897 | 1019 2704 4367 5649 7114 8892 9991 |
| 1561 2895 4300 5273 7323 8960 | 1025 2893 4401 5716 7127 9065 |
| 1612 3019 4314 5418 7387 9004 | 1055 3239 4405 6235 7160 9128 |
| 1840 3047 4339 5481 7413 9030 | 1079 3270 4412 6250 7263 9153 |
| 1925 3082 4459 5495 7583 9091 | 1082 3364 4444 6316 7397 9245 |
| 2032 3189 4463 5707 7923 9125 | 1563 3480 4628 6396 7659 9284 |

# వ్యతిరేక గాలి

≫జనుల పట్ల జగన్‌కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శన మన్నారు. డబుల్ ఇంజిన్ బిజెపితోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయనస్పష్టం చేశారు. బిజెపి కేంద్ర బడ్జెట్ కమిటీ సభ్యులు లంక దినకర్ మాట్లాడుతూ.. ఎపిలో రాజధాని మాటున రాజకీయాలు చేసే వారికి రాష్ట్ర ప్రజలు త్వరలోనే బుద్ధిచెబుతారని స్పష్టంచేశారు. ఆర్థిక ఇబ్బందులతో పరిపాలన చేయలేక సీఎం జగన్ సతమతమవుతూ ప్రజలను పక్కదారిపట్టించేందుకు రాజధాని మూడు ముక్కలాట తెరపైకి తెస్తున్నారని స్పష్టం చేశారు.

## ఇఏపిసెట్‌లో ఇంటర్మీడియట్ మార్కులకు 25% వెయిటేజీ

**విజయవాడ, ఫిబ్రవరి15, ప్రభాతవార్తప్రతినిధి:** ఇంజనీరింగ్, వ్యవసాయ. ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షీ ఈఏపీసెట్‌లో ఇంటర్మీడియట్ మార్కులకు 25% వెయిటేజీ మార్కులను ఇవ్వనున్నారు. 2020-21, 2021-22లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించలేదు. దీంతో రెండు విద్యాసంవత్సరాల్లోను ఇంటర్మీడియెట్ మార్కుల వేయిటేజ్‌ను తొలిగించారు. ఈ ఏడాది ప్రథమ, ద్వితీయ ఏడాది విద్యార్థులు పరీక్షలు రాసినందున 2023-24కు వెయిటేజీని పునరుద్దరించారు. గత విద్యాసంవత్సరంలో ప్రథమ సంవత్సరంలో 70శాతం సిలబస్‌నే విద్యార్థులు చదివినందున ఈఏపీసెట్‌లోను అంతవరకే ప్రశ్నలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇంటర్మీడియట్‌లో నైతికత, మానవ విలువలు, పర్యావరణ విద్య పరీక్షల్లో విద్యార్థులు తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని ఇంటర్ విద్యామండలి కార్యదర్శి శేషగిరిబాబు తెలిపారు. ఈ పరీక్షలను నేడు, శుక్రవారం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# జి. కుతూహలమ్మ

≫ ఆమె డిప్యుటీ స్పీకర్‌గా ఐదేళ్లపాటు పని చేశారు. వైద్య విద్యను అభ్యసిస్తూ డాక్టర్స్ సెల్ కన్వీనర్‌గా 1979 నుండి 1981 వరకు విధులు నిర్వర్తించిన కుతూహలమ్మ అనూహ్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1979 సంవత్సరంలో చిత్తూరు జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన కుతూహలమ్మ జడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఎన్నిక కావడంతో ఆమె రాజకీయ జీవితం మలుపుతిప్పింది. అక్కడి నుండి స్థానిక రాజకీయాలకు గుడ్‌బై చెప్పిన గుమ్మడి కుతూహలమ్మ శాసనసభకు ఎన్నికై ప్రజలకు సేవలు అందించాలని భావించారు. ఈ మేరకు వేపంజేరి నియోజకవర్గం నుండి గుమ్మడి కుతూహలమ్మ అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ తరపున 1985, 1989, 1999, 2004 అసెంబ్లీ ఎన్నికల్లో వేపంజేరి నుండి పోటీ చేసి కుతూహలమ్మ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994 సంవత్సరంలో కాంగ్రెస్ అభ్యర్థిత్వం దక్కక పోవడంతో ఆమె వేపంజేరి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం ఆమె కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. 2014 ఎన్నికల్లో ఆమె గంగాధరనెల్లూరు నియోజకర్గం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 1991-93 మధ్యలో నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి మంత్రి వర్గంలో కుతూహలమ్మ వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2007 నుండి 2009 సంవత్సరం వరకు కుతూహలమ్మ డిప్యుటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. గత కొంతకాలంగా అనారోగ్యంగా వున్న గుమ్మడి కుతూహలమ్మ మంగళవారం రాత్రి నిద్రకు ఉపక్రమించి నిద్రలోనే తుది శ్వాస విడిచారు. తిరుపతిలోని ఆమె నివాసంలో బుధవారం ప్రముఖులు ఆమె మృతదేహంకు నివాళులు అర్పించగా గురు వారం ఆమె స్వస్థలం గంగాధరనెల్లూరు మండలం వింజం లక్ష్మీరెడ్డిపల్లిలో అంత్యక్రియలు నిర్వహించ నున్నట్లు ఆమె కుటుంబసభ్యులు తెలిపారు.

# యువతకు ప్రత్యేక శిక్షణ

≫ చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం., వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సిఎం జగన్‌కు చెప్పారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలఎమెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సీఎం జగన్మోహనరెడ్డికి అధికారులు వివరించారు. వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడంద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్, 35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి. అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు. ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలల ఏర్పాటు, వాటిని నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ తదితరంశాల ప్రగతిపై ముఖ్యమంత్రి జగన్ సంబంధింత అధికార యంత్రాంగం నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లో చట్టం తీసుకుని వచ్చామన్నారు. సృజనాత్మకరంగంలో రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు. సింగపూర్ పాలిటెక్నిక్, జీఐజెడ్, వాన్ హల్ లారెన్‌స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్, డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.

## వారం - వర్జ్యం

**16-2-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
ఏకాదశి రా.10-47; మూల రా.07-12
వర్జ్యం సా.05-41 ల 07-12
తిరిగి వర్జ్యం తె.04-11 ల 05-40
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** నూతన పెట్టుబడులు లభిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృషభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. వాహన యోగం.

**మిథునం:** శత్రువులు మిత్రులవుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**కర్కాటకం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ముఖ్యమైన పనులు వాయిదా.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ యోగం.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**తుల:** ఎదురు చూడని వార్తలు వింటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. చిరకాల కోరిక తీరుతుంది. గృహ ప్రాప్తి.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. తీర్థ యాత్రలు చేస్తారు.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# దీపశోభలో ప్రకాశించిన శ్రీకాళహస్తి

## భోళాశంకరుని బ్రహ్మోత్సవాలకు తండోపతండాలుగా భక్తులు



విద్యుత్ కాంతుల్లో మెరిసిపోతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** భోళాశంకరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే భక్తులకు సంబరాలు. చుట్టుపక్కల జనానికి తిరునాళ్లకు వెళదామంటూ నేటికి చర్చించుకుంటుంటారు. ఈ ఏడాది ఇక్కడ శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఇఒ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి కొత్త అయినా ఆలయంలో ముందు నుంచి ఉత్సవాల పర్యవేక్షణలో అనుభవం ఉన్న ఎఇఒ సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, ప్రసాద్ గతానుభవాల్ని వివరిస్తుండగా చర్యలు తీసుకుంటున్నారు. ఏర్పాట్లలో ముందుగానే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనల మేరకు అధికారులు ముందుగానే పూల వ్యాపారస్తులతో చర్చించారు. వారి ద్వారా ఆలయాన్ని పూల వనంగా మార్చి భక్తుల మన్ననల్ని పొందుటకు ప్రయత్నిస్తున్నామని ఇఒ సాగర్‌బాబు బుధవారం వివరించారు. అలాగే స్థానిక పూల సరఫరా కాంట్రాక్టర్ ద్వారాకూడా ముస్తాబులు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. చూపరులను అకట్టుకునే విదంగా చామంతి పూలతో గిమ్మిక్కులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శివరాత్రి మొదటి రోజు స్వామి వారి ధ్వజారోహణం జరిగింది. ఈసందర్భంగా గోపురాలవద్ద శోభాయమానంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్వాగతం చెబుతూ చామంతి పూల స్వాగతం ఏర్పాటు చేసారు.

సాధారణంగా ఏ ప్రాంతంలోని ఆలయానికి వెళ్లినా ప్రధానంగా నాలుగు ద్వారాలుంటాయి. కాని శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒకే ప్రధాన ద్వారం. నాలుగు గోపురాలున్నాయి. ఆలయం సుమారు 13 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఆలయశోభను తిలకించిన పలువురు ఏర్పాట్లను ప్రశంసిస్తున్నారు.బయట పూలతో స్వాగతాలు, లోపల విద్యుత్‌దీపాలతో కనువిందు కల్పించే విధంగా తీర్చిదిద్దిన ఏర్పాట్లను చూసి సంబర పడుతున్నారు. ప్రతి ఏడాది లైటింగ్‌కు లక్షలు రూపాయలు వెచ్చిస్తున్నారు.టిటిడిలా స్వంతంగా లైటింగ్‌ను ఏర్పాటు చేసుకుంటే ఈ వ్యయం తగ్గుతుంది..గతంలో ఆదాయ వనరులు అంతంత మాత్రంగా ఉండటంతో పట్టించుకోలేదు. కాని నేడు భక్తులు ఏటా ఈ ఆలయానికి సుమారు రూ.300కోట్ల రూపాయలుపైగా ఆదాయాలు కల్పిస్తున్నారు. వాటిలో సుమారు 20శాతం రాష్ట్రంలోని ఇతర దేవాలయాల అభివృద్ధికి కేటాయిస్తున్నారు.అలాంటప్పుడు ఈ ఆలయానికి కావాల్సింది ఏమో ఏర్పాటు చేసుకోవటంలోమాత్రం అధికారులు చొరవ చూపటం లేదు.ఇప్పటికే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై మూడు రోజులు గడిచాయి. మూడు రోజుల ఉత్సవాల్లో భక్తులు సమయపాలన గురించి ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆలయ కార్యనిర్వహాణాధికారి వికె సాగర్‌బాబు ఎప్పటికప్పుడు సంప్రదాయాలు, సంస్కృతి, పూజా విధానాలకు సంబంధించి పట్టించుకోవటం, సమయపాలనకు సంబంధించి సిబ్బందిని జాగృత పరుస్తున్నారు.త్రినేత్ర అతిథిగృహం వద్ద నుంచి ఆలయంలోని ప్రవేశించుటకు ముందు పరిశీలిస్తే వేయి కన్నులు చాలవన్నట్లు దృశ్యం కనబడుతుంది. దీనికి తోడు పుష్పాలతో అలంకరణ ఇంకా ఎంతో అందంగా ఉంది. మొగిలిపూల తోరణాలు భక్తుల్ని ఆకట్టుకుంటున్నాయి. ఈ నెల 18నుంచి ఐదు రోజులపాటు ఉత్సవాల జోరందుకుంటుంది. ఆ రోజు నుంచి భారీ ఎత్తున సంప్రదాయ కళాకారుల నృత్యప్రదర్శనలు,రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారుల్ని, కేరళ వాయిద్యాలను రప్పించనున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రిఅంటే మహాసంబరం. ఎన్నో మార్పులు, ఎన్నో సవరణలతో సాగుతుంటాయి. ఏ ఏడాది కా ఏడాది కొత్తదనం సంతరించుకుంటుంది.పదమూడు రోజుల పాటు ప్రతి రోజూ ఉదయం సాయంత్రం పట్టణంలో పంచమూర్తుల ప్రదర్శనలు, పట్టణాన్ని శోభాయమానంగా అలంకరించటం, స్వామి అమ్మవార్లతో పాటు పరివార దేవతలు పట్టణంలో ఉత్సవానికి వచ్చేటప్పుడు ముందుగా రోడ్లను శుభ్రం చేయటం నీటిని చల్లటంలాంటి కార్యక్రమాలు చేపడతారు. అయితే శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగాఆలయంలోని మూల విరాట్టుల సేవ కన్నా ఉత్సవాలకే ప్రాధాన్యత అని చెప్పవచ్చు. ఈనేపథ్యంలో సోమవారం నుంచి ఆలయంలో నిర్వహించే రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, పాలాభిషేకం, పచ్చ కర్పూరాభిషేకంలకు భక్తుల భాగస్వామ్యానికి స్వస్తి చెప్పారు. ఈ సేవల్ని ఆలయమే నిర్వహిస్తోంది.సాధారణంగా బ్రహ్మోత్సవాల్లో రెండువేళల్లో స్వామి అమ్మవార్లు పుర ప్రదర్శనకు వస్తారు. ఈ సమయాల్లో భక్తుల సేవల్ని అనుమతిస్తే సమయపాలన సాధ్యపడదు.కాబట్టి భక్తుల ఆర్జిత సేవల్ని రద్దు చేయటం ఆనవాయితి. ఈ నేపథ్యంలోనే సోమవారం నుంచి భక్తుల సేవల్ని రద్దు చేసినట్లు కార్యనిర్వహాణాధికారి వికెసాగర్‌బాబు వివరించారు.

**సర్పదోషనివారణ పూజలు యథాతథం**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఆర్జిత సేవల్ని రద్దు చేయటం ఆనవాయితి. కాని భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే రాహు-కేతు దోష నివారణ పూజలు మాత్రం యథాతథంగా కొనసాగుతాయని ఇఒ వికెసాగర్‌బాబు వివరించారు. ఈ పూజలు ఉదయం 7 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు నిర్ణీత సమయాల్లో నిర్వహించబడుతోంది. సర ్పదోష నివారణ పూజలు జరుపుకునే భక్తులు గుర్తించాలని కోరారు.



## కన్నుల పండువగా గరుడ వాహనసేవ

### పోటెత్తిన భక్తజనం

**చంద్రగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణవెంకటేశ్వరన నిత్య వాహనమైన గరుడ వాహనంపై అధిష్టించి చిద్విలాసుడై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు పార్ధసారధి స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల సేవ, అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తిని మండపానికి తీసుకువచ్చి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి, గరుడ వాహనంపై అధిష్టింపజేశారు. భకు ్తల గోవిందనామ స్మరణల నడుమ తిరుమాడ వీధులలో విహరించే గరుడ వాహన సేవలో స్వామి వారిని దర్శించుకోవడం ద్వారా సకల పాపహరణ, మోక్షప్రాప్తి లభిస్తుందని శాస్త్రాలు వివరిస్తున్నట్లు పురాణాలు వెల్లడిస్తున్నాయి. బ్రహ్మోత్సవాలలో గరుడవాహనసేవకు పోటెత్తిన భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు, తోపులాటలు లేకుండా తిరుపతి వెస్ట్ డిఎస్పీ నరసప్ప, సిఐ ఓబులేష్ పర్యవేక్షణలో ఎస్ఐలు వంశీధర్, హిమబింధు, ఇతర సిబ్బంది, ప్రత్యేక బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, టిటిడి పాలక మండలి సభ్యుడు పోకల అశోక్ కుమార్, జెఈఓ వీరబ్రహ్మాం దంపతులు, జెఈఓ సదా భార్గవి (విద్య, ఆరోగ్యం), ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్ మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ప్రధాన అర్చకులు పార్ధసారధి, అర్చకులు నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పకళల ప్రోత్సాహానికి కృషి

### కోర్సులో చేరే సమయంలో రూ.లక్ష డిపాజిట్ : చైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** శిల్పకళను ప్రోత్సహించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం అనేక చర్యలు తీసుకుంటోందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా శిల్పకళాశాలలో పలు కోర్సుల్లో విద్యార్థులు ప్రవేశం తీసుకున్న సమయంలో వారి పేరుతో లక్షరూపాయలు డిపాజిట్ చేస్తున్నామని, కోర్సు పూర్తయిన వెంటనే వడ్డీతో సహా అందిస్తున్నామని చెప్పారు. బుధవారం సాయంత్రం తిరుపతి అలిపిరి వద్దఉన్న టిటిడి శిల్పకళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శిల్పకళల ప్రదర్శన, విక్రయాలను ఛైర్మన్ సుబ్బారెడ్డి టిటిడి జెఇఓ సదాభార్గవి, ధర్మకర్తలమండలి సభ్యురాలు మల్లీశ్వరితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ టిటిడి శిల్పకళాశాల విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల విగ్రహాలతో బాటు సాంప్రదాయ,కలంకారీ చిత్రాలను విక్రయించడం కోసం కళాశాల ఆవరణలో విక్రయ కౌంటర్ ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. కళాశాలలోని వివిధ శిల్పాలను,కలంకారీ చిత్రాలను ఆయన పరిశీలించారు. కళాశాల విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేసేలా ప్రత్యేకంగా కృషి చేస్తున్న జెఇఓ సదాభార్గవిని ఛైర్మన్ అభినందించారు.

## సూర్యప్రభవాహనంపై స్వామి, చప్పరంలో అమ్మవారి దివ్యదర్శనం



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామి వారిని సూర్యప్రభవాహనంపై దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని సప్పర వాహనంపై ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఉదయం నుంచి ఆలయంలో ఓ వైపు భక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడి పెరిగింది. అధికారులు సిబ్బంది వచ్చిన భక్తులకు సుదర్శనం భాగ్యం కల్గిస్తూ శివరాత్రి ఏర్పాట్లను నిర్వహించారు.ఉదయం స్వామి అమ్మవార్లను చక్కగా అలంకార మండపంలో రాజేష్,సూరిగురుకుల్స్ ముస్తాబు చేసారు.ఇక్కడ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వికెసాగర్‌బాబులు పూజలు జరపగా సంప్రదాయబద్ధంగా అర్చకులు హారతులిచ్చి స్వామి అమ్మవార్లను గ్రామోత్సవాలకు తరలించారు. పంచమూర్తులను శివయ్య గోపురం, రాజగోపురం గుండా అలంకార మండపం వద్దకు చేర్చారు. అక్కడ సోమస్కందమూర్తి శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభ వాహనంపై, దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని సప్పర వాహనంలో ప్రతిష్టించారు. స్వామి అమ్మవార్లకు దిష్టి తీసి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. కోలాటాల కళాకారులు సంప్రదాయబద్ధంగా కోలాటాల నృత్యాలు చేస్తుండగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో ఉభయదారులు వెంటరాగా ఉత్సవం నాలుగుమాడావీధులతో పాటు బాబూఅగ్రహారం కోనేరు చుట్టూ ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంతో ఆలయ ఇన్సెపెక్టర్, ఉత్సవాల ఇన్‌చార్జిలు హరియాదవ్, లోకేష్‌రెడ్డిలు వెంటరాగా అంగరంగ వైభవంగా ఉత్సవం సాగింది. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ ఎఎస్ఐ జనార్ధన్‌నాయుడు వెంకటేశ్వరరావు వారి సిబ్బంది ఎలాంటి ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు.



## అవయవ మార్పిడికి సకల సదుపాయాలు

### తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అవయవ మార్పిడికి సకల సదుపాయాలు కల్పిస్తామని, ఇంకా ఎయిర్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి ఎక్కడా ఇబ్బందులు లేకుండా అవసరమైన శస్త్రచికిత్సలకు చర్యలు తీసుకుంటామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో పేద పిల్లల ప్రాణాలు కాపాడటానికి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో 250 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ ఆస్పత్రిలో అవయవ మార్పిడికి అన్ని సదుపాయాలతోబాటు హెలిపాడ్ కూడా నిర్మిస్తామని తెలిపారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో జనవరి 20న రాష్ట్రంలోనే తొలిచిన్నపిల్లల గుండె మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కెవిఎస్ఆర్ అగ్రహారంకు చెందిన 15ఏళ్ళ విశ్వేశ్వర్‌కు వైద్యులు ఆపరేషన్ చేశారు. బుధవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి జెఇఓ సదాభార్గవి, బర్డ్ ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, చిన్నపిల్లల గుండె ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ భరత్‌తో కలసి విశ్వేశ్వర్‌ను,బాబు తల్లి రాధమ్మను పరామర్శించారు. గుండె మార్పిడి ఆపరేషన్‌లో పాల్గొన్న వైద్యబృందంతోబాటు ఆపరేషన్ జరిగిన విధానంపై మాట్లాడారు. రాష్ట్రంలో చిన్నపిల్లలకు ప్రత్యేకంగా ఆస్పత్రి లేనిలోటు తీర్చాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయానికి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం నిదర్శనమన్నారు. 75 పడకలు ఉన్న ఈ ఆస్పత్రిలో ఐసియు పడకలు, 3మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు,అధునాతన క్యాథ్‌ల్యాబ్ ఉన్నాయన్నారు.

## పెట్టుబడులకు రాష్ట్రం అనుకూలం: మంత్రి బుగ్గన




బెంగళూరు ఇండస్ట్రియల్ మీట్‌లో మంత్రులు బుగ్గన, గుడివాడ

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల పరిస్థితులు అధికంగా ఉన్నాయని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి తెలిపారు. బెంగుళూరు ఇండ స్ట్రియల్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ రవాణా భారాన్ని తగ్గించడానికి ఇన్‌లాండ్ వాటర్ పాలసీని తీసుకుని వస్తామన్నారు. 2029నాటికి 10మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యానికి చేరుతామన్నారు.నీతి ఆయోగ్ ప్రకటించిన పెట్టుబడులకు అనువైన వాతా వరణమున్న రాష్ట్రాల్లో ఎపి నాలుగవస్థానంలో ఉందన్నారు. 48,352 ఎకరాల విస్తారమైన ల్యాండ్ బ్యాంక్ ఉందన్నారు. రూ1000 కోట్లతో దక్షిణ భారతంలోనే మొదటి బల్క్ డ్రగ్ పార్కును అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ఏడాదితో పోలిస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో రాష్ట్ర ఎగుమతుల్లో 15.31శాతం వృద్ధి సాధించామ న్నారు. ఎపి ఒకేరాజధానిగా కార్యనిర్వాహక కాపిటల్‌గా విశాఖ ఉంటుందన్నారు. కర్నూలులో న్యాయస్థానం కీలకంగా ఉంటుందని, విజయవాడ శాసనమండలి సమావేశాలు జరుగుతాయన్నారు. ఇదే సమావేశంలో ఐటిమంత్రి గుడివాడ అమర్నాధ్ మాట్లాడుతూ విశాఖలో మరో రెండు నెలల్లో ఇన్ఫోసిస్ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు తెలి పారు. దీనివలన 1000 మంది ఉపాధి లభి స్తోందన్నారు.

ఇన్ఫోసిస్ చేపట్టిన సర్వే ద్వారా దేశవ్యాప్తంగా ఐటీ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగుల్లో అత్యధికులు ఎపి వాసులుగా గుర్తించారన్నారు. దేశంలో ప్రతి 100మంది ఐటీ ఉద్యోగుల్లో 15మంది తెలుగు వారు ఉన్నారన్నారు. పారిశ్రామికంగా విశాఖ ప్రగతిని సాధిస్తున్న విశాఖ ఐటి రంగంలోను అగ్ర గామి కానున్నదన్నారు.

## విజయవాడలో డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్స్ మొదటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్



దీప ప్రజ్వలన చేస్తున్న వైద్యశాఖ మంత్రి విడదల రజని

**విజయవాడ,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్స్ మొదటి సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రిని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ప్రారంభించారు. బుధవారం విజయవాడలో ప్రొఫెసర్ అమర్ అగర్వాల్, చైర్మన్ డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్స్, డాక్టర్ కంద్రు కళ్యాణ శ్రీనివాస చక్రవర్తి రీజనల్ హెడ్-క్లీనికల్ సర్వీసెస్, డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ వేడుకలో మంత్రి విడదల మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తేవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్న సమయంలో డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్స్‌లాంటి ప్రతిష్టాత్మక కంటి ఆసుపత్రుల గొలుసుకట్టు తనఉనికిని రాష్ట్రంలో విస్తరించడానికి ముందుకురావడం సంతోషదాయకమన్నారు. అనంతరం డాక్టర్ అగర్వాల్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్స్ చైర్మన్ మాట్లాడుతూ ప్రారంభోత్సవ సందర్భంగా ఈ నెల 28న సీనియర్ సిటీజన్లకు ఉచిత కన్సల్టేషన్, వైద్య సేవలను అందిస్తున్నామని, కొద్ది రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను, అలాగే భీమవరం, కాకినాడ, మచిలీపట్నం, గాజువాక లాంటి ప్రధాన నగరాల్లోను, రాబోయే 3 సంవత్సరాల్లో 500 కోట్ల రూపాయల పెట్టుబడితో 30 ఆసుపత్రుల ఏర్పాటు చేస్తున్నామని, రోజుకు 2000 మందికి వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.

## తిరుమల నుంచి లక్ష్మీకాసుల హారం శోభాయాత్ర

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి అలంకరించే లక్ష్మీకాసులహారాన్ని బుధవారం ఉదయం తిరుమల ఆలయం నుండి శోభాయాత్రగా చంద్రగిరి శ్రీనివాస మంగాపురం ఆలయానికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఎంతో విలువైన ఈ లక్ష్మీకాసుల హారాన్ని గరుడ సేవ స్వామివారికి అలంకరింపజేస్తారు. కల్యాణ వేంకటేశ్వరస్వామికి జరుగుతున్న వార్షికబ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి జరిగిన గరుడసేవకు స్వామివారికిఅలంకరించారు.

# భక్తుల సదుపాయాల కల్పనే ప్రధానలక్ష్యం

## రూ.4 కోట్లు బడ్జెట్‌తో నిర్వహణ

### ప్రభాతవార్తతో ఇఒ ప్రత్యేక ఇంటర్వ్యూ



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త:** శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భారీ ఎత్తున గతంలో ఎన్నడూ నిర్వహించని రీతిలో నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహాణాధికారి వికె సాగర్‌బాబు బుధవారం ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. సోమవారం నుంచి ఈనెల 26వ తేదీవరకు శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను నెలరోజుల నుంచి ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఇఒ తెలిపారు. ఈఏడాది రూ.4కోట్లు బడ్జెట్‌తో ఏర్పాట్లు చేపట్టినన్నట్లు తెలిపారు. గతంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కన్నా భిన్నంగా నిర్వహించాలన్నది తన లక్ష్యం అన్నారు.తన మూర్ఖపు భక్తితో ముక్కంటీశుని తన కన్నులను ఇచ్చిన భక్తునికి అగ్రతాంబూలం ఇచ్చిన వాయులింగేశ్వరుని సేవకు వచ్చే భక్తులకు సుదర్శన భాగ్యం కల్పించుటకు సకల చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు.దూరప్రాంతాల నుంచి, పొరుగురాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల దర్శనాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు బుధవారం ఇఒ వికె సాగర్‌బాబు వివరించారు.అందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. అతి తక్కువ కాలంలో తమ సిబ్బంది స్థానికనాయకులు, దేవాదాయశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్,ఎస్‌పి సూచనల మేరకు ఏర్పాట్లు చేపట్టామన్నారు.శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఒక్కరు కృషి చేస్తేనే విజయం సాధిస్తామని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో తన సిబ్బందితో తరచూ చర్చలు జరుపుతూ ఏర్పాట్లు చేపట్టామన్నారు.ఎప్పటి కప్పుడు ఆలయంలోని సమాచారాన్ని తెలుసుకొనుటకు వాకి టాకిలను ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు. ఎక్కడ ఏం జరిగినా వెంటనే కార్యాలయంలో కూర్చొని తెలుసుకొనుటకు 340 సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ వాకిటాకీలు సుమారు 20కిలో మీటర్ల వరకు పని చేస్తాయన్నారు. వచ్చిన భక్తులు మళ్లీ మళ్లీ వచ్చే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు.

**ప్ర:** సుదర్శనం,సత్వర దర్శనానికి ఏమి ఏర్పాట్లు చేస్తున్నారు?

**జ.** క్యూలైన్లు ఏర్పాటు, ఆలయానికి వచ్చే స్థానిక,స్థానికేతర భక్తులకు సుదర్శనం కల్గించేందుకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నాము. ప్రజాప్రతినిధులు, దేవాదాయశాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ పలు మార్లు పరిశీలించిన తరువాత వారి సూచనలు స్థానికులు కొన్ని మార్పులు సూచించారని వాటిని అమలుచేసినాము.. రాబోవు రోజుల్లో భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లు ఎంతగానో ఉపయోగపడతాయి.

**ప్ర:** ప్రతి ఏడాది శివరాత్రి పర్వదినాన లింగోద్భవ అభిషేకం మాటేమిటి?

**జ.** మహాశివరాత్రి సందర్భంగా 11వ కాలాభిషేకం లింగోద్భవ దర్శనంలో మొదట అమ్మవారిని దర్శించుకునేటట్లు ఏర్పాటు చేసామన్నారు. ఈమేరకు ఆలయంలో గతానుభవాలు కల్గిన ఉద్యోగులు, స్థానిక నాయకులతో చర్చించినట్లు తెలిపారు.గత ఏడాదిలాగే భక్తులకు ఎంతో ప్రయోజనకర విధానాల్ని అమలు చేస్తాము.

**ప్ర:** వృద్దులు గర్భిణులు చిన్నపిల్లలకు ఏర్పాట్లు ఏమిటి?

**జ.** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన వారు ఎవరూ దర్శనం బాగా లేదని చెప్పకుండా చర్యలు తీసుకుంటున్నాము. వృద్ధులు వికలాంగులు,బిడ్డల తల్లులకుమాత్రం బయటకు వెళ్ళటానికి కూడా మహాద్వారం గుండా అనుమతిస్తామన్నారు. లక్షలాది మంది వస్తారని అంచనా వేస్తున్నాము..క్యూలైన్ల ఏర్పాటు ఇతర ఏర్పాట్లను ఎంతో అనుభవం ఉన్న ఇఇ మురళీధర్,ఎఇఇలు వారి సిబ్బంది యుద్ధప్రాతిపదికపై చేపట్టామని వివరించారు.

**ప్ర:** వచ్చిన భక్తులకు ప్రసాదాల మాటేమిటి?

**జ.** ఉచిత, విక్రయ ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాము. దేవాలయానికి వచ్చే భక్తులకు స్వామి అమ్మవార్ల ప్రసాదంగా ఉచిత ప్రసాదాలతో పాటు దేవస్థానం విక్రయించే ప్రసాదాలు విరివిగా లభించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. ఏ భక్తుడూ ప్రసాదాలు దొరకలేదనే అసంతృప్తికి గురికాకుండా రెండు లక్షల మంది భక్తులకు సరిపడా లడ్డూ,వడ, పులిహోర ప్రసాదాల తయారికి నిర్ణయించామన్నారు.అంతేకాక ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది క్యూలైన్లలో పసిబిడ్డలకు పాలను సరఫరా చేయాలని పరిశీలిస్తున్నాము. ఎక్కడా భక్తులు మంచినీటికి ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ప్రసాదాల విక్రయాలకు అదనంగా నాలుగు గోపురాల వద్ద నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసామన్నారు.వచ్చే భక్తులకు పట్టణంలో గదులు దొరకకుండా, మొక్కులు మొక్కుకున్న వారికి దక్షిణ గోపురం వద్ద గల సుపథ మండపం ఎంతో ఉపయోగపడుతోందన్నారు.నిత్యాన్నధాన పథకం మండపంలో ఏర్పాట్లు చేశామన్నారు. శివరాత్రిలో టూరిస్టుబస్టాండువద్ద ఉన్న డార్మెంటరీలనులోబావిలో ఉన్న టిటిడి ధర్మశాలలను ఉపయోగిస్తామన్నారు. ఇక వచ్చే వాహానాలను పార్కింగ్‌కు సన్నిధివీధి, దిగువ సన్నిధివీది, స్వర్ణముఖినదిలో పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసామన్నారు. అలాగే వచ్చే నిరుపేద భక్తులకు అన్నదానంలో అవకాశం కల్పించుటకు 13రోజుల పాటు కొన్ని వేల మందికి అయినా భోజన సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఇక శివరాత్రి జనజాగరణ రోజు వచ్చిన ప్రతిభక్తునికీ భోజన వసతి కల్పిస్తామన్నారు.

**ప్ర:** పారిశుద్యంకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**జ.** పారిశుద్ధ్యంకు ప్రత్యేక సిబ్బందిని నియమించాము.ఎంఎల్‌ఏ సూచన మేరకు గతంలో దేవస్థానం వందమందిని నియమించే వారమని ఈ ఏడాది మరో 50 మంది అంటే 150 మంది నాలుగుమాడావీధుల్లోపారిశుద్ధ్యానికి నియమించామన్నారు. అలాగే మున్సిపాలిటిని భాగస్వాముల్ని చేస్తున్నాము.రెండు శాఖల సిబ్బందిని నియమించుకున్నాము.శివరాత్రి సందర్బంగా ఇక్కడకు వచ్చే భక్తుల సదుపాయంగా పారిశుద్ధ్యంకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము. ఈ శివరాత్రి సందర్భంగా ప్రజారోగ్యం,పరిశుభ్రత,సుదర్శనంకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు.అలాగే మున్సిపల్ అధికారులతో సమన్వయంతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక స్నానఘట్టాలు,మరుగుదొడ్లు ఏర్పాటు చేసామన్నారు.

పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న త్రినేత్ర అతిది గృహాన్ని ప్రత్యేక మరుగుదొడ్లు రెండు డార్మెంటరీలను రూ.1.3కోట్లతో తీర్చి దిద్దామన్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లును ఇంజనీరింగ్ ఈఈ మురళీధర్‌రెడ్డిలతో పాటుడెప్యూటీ కృష్ణారెడ్డి, ఎఇఒలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, లక్ష్మయ్య, సుదర్శనం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్ తదితరులు పర్యవేక్షిస్తున్నట్లు ఇఒ వికెసాగర్‌బాబు తెలిపారు.

## వేడుకగా సాగుతున్న విజయవాడ పుస్తక మహోత్సవాలు



విజయవాడ పుస్తక మహోత్సవాల స్టాల్స్

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పాలిటెక్నికల్ కళాశాల ఆవరణలో 33వ జాతీయ పుస్తక మహోత్సవాలు వేడుకగా సాగుతు న్నాయి. మహోత్సవాల ప్రాంగణంలో అధ్వాన్న పరిస్థితులున్నా, పుస్తక్త ప్రియులు ఉత్సవాలపట్ల ఆసక్తిని కన్పరుస్తునే ఉన్నారు.ఈ ప్రాంగణంలో వివిధ సాహిత్య దుకాణాలున్నాయి. మంచి సాహిత్యం వాటిలో లభిస్తోంది.ఉత్సవ ప్రాంగణం లోని శ్రీ గొల్లపూడి మారుతీరావు సాహిత్యవేదికపై పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. సాహిత్య ఉపన్యాసాలు, పుస్తక ఆవిష్కరణలు జరుగుతు న్నాయి. ఏ దుకాణానికి ఆ దుకాణానికి ప్రత్యేక ప్రాధాన్యతతో కూడిన సాహిత్యం లభిస్తోంది. వర్దిష్ట,ప్రవర్దిష్ట రచయితలు ఉత్సవ ప్రాంగణంలో ఒకరికొకరు తరసపడుతూ సాహిత్య పరమైన అంశాలపై చర్చిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
నెం. 22 SE/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 09.02.2023
పనిపేరు: వై.ఎస్.ఆర్. జిల్లా, సింహాద్రిపురం మండలం, బలపనూరు గ్రామ సమీపంలోని బలపనూరు డిస్ట్రిబ్యూటరీ మైనర్ కాలువ కి.మీ. 6.000 నుండి కి.మీ. 6.750 వరకు సైడ్ వాల్స్ నిర్మాణ పనులు చేపట్టుట. పని విలువ : రూ.72,23,491/-. వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/-. పర్యవేక్షక ఇంజనీరు, శ్రీకృష్ణదేవరాయ గాలేరు నగరి సుజల స్రవంతి పథకము సర్కిల్, కడప.
DIPR.No. 7926/CL/Advt/1/1/2022-23 తేదీ: 15.02.2023

వార్త

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.

- సామ్ లెవన్‌సన్

# హెచ్‌సిఏ ప్రక్షాళన!

అవినీతి, అవకతవకలు, ఆశ్రితపక్షపాతం లాంటి తీవ్ర ఆరోపణలతో మునిగితేలు తున్న హైదరాబాద్ క్రికెట్ సంఘాన్ని (హెచ్‌సిఏ) ప్రక్షాళన చేసే చర్యలకు సుప్రీంకోర్టు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. రోజువారీ కార్యకలాపాలతోపాటు నిర్వహణ, ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను మాజీ సుప్రీం న్యాయమూర్తి లావునాగేశ్వర రావుకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశాలు ఇచ్చింది. హెచ్‌సిఏపై చార్మినార్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్, జస్టిస్ మనోజ్‌మిశ్రా, జస్టిస్ అరవిందకుమార్‌తో కూడిన ధర్మాసనం ఎన్నికలు పెండింగులో ఉన్నందున ప్రతిష్టంభన తొలగించాలని, నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ జరగాలని ఈనిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. హెచ్‌సిఏలో ఏర్పడిన గందరగోళానికి తెరపడాలంటే సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఎల్ నాగేశ్వరరావు ఏకసభ్య నాయకత్వం తగినదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఏకసభ్య కమిషన్‌కు అన్నివిధాల సహకరించాలని హెచ్‌సిఏను సుప్రీంకోర్టు ఆదేశించింది. హెచ్‌సిఏలోని ఇతర పరిపాలనావ్యవహారాలకు సంబంధించిన అంశాలపై తదుపరి విచారణ మార్చి రెండుకు వాయిదా వేసింది. ఇప్పుడైనా హెచ్‌సిఏలో జరుగుతున్న తతంగాలకు కొంత మేరకైనా ఫుల్‌స్టాప్ పడుతుందని క్రికెట్ అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకోఏమోకానీ కొంతకాలంగా హెచ్‌సిఏలో అనేక అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు శ్రుతిమించిపోయాయి. సకాలంలో ఎన్నికలు నిర్వహించకుండా సంఘాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని కొందరు పెద్దలు పెత్తనం సాగిస్తున్నారని ఆరోపణలున్నాయి. ముఖ్యంగా అంతర్గత విభేదాలు, వివాదాలతో సంఘ ప్రతిష్టకు తీవ్రనష్టం కలిగిందనే మాట కూడా వాస్తవం. అధ్యక్షుడిగా అజహరుద్దీన్ పదవీకాలం గత యేడాది సెప్టెంబరు 26తోనే పూర్తయిందని హెచ్‌సిఏకు ఎన్నికలు నిర్వహిస్తామని ఆనాడే ప్రకటించారు. కానీ ఎన్నికలు జరపాలా? వద్దా అని నిర్ణయించాల్సింది ఎవరు? అసలు ఈ గందరగోళ పరిస్థితికి కారణం ఏమిటి? అనే తదితర ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. ఎంతో ప్రతిష్టాకరంగా దక్షిణభారతదేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న హెచ్‌సిఏ ఇటీవల కాలంలో అప్రతిష్టపాలైందనేది వాస్తవం. హెచ్‌సిఏలో తలెత్తిన వివాదాల పరిష్కారానికి గతంలో జస్టిస్ దీపక్‌వర్మను అంబుడ్స్‌మెన్ నైతిక నియమావళి అధికారిగా నియమించుకున్నది. ఆ నియామకాన్ని సవాల్ చేస్తూ కొన్ని క్రికెట్ క్లబ్‌లు దాఖలు చేసిన కేసులు తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో ఈ మొత్తం వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఆతర్వాత కూడా సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. వాటన్నింటిపై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ఎన్నికలు సకాలంలో జరిపించాలని దాఖలైన దరఖాస్తులను పరిశీలించి ఈ తీర్పును వెల్లడించింది. మాజీ అధ్యక్షుడు అజహరుద్దీన్ ఇతర కార్యవర్గ సభ్యుల మధ్య విభేదాలు ఏర్పడడంతో హెచ్‌సిఏకు సంబంధించి కోర్టులో అనేక కేసులు నమోదు అయ్యాయి. గత యేడాది ఆగస్టు 22న హెచ్‌సిఏ పర్యవేక్షణ కోసం సుప్రీంకోర్టు జస్టిస్ కక్రూ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. చివరకు ఆ కమిటీ సభ్యుల్లో కూడా విభేధాలు తలెత్తాయి. ఆ సభ్యుల్లో ఒకరు పాలనాధిపత్యం చెలాయిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. అన్నింటికంటే మించి హెచ్‌సిఏ క్రికెట్ పాలన మీద పర్యవేక్షణ లోపించి అవినీతి తీవ్రమైందనే ఆరోపణలు క్రికెట్ అభిమానుల నుండి పెద్దఎత్తున వచ్చాయి. పర్యవేక్షణ కమిటీ సభ్యుల్లో ఏకాభిప్రాయం లేదన్న విషయం జస్టిస్ కక్రూ నివేదికలో వెల్లడించారు. ఛైర్మన్‌గా ఉన్న తనకు ఎలాంటిసమాచారం ఇవ్వకుండానే రాష్ట్రంలోని 33 జిల్లా సంఘాలకు హెచ్‌సిఏ సభ్యత్వాన్ని ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి వివాదాలు ఎన్నో హెచ్‌సిఏను చుట్టుముట్టాయి. ప్రధానంగా గత యేడాది టి-20 మ్యాచ్ సమయంలో టిక్కెట్ల అమ్మకాలపరంగా పెద్ద గందరగోళం జరిగింది. అన్ని టిక్కెట్లు ఆన్‌లైన్‌లోనే అమ్మాలనే క్రికెట్ అభిమానుల డిమాండ్లను అప్పటి కార్యవర్గం పట్టించుకోలేదు. ముందుగానే టిక్కెట్లు అయిపోయాయని బోర్డు పెట్టడంతో టిక్కెట్ల కోసంఅర్ధరాత్రి నుండే క్యూలో నిలబడిన అభిమానులు ఆగ్రహావేశాలకు లోనయ్యారు. తొక్కిసలాట కూడా జరిగింది. టిక్కెట్లు పెద్దఎత్తున బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్నారని తమకు ఇష్టమైనవారికి అప్పనంగా ఇచ్చారని ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. ఇది ప్రభుత్వ దృష్టికి కూడా రావడంతో అప్పటి క్రీడామంత్రి దీనిపై సీరియస్ అయ్యారు. టిక్కెట్ల అమ్మకాల్లో లోపాలు జరిగితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తాజాగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుతో పాతకమిటీ పూర్తిగా రద్దయిపోయింది. ఎన్నికలు జరిగి కొత్త కార్యవర్గం ఏర్పాటు అయ్యేవరకు అన్ని నిర్ణయాలు తీసుకొని సంతకాలు చేసే అధికారాలు జస్టిస్ నాగేశ్వరరావుకు సుప్రీంకోర్టు ఇవ్వడంతో ప్రస్తుతం నడుస్తున్న పాలనకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లు అయింది. ప్రస్తుతం ఏకైక సభ్యుడిగా నియమితుడైన జస్టిస్ లావునాగేశ్వరరావు క్రికెట్‌కు సంబంధించిన వ్యవహారాల్లో కొంతమేరకు అనుభవం ఉన్నది. ఇటీవల జరిగిన భారత్ ఒలింపిక్ సంఘం ఎన్నికల నిర్వహణలో జస్టిస్ నాగేశ్వరరావు కీలకంగా వ్యవహరించారు. ఎలక్టోరల్ కాలేజీకి తుదిరూపం ఇచ్చి ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన తనకు ఉన్న అనుభవంతో హెచ్‌సిఏను గాడిలో పెట్టగలరని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు.

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్గర్

## ప్రజావాక్కు

### పౌరసత్వాన్ని వదులుకోవడమా!

ఈదశాబ్దకాలంలో తమపౌరసత్వాన్ని వదులుకుంటున్న భారతీయులసంఖ్య గణనీయంగా పెరుగుతోందని, గతఒక్క యేడాదిలోనేదాదాపు 2.25లక్షలమంది భారతీయ పౌరసత్వాన్ని వదులుకున్నారంటూ విదేశాంగ మంత్రి ప్రకటన దేశంలో ఉన్నత విద్య అభ్యసించి కూడా మంచిభవిష్యత్తు వలస వెళ్తున్న వైనం స్పష్టం చేస్తోంది. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించి, మంచి ఉద్యోగాలుచేయాలి. మరింత మెరుగైన భవిష్యత్తు వెతుక్కోవాలి అనే భారతీయ యువత సంఖ్య పెరుగుతోంది. వర్క్‌వీసాలు, వర్క్ పర్మిట్లు అంటూ పలు కఠినతర నిబంధనలున్నా విదేశీ కొలువులు చేజిక్కించుకోవడంలో మనవాళ్లుశరవేగంగా ముందుకు దూసుకుపోతున్నారు. మహిళలు సైతం పెద్దఎత్తున విదేశీ ఉద్యోగాల్లో కొలువుదీరుతుండడం విశేషం. ఏదేశ నిర్మాణానికైనా యువతరమే కీలకం. అందునా భారతదేశంలో యువత జనాభాక్రమక్రమంగా పెరుగుతూ2028నాటికిప్రపంచ నెంబర్ వన్‌గాలదని అంచనాలు వెలువడుతున్నాయి. కానీ మన దేశంలోయువత పరిస్థితేమిటి? అభివృద్ధిలో వారిపాత్రఏమిటి అంటే సంతృప్తికరమైన జవాబులురావు.

-సి.హెచ్. సాయిరుత్విక్, హైదరాబాద్

### పరిశోధక గ్రంథాలయం

తెలంగాణరాష్ట్రరాజధాని హైదరాబాద్‌లో ఒకపరిశోధక గ్రంథాలయం రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ శాఖల సమాచారం నిధులు సంక్షేమ పథకాలు గురించిఉండాలి. యూనివర్సిటీ పరిశోధకులు పరిశోధన గ్రంథాలను పరిశీలించడానికి తగిన ఏర్పాట్లు చేయాలి. రచయితలకు, కవులకు, కళాకారులకు సంబంధించిన అంశాలు ఉండాలి. జర్నలిస్టులకు సంబంధించిన ప్రత్యేకమైన దినపత్రికలు ఉండాలి. పరిశోధనలకు ప్రాధాన్యం కల్పించాలి. పరిశోధకులు సందర్శించడానికి తగిన సౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### హింసావాదం వద్దు

ఇటీవలకాలంలో మనదేశంలో కొన్ని ప్రాంతాల్లో పట్టపగలు హత్యలుజరుగుతున్నాయి. కారణాలుఏవైనా, కారకులు ఎవరైనా హింసావాదం తగదు. బుద్ధుడు, మహాత్మాగాంధీ అహింసయే పరమధర్మంఅన్నారు. హింసావాదం మంచిది కాదు. జాతస్యమరణం ధృవంప్రతిజీవి ఎప్పుడో ఒకప్పుడు మరణించాలి. కానీ అదిప్రశాంతంగా వెళ్లిపోవాలి. చేతనైతే ప్రాణం పోయాలి. ప్రాణం తీయరాదు. మంచి చేయకున్నా పర్వాలేదు. చెడు చేయరాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### నత్తనడకన సాగుతున్న ప్రాజెక్టులు

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు సక్రమంగా నిధులుకేటాయించకపోవడం వలనఏ ఒక్క ప్రాజెక్టు పనులుపూర్తికావడం లేదు. కేంద్రప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందేగాని సత్వరం పూర్తి చేయ దానికి తగినన్ని నిధులు కేటాయించకుండా జాప్యం చేయడం వలన ఎక్కడికక్కడ పనులు ఆగిపోయి నిర్వాసితులకు సైతం పరిహారం అందడం లేదు. ఇక గోరు చుట్టు మీద రోకలిపోటులా కేంద్రప్రభుత్వం అప్పర్ భద్రాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 5,300 కోట్లరూపాయల నిధులుకేటాయించి ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనాల కు విఘాతం కలిగించేలా నిర్ణయం తీసుకోవడం బాధాకరం. అప్పర్ భద్రానిర్మాణం జరిగితే ఎపిలోతాగునీరే కాకుండా లక్షల ఎకరాలకుసాగునీరు అందకుండా ఎడారిగామారే ప్రమాదం ఉందనిప్పటికే పర్యావరణశాస్త్రవేత్తలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

### పర్యాటకులకు పూర్తి భద్రత

ఎపిలో పర్యాటక ప్రాంతాల్లో టూరిస్ట్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయడం పోలీసు శాఖలో విప్లవాత్మకమైన మార్పు. రాష్ట్రంలో గుర్తించిన 20 పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో ఈ స్టేషన్లు ఏర్పాటుచేశారు. ఈస్టేషన్లలో నిత్యం ఆరుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారు. వీరిలో సగం మంది మహిళా సిబ్బంది ఉంటారు. వీరు24గంటలపాటు అందుబాటులోఉంటూ పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారు. అవసరమైన సమాచారం అందచేస్తారు. ముఖ్యంగా మహిళల రక్షణకు ఇవి ఎంతగానో ఉపయోగపడనున్నాయి. పర్యాటక ప్రాంతాల్లో కొన్ని సమయాల్లో యువత ఆపదలో చిక్కుకుంటున్నారు. అలాగే కుటుంబ సభ్యులతో యాత్రా స్థలాలకు వెళ్లినప్పుడు ప్రైవేట్ వాహనాలు అధిక ధరలతో నిలువు దోపిడీ చేస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మాట నిలబెట్టుకోవాలి!

వైకాపాతన ఎన్నికల వాగ్దాన పత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సహకార పాలడైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు ప్రభుత్వం నాలుగురూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీ ఇచ్చారు. మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతో ఆశగా సబ్సిడీ కోసం ఎదురు చూస్తున్నారు. నిజానికి పశు దాణా ఖర్చు, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు నష్టాల పాలవుతున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంక్షోభంలో చెరకు సేద్యం!

*బ్రెజిల్ తదితర దేశాల్లో రైతాంగానికి అనేక రాయితీలతో పాటు నాణ్యమైన విత్తనం అందటం వలన రికవరీ శాతం ఎక్కువగా వస్తున్నది. మన రైతాంగానికి మద్దతు ధర పెంచి నాణ్యమైన విత్తనం అందించి, సహాయక ప్యాకేజీలు ప్రకటించి, ఎగుమతి సుంకాన్ని తగ్గిస్తే అంతర్జాతీయ మార్కెట్లో భారతదేశం ఇతర దేశాలకు దీటుగా నిలబడగలుగుతుంది. చెరకు సేద్యం సంక్షోభానికి, రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వం చెప్పే కారణాలు తన బాధ్యత నుంచి తప్పించుకునే విధంగా ఉంది.*

బొల్లిముంత సాంబశివరావు

చెరకు సేద్యం నేడు తీవ్ర సంక్షోభంలో ఉంది. చెరకు పంట విస్తీర్ణత తగ్గుతూ వస్తున్నది. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే అందుకు కారణంగా ఉంది. దేశంలో ఐదుకోట్ల కుటుంబాలు చక్కెర రంగంపై ఆధారపడి ఉన్నాయి. బ్రెజిల్ తర్వాత ప్రపంచంలో అత్యధికంగా పంచదార ఉత్పత్తి చేస్తున్నది భారతదేశమే. ప్రపంచ ఉత్పత్తిలో భారత్ వాటా 17 శాతంగా ఉంది. చెరకు సాగు రికవరీ, పంచదార ఉత్పత్తిలో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. చెరకు ఉత్పత్తిలో 80శాతం ఈ మూడు రాష్ట్రాలే కలిగి ఉన్నాయి. 2015-16లో దేశంలో 2.72 కోట్ల టన్నులున్న పంచదార 2017-18 నాటికి 3.23 కోట్లకు పెరిగి 2019-20 నాటికి 2.72 కోట్లకు తగ్గింది. ప్రారంభంలో ఎంతో అనుకూలంగా ఉన్న చెరకు సాగు నేడు తీవ్ర సంక్షోభంలో కొనసాగుతున్నది. ప్రస్తుతం దేశంలో మనుగడలో ఉన్న చక్కెర కర్మాగారాలు 500పైగా ఉన్నాయి. వీటిల్లో 2015 కర్మాగారాలకు డిస్టిలేషన్ సామర్థ్యం ఉంది. 121 చక్కెర మిల్లులు ఇథనాల్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 29 చక్కెర మిల్లులు ఉండగా 17 మిల్లులు మూతపడ్డాయి. తెలంగాణలో ఏడు మిల్లులు మాత్రమే పనిచేస్తున్నాయి. దేశంలో చక్కెర మిల్లులు ప్రధాన ఉత్పత్తి పంచదార. ముడి పంచదారను తెచ్చి ప్రాసెస్ చేసి తిరిగి పంపించడం. చెరకు గానుగ ఆడగా వచ్చే మెలాసిస్, చెరకు పిప్పి తదితరాల ద్వారా మిల్లులకు ఆదాయం వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 49వేల హెక్టార్లలో నేడు చెరకు సేద్యం జరుగుతున్నది. చెరకు సేద్యం ప్రారంభంలో రైతుకు ఉచితంగా విత్తనం, రెండుబస్తాల ఎరువులు, నాలుగువేల ఆర్థిక సహాయం ఫ్యాక్టరీ యజమానుల నుంచి లభించేది. ఇప్పుడు అటువంటి ప్రోత్సాహకం రైతుకు లభించడం లేదు. పాలకుల విధానాల ఫలితంగా విత్తనం, ఎరువుల పురుగుమందుల, డీజిల్ ధర విపరీతంగా పెరగడంతో నేడు ఉత్పత్తి ఖర్చు కౌలుతో కలిపి లక్షా 25వేలకు చేరుకున్నది. సగటు దిగుబడి ఎకరాకు 32 టన్నులు. చాలా మంది రైతులకు సగటు దిగుబడి కూడా రావడం లేదు. చెరకు మద్దతు ధరల నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ప్రకటించడంలేదు. చెరకు మద్దతు ధర అందుకు మినహాయింపు కాదు. రైతు అన్ని రకాల పంట ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం చెరకు మద్దతు ధరలను ప్రకటిస్తున్నది. చెరకు మిల్లుల యజమానుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ధర నిర్ణయిస్తున్నది. పది లేక పదిహేను రూపాయలకు మించి మద్దతు ధర ఏ సంవత్సరం పెరగడం లేదు. పంట ఖర్చులు మాత్రం విపరీతంగా పెరుగుతున్నాయి. 2022-23 సంవత్సరాన్ని మోడీ ప్రభుత్వం క్వింటాల్‌కు 290 రూపాయలుగా మద్దతు ధర ప్రకటించి ఆ తర్వాత ప్రోత్సాహక ధరగా క్వింటా చెరకుకు 306 రూపాయలు ప్రకటించి రైతాంగానికి ఎంతో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటున్నది. ఈ ధర రావాలంటే పంచదార రికవరీ రేటు 10.25 శాతం ఉండాలి. దీనిపై ప్రతి 0.05 ఎక్కువ రికవరీ రేటుకి రూ. 3.05 క్వింటాల్‌కు ప్రీమియం అందిస్తోంది. రికవరీలో 0.1 శాతం తగ్గుదల ఉంటే ప్రాథమిక ధరలో రూ.3.05 తగ్గుతుంది. ఈ ధరతో రైతాంగానికి పెట్టుబడి కూడా రాదు. ఆంధ్రప్రదేశ్‌లో సగటు దిగుబడి 32 టన్నుల ప్రకారం ఎకరాకు వచ్చేది 96 వేల 160 రూపాయలు మాత్రమే. సొంత భూమి రైతుకు పెట్టుబడి మాత్రమే రాగా, కౌలురైతుకు 30వేల నష్టం వస్తుంది. ఆంధ్రప్రదేశ్ క్వింటాచెరకు మద్దతు ధర 280 రూపా



యలు. వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర కూడా రాష్ట్రంలో లభించడం లేదు. ఇదేనా వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాతమంటే. ఈ ధర ప్రకారం రైతుకుతీవ్ర నష్టం జరుగుతుంది. నష్టపోతున్న రైతాంగం సేద్యం నుంచి క్రమంగా వైదొలుగుతున్న ఫలితంగా లక్ష హెక్టార్ల సేద్యం 60వేల హెక్టార్లకు పడిపోయింది. అనేక సమస్యల మధ్య చెరకును ఉత్పత్తి చేస్తున్న రైతాంగానికి చెరకు విక్రయం, న్యాయమైన ధర సమస్యగా ఉంది. ఈ సమస్యలే కాకుండా విక్రయించిన చెరకుకు డబ్బులు పొందడం మరొక సమస్యగా మారింది. చెరకు కొనుగోలు చేసిన 14రోజుల్లో మిల్లుల రైతుకు డబ్బులు చెల్లించాలి. అలా చెల్లించిన పక్షంలో వడ్డీతోసహా రైతుకు ఇవ్వాలి. కాని మిల్లు యజమానులు దీన్ని అమలు జరపడం లేదు. ప్రభుత్వాలు అమలయ్యే చర్యలు తీసుకోవడం లేదు. అనేక మంది మిల్లు యజమానులు రైతులకు చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో వారు తీవ్రమైన ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్నారు. 2020-21 క్రషింగ్ సీజన్ ముగిసే నాటికి ఉత్తరప్రదేశ్‌కి చెందిన అతిపెద్ద చక్కెర మిల్లు రైతులకు 12,733.61, మహారాష్ట్రలో అతిపెద్ద చక్కెర మిల్లు 4,190.20 కోట్లు రైతులకు బకాయిలు పడ్డాయి. కర్ణాటక, పంజాబ్, హార్యానా, తెలంగాణలోకూడా వందల కోట్లు మిల్లు యజమానులు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు మిల్లులు చెల్లించాల్సిన బకాయిలు 150 కోట్లదాకా ఉన్నాయి. సేద్యం గిట్టుబాటుకాక అప్పుల్లో ఉన్న రైతులకు ఎటువంటి ఆర్థిక ప్యాకేజి ప్రకటించని మోడీ ప్రభుత్వం నష్టాల పేరుతో మిల్లు యజమానులకు వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. పంచదార కేజీ ఉత్పత్తి ధర 37 ఉంటే విక్రయ ధర 31 రూపాయలుగా ఉండడం వలన నష్టపోయి రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించలేకపోతున్నామని మిల్లు యజమానులు చెబుతున్నారు. ఇది వాస్తవం కాదు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో బహిరంగ మార్కెట్లో కేజి 52 రూపాయలు ఇచ్చినా ఖర్చులన్నీపోనూ ఎకరా చెరకుపైన మిల్లు యజమానులకు 10వేలకు పైగా మిగులుతుంది. ఈ మిగులు కాకుండా మొలాసిస్, పిప్పి తదితర ఉప ఉత్పత్తుల ద్వారా వేలల్లో మిల్లులకు ఆదాయం వస్తున్నది. ఈ వాస్తవాన్ని గమనిస్తే మిల్లులకు నష్టమనేది వాస్తవం కాదు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి పంచదార చౌకగా లభించడంతో దిగుమతి చేసుకోవడానికి నష్టమనే కారణాలు ముందుకు తెస్తున్నారు. పంచదార ఉత్పత్తి కన్నా ఇథనాల్ ఉత్పత్తి మిల్లులకు ఎక్కువ లాభసాటిగా ఉండటంతో పంచదార ఉత్పత్తి నుంచి వైదొలగేందుకు సిద్ధమవుతున్నారు. దేశం నుంచి పంచదార ఎగుమతులు తగ్గిన ఫలితంగా నష్టపోతున్నామని మిల్లు యజమానులు చెబుతున్నారు. అది వాస్తవం కాదు. 2019-20లో 1965 డాలర్ల విలువగల పంచదార ఎగుమతి చేయగా, 2020-21లో 2,790 డాలర్ల, 2021-22లో 4,600 డాలర్ల విలువ గల పంచదార ఎగుమతి జరిగింది. పంచదార ఎగుమతి పెరుగుతుందే కానీ తగ్గలేదు. బ్రెజిల్ తదితర దేశాల్లో రైతాంగానికి అనేక రాయితీలతో పాటు నాణ్యమైన విత్తనం అందటం వలన రికవరీ శాతం ఎక్కువగా వస్తున్నది. మన రైతాంగానికి మద్దతు ధర పెంచి నాణ్యమైన విత్తనం అందించి, సహాయక ప్యాకేజీలు ప్రకటించి, ఎగుమతి సుంకాన్ని తగ్గిస్తే అంతర్జాతీయ మార్కెట్లో భారతదేశం ఇతర దేశాలకు దీటుగా నిలబడగలుగుతుంది. చెరకు సేద్యం సంక్షోభానికి, రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వం చెప్పే కారణాలు తన బాధ్యత నుంచి తప్పించుకునే విధంగా ఉంది. సోలాపూర్ జిల్లాలో హైవే ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ సమక్షంలో మంత్రి నితిన్ గడ్కరీ చెరకు సంక్షోభం మనం సృష్టించింది కాదని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వల్ల ఏర్పడిందని, బ్రెజిల్ పంచదార రేటుచౌకవలన మన చెరకు రైతుల, కర్మాగారాల సంక్షోభానికి కారణమని, చెరకు సేద్యం పంచదార ఉత్పత్తికి కాకుండా ఇథనాల్ ఉత్పత్తికోసం చేయాలని, ఇథనాల్ ఉత్పత్తి కోసం 4,400 కోట్ల పథకం ప్రకటించామని చెప్పారు. దీన్ని గమనిస్తే పంచదార కాకుండా ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నదని, పంచదారను దిగుమతి చేసుకోనున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, టన్ను చెరకుకు మద్దతు ధర ఐదువేలు ప్రకటించాలని, నాణ్యమైన విత్తనం అందించాలని పంచదార కొనుగోలు బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని చెరకు రైతులు ఉద్యమించాలి. ●

# టర్కీ విపత్తుకు భారత్ భారీ సహాయం

కనుమ ఎల్లారెడ్డి

టర్కీలో మునుపెన్నడూ లేని ప్రకృతి విపత్తు సంభవించి వేలాది మంది నిరాశ్రయులయ్యారు. తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించి పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. తెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ విలయం చోటు చేసుకోవడంతో మరణాలు చెప్పశక్యం కావడం లేదు. క్షతగాత్రుల హాహాకారాలతో చూసే వారికి హృదయం ద్రవిస్తుంది. టర్కీలో కనీసం 130 భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు తెలిపారు. తుర్కియేలోని మలట్యా, ఉర్ఫా, ఒస్మానియో, దియర్‌బకీర్ ప్రాంతాల్లో భూకంప ప్రభావం అధికంగా ఉంది. శిథిలాలకింద ఉన్న వారి ఆచూకీ ఇంకా కనిపించడం లేదు. రెస్క్యూ టీం సభ్యులు అహర్నిశలు కష్టపడుతున్నారు. ప్రతి శిథిలం వెలికితీయాలంటే ఎంతో ప్రయాసపడుతున్నారు. అటువంటి శిథిలాల కిందనే కొన ఊపిరితో ఉన్నవాళ్లు ఉండటం గమనార్హం. శిథిలాలలో ఓ చిన్నారి కొనఊపిరితో ఉన్న చిత్రాలు చూస్తుంటే పాపం అనిపించక మానదు. ప్రస్తుతం టర్కీ పరిస్థితి చూసి దాదాపు 94 దేశాలు సహాయ కార్యక్రమంలో ఉన్నాయి. అందులో భారత్ ఒకటి. భారత్ ముందడుగు వేసి టర్కీ ప్రజలకు మనోధైర్యాన్ని కల్పిస్తోంది. ఓ తాత్కాలిక ఆస్పత్రి నిర్మించి క్షతగాత్రులకు సేవలు అందిస్తోంది. టర్కీలో పది ప్రావిన్సులలో పరిస్థితులు చాలా ఘోరంగా ఉన్నాయి. చలి ఒకపక్క, మంచు కురవడం ఒపక్క, విద్యుత్ లేక ఎందరో చీకటిలో మగ్గి ఉన్నారు. సహాయక చర్యలకు ఈ పరిస్థితులే ఆటంకం కలిగిస్తున్నాయి. ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా విమర్శలు తప్పడం లేదు. ఎర్డోగన్ ప్రభుత్వం సరైన విధంగా స్పందించడం లేదని అక్కడ ఆగ్రహం వ్యక్తమవుతోంది. భూకంపం వచ్చినప్పుడు కీలక సమయాలలో స్పందించాల్సిన అత్యవసర సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం



తోనే అనేక ప్రాణాలు పోయాయని టర్కీ వాసుల వాదన. దీనికి ఎర్డోగన్ స్పందించి సహాయక చర్యలలో భాగంగా సమయం ఆలస్యమైందని ఒప్పుకున్నారు. అయినా చాలా వేగంగా పనులు చేస్తున్నామని, ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమించి పౌరులకు సరైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, విశ్వంలోనే అతిపెద్ద సెర్చ్ రెస్క్యూ టర్కీలోనే ఉందని సహాయ చర్యలు వేగవంతం చేస్తాం అని ప్రకటించడం గమనార్హం. భూకంపం ద్వారా టర్కీ అంతా అస్తవ్యస్తంగా ఉంది. ఆయా ప్రాంతాలలో చీకటి అలుముకుంది. ఆ స్థితిలో భారత్ సహాయ సహకారాలు మరువలేనివని ఎర్డోగన్ చెప్పారు. భారత్ కూడా భూకంప బాధితులకు సకాలంలో వైద్యం అందిస్తూ ఎందరినో కాపాడిన పరిస్థితి. అక్కడ ఎక్కువ సహాయ సహకారాలు అందిస్తున్న దేశం భారతే. మిగతా దేశాలు అందిస్తున్నా, భారత్ కృషి అనన్య సామాన్యం. మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ శిథిలాల కింద లేవలేని పరిస్థితుల్లో రక్తమోడ్డుతున్న ఎందరికో ప్రాణంపోస్తోంది. హాహాకారాలతో కటిక చీకటిలో ఉన్న ప్రాంతాలలో భారత్ రెస్క్యూ బృందం చేస్తున్న కృషి అభినందనీయం. ఆహారపదార్థాలు కూడా భారత్ నుంచి పెద్ద ఎత్తున అందుతున్నాయి. దీనికి ఎర్డోగన్ భారత్‌ను ప్రశంసించడం గమనార్హం. ప్రకృతి విపత్తు అనేది ఎప్పుడు వస్తుందో చెప్పలేం. ఈసారి టర్కీలో వచ్చిన ఈ తీవ్ర భూకంపానికి కొన్నిబహుళ అంతస్తుల పేకమేడల్లా కూలిపోయాయి. ఆ మేడలలో వృద్ధులు ఉండొచ్చు. అనారోగ్యంతో ఉన్నవారు ఉండొచ్చు. గర్భిణీ స్త్రీలు ఉండొచ్చు. పసికందలు ఉండొచ్చు అని అనుకుంటేనే హృదయం ద్రవిస్తుంది. అందుకే భారత్ రెస్క్యూ బృందాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తే శకలాలలో చిక్కుకున్న వారిని కాపాడటం మనధర్మం అని చెప్పడం మన దేశానికి గర్వకారణం. విశ్వంలో ఏ దేశమైన ప్రకృతి విపత్తులు కానీ, ఆకలి చావులలో కానీ, విపత్కర పరిస్థితులలో ఉంటే ముందుగా స్పందించేది భారతే. అందుకే భారత్‌ను రెండవ ఐక్యరాజ్యసమితి అని అంటారు. ప్రస్తుతం టర్కీకి భారత్ భారీ సహాయం అందిస్తోంది. ●

# బాల్య వివాహాల నిర్మూలనకు చదువే ఆయుధం

పసుపులేటి వెంకటేశ్వరరావు

బాల్య వివాహాలు అనే సాంఘిక దురాచారం మన సమాజంలో చాలా కాలంగా ఉంది. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత కూడా ఈ జాడ్యాన్ని తొలగించడానికి నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఈ దుర్మార్గం నేటికీ మన సమాజంలో నిరాటంకంగా కొనసాగుతోంది. దీని పూర్తి నిర్మూలన కోసం, పిల్లలను, ముఖ్యంగా బాలికలను విద్యావంతులను చేయడం, వారి నైపుణ్యాలను పెంపొందించడం ఎంతైనా అవసరం. బాల్యవివాహాల దుర్మార్గాన్ని విద్య ద్వారా మాత్రమే నిర్మూలించవచ్చు. బాల్య వివాహాల కారణంగా శారీరక, మానసిక సమస్యలు తలెత్తి కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కాబట్టి విద్య ద్వారా మాత్రమే బాలికలను రక్షించి బాల్య వివాహాలను అడ్డుకోవచ్చు. ప్రభుత్వం విద్యాహక్కు చట్టం కింద బాల్య వివాహాల నిర్మూలనకు 18 ఏళ్ల వరకు నిర్బంధ విద్య అవసరం. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు 14 ఏళ్లు రాగానే బాల్య వివాహాలు చేయడంతో చదువుకోలేకపోతున్నారు. తాజాగా బాల్య వివాహాలపై అసోం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్న తర్వాత ఈ అంశం మరోసారి వెలుగులోకి వచ్చింది. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం చట్టపరమైన కార్యాచరణ చేపట్టం అభినందించాల్సిన విషయం. దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ, కేంద్రపాలిత ప్రాంతంలోనూ బాల్యవివాహాలు పెరిగిపోతున్నాయి. బాల్యవివాహాల వంటి సామాజిక దురాచారాన్ని తొలగించేందుకు విద్య అత్యంత ప్రభావవంతమైన ఆయుధం. ఈ సాంఘిక దురాచారాన్ని అంతం చేయడానికి దేశం మొత్తంలో 18 ఏళ్ల వరకు విద్యను ఉచితంగా, నిర్బంధంగా చేయడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చు. సామాజిక అసమానతలు, సంప్రదాయాలు, ఇంట్లో మహిళల నిర్ణయాత్మక పాత్ర లేకపోవడం కూడా ఈ దురాచారానికి కారణంగా భావించవచ్చు. మహానగరాలు మినహా చాలా చోట్ల మహిళల పాత్ర ఇంటి సంరక్షణకే పరిమితమైంది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే తాజా గణాంకాలు కూడా దీనిని ధృవీకరించాయి. దీనిప్రకారం దేశంలో 20 నుంచి24 ఏళ్ల మధ్య వయసున్న మహిళల్లో 23.3 శాతం మంది బాల్య వివాహాలు చేసుకున్నవారే. అసోంలో ఈ శాతం 31.8గా ఉంది. బాల్య వివాహాల వంటి భయంకరమైన సమస్య తీవ్రతను ఈ గణాంకాలు తెలియచేస్తున్నాయి. నేటికీ మన సమాజంలో అబ్బాయిలతో పోలిస్తే ఆడపిల్లల చదువు, ఆరోగ్యంపై తక్కువ శ్రద్ధ చూపుతున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పిల్లలకు విద్యనందించడం ప్రాథమిక హక్కు అని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం పిల్లలకు 18 సంవత్సరాల వయస్సు వరకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని నిర్ధారించాలి. దీనితో పాటు, అటువంటి పరిపాలనా వ్యవస్థను కూడా ఏర్పాటు కావాలి.



పిల్లల నైపుణ్యాలు పెంపొందించుకోవడం వల్ల సులువుగా ఉపాధి పొందవచ్చు. తద్వారా దేశంలోని శ్రామికశక్తిని కూడా పెంచడమే కాకుండా, దేశ ఆర్థికపురోగతి వేగవంతం అవుతుంది. విద్య అనేది పిల్లలను శక్తివంతం చేసేసాధనం, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చ డానికి తోడ్పడుతుంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలో అత్యధికంగా బాల్యవివాహాలు జరుగుతున్నాయి. తక్కువగా చదువుకోవడం, అసలు విద్యలేకపోవడం వల్ల వారు చిన్న వయసులోనే గర్భవతులై పిల్లలకు తల్లులవుతున్నారు. 18 ఏళ్ల వరకు ఉచిత నిర్బంధ విద్య అందిస్తే బాల్య వివాహాల బారి నుంచి బయటపడతారు. బాల్య వివాహాలు పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. బాల్య వివాహాల నిర్మూలన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో కూడా సహాయపడుతుంది. బాల్యవివాహాల వంటి సాంఘిక దురాచారాన్ని రూపుమాపేందుకు అనేక స్థాయిల్లో కలిసికట్టుగా చర్యలు చేపట్టాలి. జాతీయ నివేదిక ప్రకారం బాల్య వివాహాల రేటు నిరక్షరాస్యులలో 30.8 శాతం, ప్రాథమిక విద్యను పూర్తి చేసిన వారిలో 21.9 శాతం, అయితే సెకండరీ విద్యను పూర్తి చేసిన వారిలో 10.2 శాతం బాల్య వివాహాలు జరుగుతున్నాయి. విద్యావంతుల సంఖ్య 2.4 శాతం మాత్రమే ఉంది. గతేడాది అక్టోబర్ 16న నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి 'బాల్య వివాహరహిత భారత్' ఉద్యమాన్ని ప్రారంభించారు. దేశంలోని దాదాపు 500 జిల్లాల్లో 75వేల మందికిపైగా మహిళలు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు. మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం వల్ల మహిళలు బాల్యవివాహాల వల్ల ఎంతగా బాధపడుతున్నారో, పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలు దాని పర్యవసానాలను ఎంతగా భరించాలో చూపించారు. దేశవ్యాప్తంగా రెండు కోట్ల మందికిపైగా ప్రజలు ఈ ఉద్యమంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం కలిగి ఉన్నారు. భారత ప్రభుత్వం విద్యాహక్కు కింద 14ఏళ్ల వరకు పిల్లలకు ఉచితంగా విద్యను అందించింది. కానీ ఆ తర్వాత పేద కుటుంబాల పిల్లలు, ముఖ్యంగా కుమార్తెలు పైచదువులు కొనసాగించలేకపోతున్నారు. ఆడపిల్లలకు 14ఏళ్లు నిండిన తర్వాత పేద కుటుంబానికి భారంగా పరిగణిస్తున్నారు. ఫలితంగా ఆడపిల్లకు పెళ్లి అయిన తర్వాత 18ఏళ్ల వరకు బాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాప్రతినిధులు సైతం ముఖ్యంగా బాలికలు, వారి విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా చూసుకోవాలి. వారికి నాణ్యమైన విద్య అందించాలి. అలాగే పాఠశాలలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా పాఠశాలల్లో మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలి. బాలికలకు సంబంధించిన ఆరోగ్యసదుపాయాలకు సరైన ఏర్పాట్లు చేయాలి. బాల్య వివాహాల వంటి దురాచారాన్ని రూపుమాపేందుకు సామాజిక సంస్థలు కూడా ప్రభుత్వాలో కలిసి పనిచేయాలి. విద్యావంతులైన, ఆరోగ్యకరమైన బాలికలు మాత్రమే దేశాన్ని ప్రగతి పథంలో నడిపించగలుగుతారు. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. బాలికల చదువులకు అందరూ సహకరించాలి. ●

# బాల్య వివాహాల కేసుల్లో పోక్సో ఎందుకు?

## గువాహటి హైకోర్టు ప్రశ్న



**గువాహటి, ఫిబ్రవరి 15:** బాల్య వివాహాలను అరికట్టేందుకు ఇటీవల అస్సాం ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. చట్ట వ్యతిరేకంగా మైనర్లను పెళ్లాడిన వారిపై కొరడా ఝుళిపించిన ప్రభుత్వం, 3వేల మందికిపైగా అరెస్టు చేసింది. అయితే ఈ అరెస్టుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన గువాహటి హైకోర్టు ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించింది. బాల్య వివాహాలు చేసుకున్న వారిపై పోక్సో చట్టం కింద అభియోగాలు మోపడాన్ని న్యాయస్తానం తప్పుబట్టింది. అస్సాం బాల్య వివాహాలు, మాతా శిశు మరణాలను తగ్గించేందుకు 14 నుంచి 18 యేళ్లలోపు బాలికలను వివాహం చేసుకున్న వారిని బాల్య వివాహాల నిరోధక చట్టం కింద, 14 యేళ్లలోపు వారిని పెళ్లి చేసుకుంటే పోక్సో చట్టం కింద అరెస్టు చేయాలని కొద్ది రోజుల క్రితం అస్సాం కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ఇటీవల 3వేల మందిని అరెస్టు చేసి వారిని తాత్కాలిక జైళ్లలో నిర్బంధించింది. అయితే దీనిపై రాష్ట్రంలో ఆందోళనలు మొదల య్యాయి. తమ కుటుంబానికి ఆధారమైన వారిని జైళ్లలో పెట్టడంపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు బాల్య వివాహాలకు సంబంధించిన కేసుల్లో పోక్సో చట్టాన్ని అమలు చేయడం చట్టబద్ధమేనా అని నిపుణుల నుంచి ప్రశ్నలు తలెత్తాయి. ఈ క్రమంలోనే ఈ అరెస్టుల వ్యవహారం గువాహటి హైకోర్టుకు చేరగా, దానిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది. ఏ చట్టం పడితే ఆ చట్టం కింద కేసులు నమోదు చేస్తారా? ఇక్క పోక్సో చట్టం కింద అభియోగాలు మోపాల్సిన అవసరమేముంది? ఈ చట్టాన్ని అమలు చేయడం వెనుక అర్థం ఏమిటీ? న్యాయమూర్తులు ఏమీ చూడరు అనుకుంటున్నారా? ఇక్కడ మేం ఎవరినీ ఊరికే నిర్దోషులుగా ప్రకటించట్లేదు. ఈ కేసుల్లో దర్యాప్తు చేయకుండా మిమ్మల్ని ఎవరూ అడ్డుకోవట్లేదు. బాల్యవివాహాల కేసుల్లో అత్యాచార ఆరోపణలు ఏమైనా ఉన్నాయా? మరి ఎందుకు పోక్సోను తీసుకొచ్చారు అని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక బాల్య వివాహాలకు పాల్పడిన వారిని అరెస్టు చేసిన కేసుల్లో నిందితులకు కస్టడీ కోరడంపైనా న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇవి కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరమున్న కేసులు కాదని మా అభిప్రాయం. ముందు చట్టప్రకారం దర్యాప్తు చేపట్టండి. ఎవరైనా నేరానికి పాల్పడ్డారని తేలితే అప్పుడు ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన కస్టడీ అడగండి. అంతేగానీ ఓ వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని గందరగోలంలో పడేయకూడదు. వారికి పిల్లలు, కుటుంబం, పెద్దవాళ్ల బాధ్యత లుంటాయి. కచ్చితంగా బాల్య వివాహాలు అనేది చాలా చెత్త ఆలోచనే. అయితే ఇక్కడ ఇంతమందిని అరెస్టు చేసి జైళ్లో పెట్టడం అనే అంశంపైనే మేవ విచారిస్తున్నాం అని కోర్టు వ్యాఖ్యానించింది.

# ఐదేళ్లలో రెండులక్షల కొత్త సహకార సొసైటీలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** సహకార రంగాన్ని మరింత పటిష్టంచేయడంకోసం కేంద్ర కేబినెట్ బుధవారం దేశంలో కొత్త ప్రాథమిక వ్యవసాయ సొసైటీలతోపాటు డైయిరీ, మత్స్యశాఖ సహకార సొసైటీలను ఏర్పాటుచేసేందుకు ఆమోదం తెలిపింది. ఇప్పటివరకూ కవర్‌చేయని పంచాయితీల్లో వీటిని ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా రెండులక్షల ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలతోపాటు మత్స్యకార సహకార సొసైటీలను వచ్చే ఐదేళ్లలోనే ఏర్పాటుచేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ప్రస్తుతం సొసైటీల్లో 25 విభిన్నరకాల సేవలు అందుతున్నాయి. ఇపుడు డైరీ, మత్స్యశాఖలను కూడా సహకార సొసైటీలకు అనుసంధానంచేసారు. ప్రస్తుతం దేశంలో 63వేలకుపైగా సొసైటీలు కొనసాగుతున్నాయి. మిగిలినవి నిస్తేజంగానే ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. క్షేత్రస్థాయికి సహకార సొసైటీలను తీసుకెళ్లాలని నిర్ణయించిన కేంద్రం ఇప్పటివరకూ సొసైటీలు లేని గ్రామాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుగా వాటిలోనే ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ప్రతిగ్రామంలోను పిఎసిఎస్‌తోపాటు డైరీ సొసైటీలు ఉంటాయి. అలాగే ప్రతి కోస్తా పంచాయితీలోను మత్స్యకార సహకార సొసైటీలు ఉండాలని కేంద్రం మార్గదర్శకాలు జారీచేయాలనినిర్ణయించింది. అలాగే గ్రామస్థాయాలో పెద్ద నీటిసంఘాలున్న ప్రాంతాల్లోను ఈ సహకారసొసైటీలు ఉండాలని నిర్ణయించింది. ప్రాథమికంగా రెండులక్షలవరకూ బహుళప్రయోజన పిఎసిఎస్‌లు ఏర్పాటుచేయాలని ఐదేళ్లలోనే ఈ లక్ష్యం పూర్తిచేయాలని నిర్ణయించినట్లు కేబినెట్‌సమావేశాల తర్వాత సమాచార మంత్రి అనురాగ్‌ఠాకూర్ వెల్లడించారు. ఇందుకోసం సొసైటీలకు అవసరమైన మౌలిక వనరులన్నింటినీ సమకూర్చేందుకు నిర్ణయించింది. గత ఏడాది జూన్‌లోనే ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ వ్యవసాయ సహకారసొసైటీలను మరింతగా పటిష్టంచేయాలనినిర్ణయించింది. వాటి లావాదేవీల్లో పారదర్శకత, మరింత అంకితభావం వెల్లడించేలా నిర్ణయించింది. ఇందులోభాగంగానే ముందు అన్ని సొసైటీల్లోను కంప్యూటరీకరణపూర్తిచేయాలనినిర్ణయించింది. అలాగే ఈ సొసైటీలు మరింతగా ఇతర వాణిజ్యలావాదేవీలునిర్వహించి రైతులకు మరింతగా సేవలందించేందుకునిర్ణయించారు. ఇప్పటివరకూ 63 సొసైటీలను కంప్యూటరీకరించారు. ఇందుకోసం 2516 కోట్లరూపాయలు బడ్జెట్‌లోకేటాయింపులు జరిపితే ఈ మొత్తంలోకేంద్రం వాటా 1528 కోట్లుగా ఉంది. అంతేకాకుండా సరిహద్దు గ్రామాల్లో అభివృద్ధికిగాను కేంద్ర ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో పూర్తిస్థాయి అభివృద్ధికి 4800 కోట్లు కేటాయించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలితప్రాంతాలు ఉత్తరాది సరిహద్దుల్లో ఉన్నాయి.

ఈ పథకం ద్వారా స్థానిక ప్రజలను వారి సొంత ప్రాంతాల్లోనే ఉండేందుకు ప్రోత్సహిస్తుంది. సరిహద్దుప్రాంతాల్లో వలసలను కట్టడిచేసి వారిగ్రామాలను అభివృద్ధిచేయడంద్వారా సరిహద్దుల్లో మరింతభద్రతను పెంచేందుకు దోహదంచేసేందుకు కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. యువత, మహిళల్లో సాధికారత, నైపుణ్యాభివృద్ధితో వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడం వంటివి ఉన్నాయి.

**వ్యవసాయం, డైరీ, మత్స్యశాఖల్లో ఏర్పాటు**

**సరిహద్దుల్లో వైబ్రంట్ విలేజెస్ పథకానికి రూ.4800 కోట్లు**

**కేంద్ర కేబినెట్ ఆమోదం**

## అధ్యక్ష ఎన్నికలకు పోటీలో ఉన్నా

## దక్షిణకరోలినా మాజీ గవర్నర్ నిక్కీహేలి

**వాషింగ్టన్,ఫిబ్రవరి 15:** భారత సంతతికి చెందిన నిక్కీహేలీ తాను 2024లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయనున్నట్లు బుధవారం అధికారికంగాప్ర పకటించింది. రిపబ్లికన్ నాయకురాలిగా ఉన్న నిక్కీ హేలి సౌత్‌కరోలినా మాజీ గవర్నర్‌కూడా. ఐక్య రాజ్యసమితిలో భారత రాయభారిగా పనిచేసింది. 2024 రిపబ్లికన్ నామినేసన్‌కోసం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు మొదటి ప్రధాన పోటీదారుగా మారింది. 2024లో వైట్‌హౌస్‌కి తన మాజీ బాస్‌ను సవాలు చేయనని ఆమె రెండేళ్లక్రితమే చెప్పింది.



రెండేళ్లక్రితం ఆమె తాను ట్రంప్‌కు పోటీకాదన్నారు. కానీ ఇపుడు ఆమె మనసు మార్చుకున్నారు. హేలీ తన తదుపరి ప్రణాళికల విడియోను విడుదల చేసింది. నిక్కీహేలీ, నేనే నిక్కీ హేలీ నేనే అధ్యక్షరేసులో ఉన్నాను అని ఆవిడియోల ఆమె పేర్కొన్నారు. భారతీయ సంతతికి చెందిన అమెరికన్ రిపబ్లికన్‌పార్టీ నాయకురాలు నిక్కీ హేలీ జోబైడెన్‌పై వచ్చే ఎన్నికల్లో పోటీచేస్తానని గతనెలలోనే చెప్పారు. ఇది కొత్తతరానికి సమయమని, కొత్త నాయకత్వానికి సమయమని అన్నారు. మనదేశాన్ని తిరిగి తీసుకునే సమయం అంటూ చెప్పుకొచ్చారు. అమెరికా పోరాటానికి సిద్ధంగా ఉందని తెలిపారు.జోబైడెన్ రెండోసారి పదవికి అర్హులు కాదని రిపబ్లికన్‌పార్టీ నాయకురాలు నిక్కీహేలీ అన్నారు. నాయకత్వం వహించి ఎన్నికల్లో గెలుపొందే రిపబ్లికన్లను మళ్లీప్రభుత్వంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. 2024 నవంబరు ఐదున అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. భారత్‌లోని పంజాబ్‌రాష్ట్రంతో నిక్కీ హేలికి సంబంధా లున్నాయి. పుట్టినపుడు ఆమెపేరు నిమ్రత నిక్కీ రాంధవా, ఆమె దక్షిణ కొరోలినాలోని భారతీయ పంజాబీ సిక్కు తల్లితండ్రులకు జన్మించింది. ఆమె తండ్రి అజిత్‌సింగ్ రాంధవా, తల్లి రాజ్‌కౌర్ రాంధవా. వాళ్లు అమృత్‌సర్ నుంచి అమెరికాకు వసలవచ్చారు. ఆమె తండ్రి గతంలో పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోప్రొఫెసర్ తల్లి ఢిల్లీ విశ్వ విద్యాలయం నుంచి న్యాయ పట్టాపొందారు.



## దేశీయ కొనుగోళ్లకు 75శాతం

## రక్షణరంగ బడ్జెట్

## ఏరో ఇండియాలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

**బెంగళూరు, ఫిబ్రవరి 15:** దేశ రక్షణరంగాన్ని మరింత బలోపేతంచేసేందుకుగాను సాయుధ దళాలను మరింతశక్తివంతంచేసేందుకు బడ్జెట్‌కేటాయింపుల్లో 75శాతం దేశీయ పరిశ్రమలనుంచే కొనుగోళ్లుచేయాలనినిర్ణయించినట్లు రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. గత ఏడాది 68శాతం దేశీయ కొనుగోళ్లకు కేటాయిస్తే ఈసారి రక్షణరంగ కేటాయింపుల్లో 75శాతానికి పెంచినట్లు తెలిపారు. దీన్నిబట్టిచూస్తే భారతీయ సంస్థలు, లేదా భారత సంస్థలతో జాయింట్ వెంచర్‌తో భారత్‌లోనే ఉన్న సంస్థలనుంచి కొనుగోళ్లుచేసేందుకు వీలు కలుగుతుందన్నారు. 75శాతం అంటే సుమారు లక్షకోట్ల రూపాయల విలువైన కొనుగోళ్లు దేశీయ సంస్థలనుంచే జరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ద్వైవార్షిక ఏవియేషన్‌ప్రదర్శన ఏరో ఇండియా సందర్భంగా బెంగళూరులో రక్షణమంత్రి పాల్గొని రక్షణరంగ వివరాలను చెప్పారు. ఈ ఏడాది రక్షణరంగ బడ్జెట్ 5.93 లక్షలకోట్లుగా ఉంది. గత ఏడాది 5.25 లోలకంటే 12.95శాతం అదనంగా కేటాయింపులు ఉన్నాయన్నారు. పింఛన్లు 1.38 లక్షలకోట్లుగా ఉన్నాయి. ఇక వేతనాలు కూడా 1.54 లక్షలకోట్లు వ్యయం అవుతున్నదని చెప్పారు. సాయుధ దళాల ఆధునీకరణకు సంబంధించి పదివేలకోట్లుపెరిగిందని, 1.62 లక్షలకోట్లుగా ఉందని అదే గత ఏడాది 1.52 లక్షలకోట్లుమాత్రమేనని రాజ్‌నాథ్ తెలిపారు. రక్షణరంగ మూలబడ్జెట్‌లో 75శాతం భారతీయ కంపెనీలకే కేటాయించారని, త్రివిధ దళాల్లో ఈ విధానం అమలవుతుందని ఆయన అన్నారు. వీటికితోడు ఆధునీకరణ ప్రణాళిక కూడా నిరంతరం కొనసాగుతుందన్నారు. దేశీయ కొనుగోళ్లవల్ల దిగుమతులపైనే ఆధారపడటం తగ్గుతుందన్నారు. అలాగే దేశ భద్రతా వ్యవస్థను మరింత పటిష్టంచేసినట్లవుతుందని, రక్షణరంగంలో స్వయం సమృద్ధిని సాధించగలమని చెప్పారు. ఏరో ఇండియాలో మొత్తం 266 భాగస్వామ్య ఒప్పందాలు, 201 ఒడంబడికలు జరిగాయి. 53 భారీ ప్రకటనలు కూడాజరిగాయి. తొమ్మిది ఉత్పత్తులను ప్రారంభించారు.

## న్యూజిలాండ్‌లో భారీ భూకంపం

**వెల్లింగ్టన్, ఫిబ్రవరి 15:** న్యూజిలాండ్‌లో బుధవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై తీవ్రత 6.1గా నమోదైంది. పరాపరౌముకు వాయువ్యంగా 50 కిలోమీటర్ల దూరంలో 76 కిలోమీటర్ల లోతులో భూపంక కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భూకంపం తర్వాత 15 నిమిషాల్లోనే 31 వేల మంది తాము ఉన్న చోట్ల భూమి కంపించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 30 సెకన్ల పాటు భూప్రకంపనలు వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే భూకంపం కారణంగా ఏమైనా ఆస్తి నష్టం, ప్రాణనష్టం సంభవించిందా అనే విషయాలపై స్పష్టత లేదు.
దీనిపై ఇంకా ఎలాంటి సమాచారం లేదని అధికారులు చెప్పారు. న్యూజిలాండ్‌లో ఇప్పటిఏక సైక్లోన్ గేబ్రిల్లే విధ్వంసం సృష్టిస్తోంది. దేశంలో పలుచోట్ల భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించాయి. వివిధ ప్రమాదాల్లో నలుగురు చనిపోయారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 10,500 మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో భూకంపం రూపంలో మరో ఉపద్రవం రావడం న్యూజిలాండ్‌ను కలవరపాటుకు గురిచేస్తోంది.

## వాదనలు వినకుండానే జరిమానాలా?

## సుప్రీం సూటిప్రశ్నలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రెండో పక్షం వాదనలు వినకుండా జరిమానాలు విధించడం సహజన్యాయం మూల సూత్రానికి విరుద్ధమని సుప్రీంకోర్టు జాతీయ హరిత ట్రిబ్యునల్ వైఖరిని తప్పుబట్టింది. ఓ కేసులో తమ వాదన వినకుండానే ఎన్‌జిటి భారీ జరిమానాను విధించిందన్న పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సి.టి.రవికుమార్‌ల ధర్మాసనంపై వ్యాఖ్యలు చేసింది. ఈ ట్రిబ్యునళ్లు ఎలా పనిచేస్తున్నాయో చూడండి. కేవలం కమిటీ నివేదికల ఆధారంగా ఉత్తర్వులు జారీ చేసేస్తున్నాయికనీసం పార్టీలకు నోటీసులు కూడా ఇవ్వడంలేదు. ఇది సహజన్యాయ సూత్రాలకు పూర్తి విరుద్ధం అని పేర్కొంది. ఈ కేసులో బాధిత పక్షం తరపున కోర్టుకు వచ్చిన సీనియర్ న్యాయవాది రంజిత్‌కుమార్ వెలిబుచ్చిన అభ్యంతరాలను ధర్మాసనం నమోదు చేసింది. ఇటువంటి పలు ఉదంతాలు సుప్రీంకోర్టు ముందుకు వస్తున్నట్లు తెలిపింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులకు పౌరులు నిబద్ధులై ఉండేలా సమగ్ర చట్టాలను లేదా నిబంధనల రూపకల్పనను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌కు సంబంధించి సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని కొన్ని రాష్ట్రాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో వాదనలు ముగించేలా చూడటానికి చాలా కష్టపడాల్సి వస్తోందని జస్టిస్ ఎస్.కె.కౌల్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం పేర్కొంది. కేసు విచారణ తేదీకి ఒక్కరోజు ముందు అఫిడవిట్లు దాఖలు చేస్తున్నారని ఆక్షేపించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థాన కార్యాలయం అందచేసిన వివరాలను ప్రస్తావించింది. తదుపరి విచారణను మార్చి 28వ తేదీకి వాయిదా వేసింది. సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని రాష్ట్రాలకు చెందిన సంబంధితశాఖ కార్యదర్శులు వర్చువల్ విధానంలో తదుపరి విచారణ రోజు కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని రాష్ట్రాలకు గత ఏడాడి నవంబరులో విచారణ సందర్భంగా చివరిసారిగా అవకాశం కల్పిస్తూ నాలుగు వారాల గడువిచ్చింది. ఆ వ్యవధిలోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోతే రూ.25 వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించింది. అంతకు నాలుగు నెలల ముందు కూడా ఎనిమిది వారాల పాటు సమయమిచ్చింది.

## రాష్ట్రాలు అంగీకరిస్తే జీఎస్టీపరిధిలోకి పెట్రోలు, డీజిల్

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రాష్ట్రాలు అంగీకరిస్తే పెట్రోలు డీజిల్ గ్యాస్ ఉత్పత్తులను వస్తుసేవలపన్ను అంటే జీఎస్టీపరిధిలోకి చేరుస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. కేంద్రం జీఎస్టీపరిధిలోకి తెచ్చేందుక సిద్ధమేనని అయితే అందుకు రాష్ట్రాలు విధిగా అంగీకరించాల్సి ఉంటుందని, రాష్ట్రాలు అంగీకరించినవెంటనే పెట్రోలియం ఉత్పత్తులను జిఎస్‌టిపరిధిలోకి తీసుకొస్తామన్నారు. బడ్జెట్‌ప్రవేశపెట్టిన తర్వాత పారిశ్రామిక సమాఖ్య పిహెచ్‌డిసిసిఐ సభ్యులతో మంత్రి సమావేశం అయ్యారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఆర్థిక ఏకీకరణచేసేందుకు అనుగుణంగానే పనిచేస్తోందన్నారు. గత మూడునాలుగేళ్లుగా నిరంతరం ప్రభుత్వ మూలధన వ్యయానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మేం దానిని బడ్జెట్‌లోనూ స్పష్టంగా చెప్పామని మూలధన వ్యయం పెంచడం అనేది ఈ బడ్జెట్ నిజమైన దృష్టిగా చెప్పవచ్చున్నారు. ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులనుప్రోత్సహించేందుకు ఆర్థికశాఖ యాంకర్ పాత్రలో ఉందన్నారు. అందుకువీలుగానే ప్రభుత్వ వ్యయం పెంచి వేగంగా కొనసాగాలని కోరుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో 1.3 లక్షలకోట్లను కేటాయించామని, విద్యుత్‌రంగంతోపాటు వివిధ రంగాల్లో సంస్కరణలు చేపట్టాలని, ఒకేదేశం ఒకే రేషన్‌కార్డు అమలుచేయాల్సి ఉందన్నారు. ఇక పెట్రోలియం డీజిల్‌లను జీఎస్టీపరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని నాలుగు నెలలక్రితమే పెట్రోలియం శాఖ మంత్రి హార్‌దీప్ సింగ్‌పూరీ అన్నారు. అయితే అందుకు రాష్ట్రప్రభుత్వాలు అంగీకారం తెలపాలని లేకుంటే వీలుకాదన్నారు. రాష్ట్రాలు అందుకు అంగీకరిస్తాయని అనుకోవడంలేదన్నారు. రాష్ట్రాలు ప్రధానంగా లిక్కర్, పెట్రోలియంను ఆదాయ వనరులుగా చూస్తున్నందున వాటిని వదులుకునేందుకు సిద్ధంగా ఉండవని ఆయన అన్నారు. పెట్రోలు,డీజిల్, గ్యాస్ వంటి ఇంధనాలను వస్తుసేవలపన్నుపరిధిలోనికి తీసుకురావాలంటే రాష్ట్రాలు అంగీకరించాల్సి ఉంటుంది. ఒకవేళ రాష్ట్రప్రభుత్వాలు అందుకు అంగీకరిస్తే పెట్రోలు డీజిల్‌ను జిఎస్టఇ పరిధిలోకి తెస్తామని గతంలో పెట్రోలియం శాఖమంత్రి హార్‌దీప్‌సింగ్ పూరీ పేర్కొనగా తాజాగా ఆర్థికమ oత్రి నిర్మలా సీతారమన్‌సైతం ప్రకటించారు.

## 67.99 కోట్లకుపెరిగిన ప్రపంచదేశాల వైరస్‌కేసులు

## 67.84 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 15:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న దేశాల్లో అయితే ఈ కొత్తకేసుల పెరుగుదల మరింతగా ఆందోళన కలిగిస్తోంది. బుధవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.79కోట్లమందికికరోనాసోకి వారిలో 67.84 లక్షలమంది చనిపోయారు. మరో 40,917 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.12 లక్షలమంది చనిపోయారు. మరో 6456 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.24 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.40 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.05 లక్షలమందిచనిపోయారు. మరో 7999 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.92కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.37 కోట్లకుపైగా నమోదయ్యాయి. వారిలో 15.33 లక్షలమందిచనిపోయారు. మరో 15,628 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.82 కోట్లకుపైగా ఉంటే మరో 1.39 కోట్లకుపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లకుపైగా కేసులునమోదయి 13.48 లక్షలమరణాలు సంభవించాయి. మరో 10,215 కేసుల్లో ఆందోళనకరపరిస్థితులున్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖల నివేదికలు చెపుతున్నాయి. రికవరీలు 6.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,884 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకుపైగా కేసులుంటే 2,58,559 మంది చనిపో యారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా 4,60,143 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం కరోనా కేసులు 1.39 కోట్లకుపైగా ఉంటే 25,748 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,18,711 మంది పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు తేలింది.



## సిబిఎస్ఇ పరీక్షల్లో చాట్‌జిపిటి బ్యాన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** చాట్‌జిపిటి ఇప్పుడు టెక్నాలజీ ప్రపంచంలో పెద్ద సంచలనం సృష్టిస్తోంది. దీంతో సిబిఎస్ఇ అప్రమత్తమైంది. బోర్డు నిర్వహించే పరీక్షల్లో చాట్‌జిపిటి వాడడం నిషేధమని ప్రకటించింది చాట్‌జిపిటి అనేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాఫ్ట్‌వేర్ టూల్. వెబ్ బ్రౌజర్‌కు అనుసంధానంగా పనిచేస్తుంది. గూగుల్ క్రోమ్, ఫైర్ ఫాక్స్ బ్రౌజర్లపైనా పనిచేస్తుంది. కనుక కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లలో బ్రౌజర్లపై దీని సేవలు పొందవచ్చు. మనకు ఏదైనా సమాచారం కావాలంటే గూగుల్‌లో సెర్చ్ చేస్తుంటాం. మనం అడిగిన విషయానికి సంబంధించి క్లుప్తంగా కొంత సమాచారంతో పాటు, సంబంధిత యుఆర్‌ఎల్ పేజీలు కనిపిస్తాయి. కానీ, చాట్‌జిపిటి అలా కుప్పలు, తెప్పలుగా పేజీలు మన ముందు పడేయదు. నెట్‌లో సమాచారాన్ని వెంటనే లాగేసి, చక్కగా, స్పష్టంగా ఒక డిటైల్డ్ నోట్ మాదిరిగా మనకు అందిస్తుంది. అందుకే ఇప్పుడు దీని పట్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద క్రేజీ ఏర్పడింది. చాట్‌జిపిటిని ఏది అడిగినా కాదనకుండా చెప్పేస్తుంది. చాలా సంక్లిష్టమైన మ్యాథ్స్‌ను కూడా సులభతరం చేస్తుంది. కనుక పరీక్షల సమయంలో ప్రశ్న వేస్తే, సమాధానాన్ని కళ్లముందు ఉంచుతుంది. దాన్ని చూసుకుంటూ విద్యార్థి సులభంగా పరీక్ష రాసేయవచ్చు. ఈ ప్రమాదాన్ని గుర్తించి సిబిఎస్ఇ ఈ నిర్ణయం తీసుకుంది. సిబిఎస్ఇ 10, 12 తరగతుల పరీక్షలు బుధవారం నుంచే మొదలయ్యాయి. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌జిపిటి 10, 12 బోర్డ్ పరీక్షల సమయంలో వినియోగించడం నిషేధించడమైనది" అని సిబిఎస్ఇ అధికారులు విద్యార్థులకు సమాచారం ఇచ్చారు. మొబైల్, చాట్‌జిపిటిఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాల్లోకి అనుమతించేది లేదని స్పష్టంచేశారు.

# అజమ్‌ఖాన్ తనయుడిపై అనర్హత వేటు

# 2008నాటి కేసులో రెండేళ్ల జైలు ఫలితం

**లక్నో, ఫిబ్రవరి 15:** సమాజ్‌వాదిపార్టీ నాయకుడు అబ్దుల్లా ఆజమ్‌ఖాన్‌పై అసెంబ్లీలో అనర్హత వేటుపడింది. ఎస్‌పి వృద్ధనేత ఆజమ్‌ఖాన్ తనయుడు అయిన అబ్దుల్లా ఆజమ్‌ఖాన్ 15 ఏళ్ల కేసులో శిక్షపడటంతో ఆతడు ఎమ్మెల్యేగా కొనసాగేందుకు అర్హుడు కాదనినిర్ణయించారు. ఉత్తరప్రదేశ్‌లోని సువార్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆజమ్‌ఖాన్ తనయుడిపై వరుసగా రెండోసారి అనర్హత వేటుపడింది. ఈ సంఘటన ఇపుడు అఃలేష్ యాదవ్ సమాజ్‌వాదిపార్టీకి కొంత చిక్కులు తెచ్చిపెడుతుందని పరిశీలకుల అంచనా. మొరాదాబాద్‌లోని కోర్టు సోమవారం అబ్దుల్లా ఆజమ్‌ఖాన్ ఆతడి తండ్రి అజమ్‌ఖాన్‌కు రెండేళ్లపాటు జైలుశిక్షను విధించింది. 2008 నాటి ఈకేసులో కోర్టు తీర్పును వెలువరించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగిని విధులు నిర్వహించకుండా అడ్డుకున్నారని, ఇతర అభియోగాలపై ఈకేసు విచారణచేసారు. 2008 జనవరి 29వ తేదీ రాష్ట్ర హైవేపై నిరసన ప్రదర్శన చేస్తున్న సందర్భంగా వారిని అడ్డుకున్నందుకుగాను విధినిర్వహణలో తీవ్రంగా ప్రతిఘటించారని కోర్టులో పిటిషన్ దాఖలయింది. 2007 డిసెంబరు 31వ తేదీ రామ్‌పూర్‌లో సిఆర్‌పిఎఫ్‌స్థావరంపై దాడిజరిగిందన్న ఫిర్యాదులపై తనిఖీలుచేపడుతున్న పోలీసులను తండ్రి తనయులిద్దరూ అడ్డుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. ప్రజాప్రాతినిధ్య చట్టంపరిధిలో ఏ ప్రజాప్రతినిధి అయినా రెండేళ్లు అంతకుమించి జైలుశిక్ష పడి ఉంటే ఈ శిక్షపడిన తేదీనుంచి ఆతడిపై అనర్హతవేటు పడుతుంది. లేదా జైలుశిక్ష తర్వాత మరో ఆరేళ్లపాటు పోటీచేసేందుకు చట్టం అనుమతించదు. ఇపుడు 15ఏళ్లనాటి ఈకేసులో రెండేళ్ల జైలుశిక్షపడినందున అబ్దుల్లా ఆజమ్‌ఖాన్ ఎమ్మెల్యేగా అనర్హుడని, ఈనెల 13వ తేదీనుంచి ఈ స్థానం ఖాళీగానే ఉన్నట్లు పరిగణిస్తామని తెలిపారు. 2020లో కూడా ఒకపర్యాయంఅలహాబాద్‌హైకోర్టు ఆతడి ఎన్నికను పక్కనపెట్టింది. 2019 డిసెంబరు 16నుంచి ఆతడిపై అనర్హతవేటు ఉన్నట్లు తేలింది. నామినేషన్‌పత్రాలు దాఖలుచేసేనాటికి ఆతడికి 25 ఏళ్ల వయసులేదని అందువల్ల ఆతడు ఎన్నికల్లో పోటీని అనర్హుడని తేల్చింది.



సువార్‌నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా ఆతడు నామినేషన్‌పత్రాలు దాఖలుచేసాడు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో అదేనియోజకవర్గంనుంచి ఎన్నికైన ఆతడు ఇపుడు మరోసారి అనర్హత వేటు పొందాడు. గత ఏడాది అజామ్‌ఖాన్ రామ్‌పూర్‌సదర్‌నుంచి ప్రాతినిధ్యం వహించారు. కోర్టు ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష విధించడంతో అనర్హత వేటుపడింది.

## అదానీ గ్రూప్‌పై సిబిఐ, ఈడీ దర్యాప్తు?

## పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు అంగీకారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** హిండెన్‌బెర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు మొదలైన కష్టాలు మరింత పెరగబోతున్నాయి. ఆర్థిక అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌పై దర్యాప్తుకు ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం విచారణకు స్వీకరించింది. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరుపుతామని ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంటులో జెపిసి కోసం విపక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. అదానీ గ్రూప్‌పై వచ్చిన తీవ్ర ఆరోపణల నేపథ్యంలో సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ నేత డాక్టర్ జయా ఠాకూర్ అత్యవసర విచారణ కోరారు. అయితే దీనిపై స్పందించిన సిజెఐ డివై చంద్రచూడ్ తొలుత ఫిబ్రవరి 24న విచారణ చేపడతామని తెలిపారు. అయితే ఇప్పటికే దాఖలైన రెండు పిటిషన్లపై విచారణ ఫిబ్రవరి 17న ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది సిజె దృష్టికి తెచ్చారు. దీంతో శుక్రవారం ఈ రెండు పిటిషన్లతో కలిపి దీన్ని కూడా విచారిస్తామని పేర్కొన్నారు.
అలాగే కాంగ్రెస్ నేత జయా ఠాకూర్ ఈ పిటిషన్‌లో అదానీ గ్రూప్‌లో ఎల్‌ఐసి, ఎస్‌బిఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు భారీ మొత్తాలు పెట్టుబడులు పెట్టడంపైనా విచారణ కోరారు. బహిరంగ మార్కెట్లో షేర్ విలువ రూ.1800 ఉండగా, దాన్ని కాదని అదానీ గ్రూప్‌లో ఈ రెండు సంస్థలు రూ.3200కు ఒక్కో షేర్ కొనుగోలు చేయడాన్ని ప్రశ్నించారు.
గౌతమ్ అదానీ, ఆయన సహచరులు లక్షల కోట్ల ప్రజాధనాన్ని స్వాహా చేశారని ఆరోపించిన పిటిషనర్ ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ, ఈడీ,
డిఆర్‌ఐ, సెబి, ఆర్‌బిఐ, ఎస్‌ఎఫ్‌ఐఒ వంటి సంస్థలతో దర్యాప్తు చేయించాలని కోరారు.

## కోహినూర్ వజ్రంపై బ్రిటన్ రాజవంశం కీలక నిర్ణయం

**లండన్, ఫిబ్రవరి 15:** బ్రిటన్ యువరాజుగా చార్లెస్ 3 పట్టాభిషేకం మరో మూడు నెలల్లో జరగబోతోంది. ఈ నేపథ్యంలో బ్రిటిష్ రాజవంశం ఒక నిర్ణయాన్ని తీసుకుంది. పట్టాభిషేకంలో కోహినూర్ వజ్రాన్ని ధరించకూడదని నిర్ణయించింది. ఈ కిరీటానికి బదులు క్వీన్ మేరీ ధరించిన మరో కిరీటాన్ని కెమిల్లా ధరించనున్నారు. పట్టాభిషేకం సమయంలో రాణి కెమిల్లా కిరీటధారణ కార్యక్రమంలో ఈ వజ్రాన్ని ధరించాలని తొలుత భావించినా చివరకు ఆ ఆలోచనను పక్కనపెట్టారు. క్వీన్ మేరీ ధరించిన మరో కిరీటాన్ని కెమిల్లా ధరించనున్నారు. ఈ కిరీటంలో క్వీన్ ఎలిజబెత్ 2కి చెందిన నగలను పొదగనున్నారు. ఇక క్వీన్ ఎలిజబెత్ 2 కిరీటంలో కోహినూర్ వజ్రం ఉండేది. దాదాపు ఏడు దశాబ్దాల పాటు ఆమె మరనించే దాకా ఆమె కిరీటంలో వజ్రం ఉంది.



కోహినూర్ వజ్రం మన దేశానికి చెందినది అనే విషయం అందరికీ తెలిసిందే. నేపథ్యంలోనే భారత్‌తో దౌత్యపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కోహినూర్‌ను ధరించకూడదని రాణి కెమిల్లా నిర్ణయించినట్లు సమాచారం.

# ఆర్‌బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

## - హైదరాబాద్ ఆర్‌బిఐలీడ్ డిస్ట్రిక్ట్ అధికారిణి పూర్ణిమ



**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక క్రమశిక్షణ ఆర్థిక సంక్షోభసమయంలో సహాయం చేస్తుందని హైదరాబాద్ ఆర్‌బిఐ లీడ్ డిస్ట్రిక్ట్ అధికారిణి పూర్ణిమ తెలిపారు. వివిధ ప్రభుత్వ పథకాలు,బ్యాంకింగ్ మార్గదర్శకాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ విధానంలోని సైబర్ సేఫ్టీ పద్దతులు మొదలైన వాటిపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఆర్‌బిఐ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం వివిధ శాఖల అధికారులతో తిరుపతిలోని శ్వేత భవనంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించారు.

తిరుపతి ఆర్‌బిఐ హెడ్ సుభాష్ వివిధ ఆర్థిక, సైబర్ నేరాల గురించి హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ పాస్‌వర్డ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పకూడదన్నారు.

ఆన్‌లైన్ గేమ్‌ల బారిన పడవద్దని, అనధికార లోన్‌యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి తెలియజేశారు. ఆర్‌బిఐ అధికారి ఎల్‌ఎంనాయుడు మాట్లాడుతూ బాలికల కోసం ఉద్దేశించిన

సుకన్య సమృద్ధి యోజన(21 సంవత్సరాలవరకు), ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన18-50 సంవత్సరాల పౌరులకు వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్వేత డైరెక్టర్ ప్రశాంతి,టిటిడి ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి

## - జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



జెఆర్‌సి, విశ్వభారతి మెగా ఫెస్ట్ సభలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, పక్కన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** విలువలతో కూడిన విద్యాభ్యాసంతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని బంగారు భవిషత్తును సాధించుకోవాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం జరిగిన జెఆర్‌సి, విశ్వభారతి మెగా ఫెస్ట్‌లో ముఖ్యఅతిధిగా ప్రభుత్వవిప్ ఉదయభాను, విశిష్ట అతిధిగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జెఆర్‌సి, విశ్వభారతి విద్యాసంస్థలు జగ్గయ్యపేట ప్రాంతంలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంశించారు. ప్రతిభ కనపర్చే విద్యార్థులకు ఎంతో విలువైన బహుమ తులను అందజేస్తూ ప్రోత్సహిస్తున్న తీరు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు పూర్తి లాభాపేక్షతో కాకుండా నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఇంగ్లీషు మీడియం, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్య తదితర పథకాలను అమలు చేయటంతోపాటు నాడు, నేడు ద్వారా పాఠశా లల రూపురేఖలను మార్చివేసి విద్యారంగంలో సంస్కరణలు చేపట్టారన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యా ర్థులకు కళా శాల యాజమాన్య చైర్మన్ రంగాపురం నరసింహారావు తలిదండ్రుల జ్ఞాపకార్థం బంగారు పతకాలను, ప్రశంశా పత్రాలను విప్ ఉదయ భాను చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రాష్ట్రమైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్త నంబూరి రవి, తన్నీరు నాగేంద్ర, కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ రాజీవ్, జెఆర్‌సి ప్రిన్సిపాల్ జూటూరి అబ్బులు, విశ్వ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌డైరెక్టర్ రాజు, వైఎస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో నారా లోకేష్ పాదయాత్ర

## - మార్చి 09, 10 తేదీలలో కొక్కంటి క్రాస్ వద్ద జిల్లాలోకి ప్రవేశం

## - మడకశిర, హిందూపురం, రాయదుర్గం మినహా అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్ర

## - దాదాపు 35 రోజులు జిల్లాలో లోకేష్ పాదయాత్ర



**అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి యువనాయకుడు నారా లోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్రకు రూట్ మ్యాప్ రూపొందించే పనిలో టిడిపి నాయకులు ముళ్లగుళ్లాలు పడుతున్నారు. నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా రోజువారి రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు ఆ పార్టీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. మొదట్లో కదిరి నియోజకవర్గానికి సంబంధించి రూట్ మ్యాప్‌ను విడుదల చేసే పనిలో టిడిపి నేతలు సమాలోచన చేస్తున్నారు. మార్చి 9, 10 తేదీల్లో కొక్కంటి క్రాస్ వద్ద అనంతపురం జిల్లాలోకి లోకేష్‌పాదయాత్ర ప్రవేశించే అవకాశం ఉంది. చిత్తూరు జిల్లా నుంచి కొక్కంటి క్రాస్ మీదుగా సత్యసాయి జిల్లాలోకి ప్రవేశించి మొదట్లో కదిరి శాసనసభ నియజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకోనున్నారు. వివిధ వర్గాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోనున్నారు. జనవరిలో కుప్పం నియోజకవర్గం నుంచి యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో పర్యటిస్తూ ప్రభుత్వ వ్యతిరేక చర్యలపైన ధ్వజమెత్తారు. సీఎం జగన్‌పై విమర్శలు గురిపిస్తున్నారు. లోకేష్ పాదయాత్రపై టీడీపీ శ్రేణుల్లో మంచి స్పందన లభిస్తోందని, టీడీపీ వారు సంతోషంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాలో యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని ఇటు శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ నేతలు, అటు అనంతపురం జిల్లా టీడీపీ నేతలు భారీ సన్నాహాల్లో ఉన్నారు. సత్యసాయి జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుకాలవ శ్రీనివాసులు నేతృత్వంలో లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు భారీ సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు 35 రోజులపాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్ర కొనసాగే అవకాశం ఉంది. మడకశిర, హిందూపురం, రాయదుర్గం శాసనసభ నియోజకవర్గాలు మినహా, మిగతా 11 శాసనసభ నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్ర కొనసాగే విధంగా వ్యూహారచన చేస్తున్నారు. కొక్కంటి క్రాస్ వద్ద మార్చి 9, 10 తేదీల్లో కదిరి నియోజకవర్గంలోకి ప్రవేశించిన తర్వాత పుట్టపర్తి, ధర్మవరం, పెనుకొండ, రాప్తాడు, కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, శింగనమల, అనంతపురం, తాడిపత్రి నియోజకవర్గాల మీదుగా లోకేష్ పాదయాత్ర కొనసాగే అవకాశం కనిపిస్తోంది. అనంతపురం జిల్లాలో పాదయాత్ర ముగిసిన తర్వాత కర్నూలు జిల్లాలో చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎలా కొనసాగుతుంది.. ప్రజల నుంచి ఏ విధంగా స్పందన ఉంటుందన్నది చర్చనీయాంశంగా మారింది.

# గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో ట్రిప్లింగ్‌పనులు

## - వివిధ ప్రాంతాల వారీగా దారిమళ్లించిన రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట-బల్హార్ష గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో మకోడి-విరూర్‌ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న 14 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌కు అనుసంధాన పరిచే నాన్-ఇంటర్లాకింగ్ సాంకేతిక పనులు జరుగుతున్నందున, రైల్వే శాఖ ఇప్పటికే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మరికొన్ని రైళ్లను వివిధ ప్రాంతాల మీదుగా దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 15 నుంచి 24 వరకు వశాఖపట్నం-న్యూ ఢిల్లీ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 20805/06 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 16, 23 తేదీల్లో విశాఖపట్నం-గాంధీధాంల మధ్య తిరిగే నెంబర్ 20803 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 19న గాంధీధాం నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 20804 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 19న పూరి ను ంచి ఓఖా వెళ్లే నెంబర్ 20819 ఎక్షప్రెస్‌ను, ఈ నెల 15, 22 తేదీల్లో ఓఖా నుంచి పూరి బయల్దేరే నెంబర్ 20820 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను విజయగరం, రాయగడ్, తిత్లాఘర్, రాయపూర్, నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. ఈ నెల 15, 21, 22 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి హిసర్ వెళ్లే నెంబర్ 22737 ఎక్స్‌ప్రెస్‌ను, హిసర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 22738 ఎక్స్‌ప్రెస్ రైళ్లను వికారాబాద్, పర్లి, వైద్యనాథ్, పూర్ణా, అకోలల మీదుగా మళ్లించారు. ఈ నెల 17, 24 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి పాట్నా వెళ్లే నెంబర్ 07256 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15, 20, 22 తేదీల్లో పాట్నా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 03253 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈనెల 16, 23 తేదీల్లో సుబేదార్ ఘంజ్ నుంచిసికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 04121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను వికారాబాద్, పర్లి వైద్యనాథ్, పూర్ణా, అకోలా, వార్దా, నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. ఈ నెల 15, 24 తేదీల్లో చెన్నై-అహ్మదాబాద్-చెన్నైలకు బయల్దేరే నెంబర్ 12656/57 ఎక్స్‌ప్రెస్‌లతోపాటు, ఈ నెల 18న చెన్నై ఎగ్మోర్ నుంచి జోధ్‌పూర్ వెళ్లే నెంబర్ 22663 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15, 21 తేదీల్లో జోధ్‌పూర్ నుంచి చెన్నై ఎగ్మోర్ వెళ్లే నెంబర్ 22664 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 18న ధరకి బాలాజీ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 09715 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను పెద్దపల్లి, నిజామాబాద్, పూర్ణా, అకోలల మీదుగా మళ్లించారు. ఈ నెల 15, 24 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 12791 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 15, 23 తేదీల్లో దానాపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12792 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 16, 18, 19, 21, 23 తేదీల్లో రేణిగుంట నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 00761, ఈనెల 16, 18, 20, 21, 23 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి రేణిగుంటలకు బయల్దేరే నెంబర్ 00762 దూద్ దూరంతో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 15, 22 తేదీల్లో హైదరాబాద్ నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్07255, ఈ నెల 17, 24 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి సుబేధార్ ఘంజ్‌కు బయల్దేరే నెంబర్ 04122 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20న బెంగుళూరు నుంచి పాటలీపుత్రకు బయల్దేరే నెంబర్ 22352 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20న, చెన్నై నుంచి న్యూ ఢిల్లీ వెళ్లే నెంబర్ 12612 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15ను గోరఖ్ పూర్ నుంచి కొచ్చిన్ వెళ్లే నెంబర్ 12511 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మేడ్చల్, నిజామాబాద్, ముద్ఖేడ్, ఆదిలాబాద్, మజ్రీల మీదుగా మళ్లించారు. ఈ నెల 18, 21 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి తుగ్లకాబాద్ వెళ్లే నెంబర్ 00629 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15, 18, 22 తేదీల్లో తుగ్లకాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 00630 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను మెల్పక్కం, రేణిగుంట, సులేహళ్లీ, వికారాబాద్, పర్లి వైద్యనాథ్, పర్భని, ఔరంగబాద్, మన్మాడ్, ఖండ్వా, ఇటార్సీల మీదుగా మళ్లించారు. ఈ నెల 15, 22 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి శనేఛ్వాల్‌కు బయల్దేరే నెంబర్ 00633, ఈ నెల 21న శనేఛ్వల్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 00634, ఈ నెల 15, 19, 22 తేదీల్లో రాయపురం నుంచి పటేల్ నగర్‌కు బయల్దేరే నెంబర్ 00653, ఈ నెల 15, 18, 22 తేదీల్లో పటేల్ నగర్ నుంచి రాయపురంకు యబల్దేరే నెంబర్ 00654 రైళ్లను జోలార్‌పేట, మెల్పక్కం, రేణిగుంట, సులేహళ్లీ, వికాబాద్, పర్లి, వైద్యనాథ్, ఔరంగాబాద్, పర్బని, మన్మాద్, ఖండ్వా, ఇంటార్సిలమీదుగా మళ్లించారు. ఈ నెల 15, 17, 18, 19, 20, 22, 24 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12649 ఎక్స్‌ప్రనెస్ రైలును,

ఈ నెల 16, 18, 19, 20, 21, 23 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ బయల్దేరే నెంబర్ 12650 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 15, 22 తేదీల్లో యవశ ంతపూర్ నుంచి గోరక్‌పూర్ వెళ్లే నెంబర్ 22534, ఈ నెల 20న గోరఖ్‌పూర్ ఋంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 22533 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 18న యశ్వంతపూర్ నుంచి ఢిల్లీ సరాయి రోహిల్లా వెళ్లే నెంబర్ 12213 ఎక్స్‌ప్రెస్ రైలును,

ఈ నెల 20న బెంగుళూరు నుంచి గోరక్ పూర్ వెళ్లే నెంబర్ 12592 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 18న ఘోరఖ్ పూర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12591 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 21న గోరఖ్‌పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 15023 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ధర్మవరం, గుంతకల్లు, వాడి, ఖండ్వా, ఇటార్సీల మీదుగా మళ్లించారు.



# సీఆర్‌ఎస్‌లో అగ్ని ప్రమాదం

## డబుల్ డెక్కర్ కోచ్‌లో మంటలు

**రేణిగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట(తిరుపతి) సీఆర్‌ఎస్‌లో బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. వివరాలు ఇలా... సీఆర్‌ఎస్(రైల్వే కోచ్ రిపేరు వర్క్‌షాపు)లో డబుల్ డెక్కర్ కోచ్ మరమ్మతులు గురి కావడంతో మరమ్మతులు చేయడానికి తీసుకొచ్చారు. మరమ్మతుల్లో భాగంగా కోచ్‌కు వెల్డింగ్ చేస్తుండగా మంటలు వ్యాపించాయి. భోగిలోని సీట్లకు మంటలు వ్యాపించాయి. వెంటనే సిబ్బంది, అధికారులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఎలాంటి ప్రాణం నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాద విషయాన్ని అధికారులు అధికారికంగా ధృవీకరించలేదు.

# వైఎస్సార్సీని ఇంటికి పంపాల్సిన సమయం వచ్చింది

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

**రాజమహేంద్రవరం బ్యూరో 15 ఫిబ్రవరి ప్రభాతవార్త:** వైఎస్సార్ అదికార పార్టీని ఇంటికి పంపిచాల్సిన సమయం వచ్చిందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బుదవారం తూర్పుగోదావరి జిల్లాలో రోడ్‌షోలో పాల్గొన్న అయన మధురపూడి విమానాశ్రయం నుంచీ గోకవరం మీదుగా జగ్గంపేట రోడ్‌షోగా వెళ్ళారు. అనేక కూడళ్ళలో ప్రజలను అబిమానులను ప్రజలను ఉద్ధేశించి ప్రసంగించారు. గోకవరం ప్రదాన కూడలిలో అయన మాట్లాడుతూ అదికార పార్టీని ఇంటికి పంపాల్సిన సమయం వచ్చిందని, సైకో



పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అంటూ ప్రసంగించారు. ఫ్యానుకు ఒటేస్తే ఫ్యానుకు ఉరేసుకోవాల్సిన పరిస్తితి ఏర్పడిందని ఈ పాలనలో ఎవరికీ మనస్సాంతి, స్వేచ్ఛ లేదని రాబోయే ఎన్నికల్లో ఖఛ్చితంగా వైసీపీని ఇంటికి పంపుతామని అన్నారు. ఇదేం ఖర్మ రాష్టానికి అంటూ ప్రజల్లో అదికార పార్టీ వల్ల జరుగుతూన్న నష్టం ఇది అంటూ పదకాలు అమలు చేయటంలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ప్రదాన రహదారులపై మాజీ ముఖ్యమంత్రి కోసం ప్రజలు ఎదురుచూడగా విమానాశ్రయం నుంచీ రోడ్‌షో కోనసాగింది. ఈ రోజు కార్యక్రమాలు ముగిసిన అనంతరం జ్యోతుల నెహ్రూ క్యాంపుకార్యాలయంలో జగ్గంపేటలో ఉండి మరునాడు ఉదయం తూర్పుగోదావరిజిల్లా, కాకినాడ జిల్లాల పార్టీ నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోన్ని చోట్ల విగ్రహాలకు మళ్ళీ వచ్చినప్పుడు పూలమాలలు వేస్తానని రోడ్‌షోలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా పార్టీ అద్యక్షులు జ్యోతుల నవీన్, పైలా శ్రీనివాస్ బారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులు అబిమానులు పాల్గోని చంద్రబాబుకు స్వాగతం పలికారు.

# 33 మంది మావోయిస్టుల లొంగుబాటు

## ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్‌కు ఎదురు దెబ్బ - ముగ్గురిపై మూడు లక్షల రివార్డు - సుకుమా జిల్లాలో ఘటన

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో దండకారణ్యంలో సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టు ఉద్యమానికి ఆటుపోట్లు ఎదురవుతున్నాయి. మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, మహారాష్ట్రపోలీసులు ఉమ్మడి ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమం కాస్తా సన్నగిల్లిందని పోలీసులు అంటున్నారు. ఛత్తీస్‌ఘఢ్ అటవీ ప్రాంతంలో తలదాచుకుని ఉన్నతాధికారుల మాట, మరోపక్క సరిహద్దు ఛత్తీస్‌ఘఢ్ రోజురోజుకు మావోయిస్టులపై పోలీసులు పై చేయి సాగిస్తున్నారు. ఈ క్రమంలో నిత్యం ఏదో ఒక చోట ఎదురుకాల్పులు చోటుచేసుకుంటున్నాయి. మరో అడుగు ముందుకు వేసి ఆదివాసీలు మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లకుండా వారిలో చైతన్యం తీసుకువస్తున్నారు. ఆదివాసీల కోసం అక్కడి ప్రభుత్వం(పోలీస్) లోన్ వర్రా వంటి వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అమాయక ఆదివాసీలు మావోయిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితులు కాకుండా చూడటంతోపాటు ఇప్పటికే ఉద్యమంలో ఉన్నవారిని ఇంటికి పిలిపించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. మావోయిస్టు పోలీసుల మధ్య జరుగుతున్న అంతర్యుద్ధంలో ఎందరో ఆదివాసీలు ఆసువులు బాసారు. తాజాగా పోలీసులు చేపట్టిన లోన్ వర్రా కార్యక్రమానికి ఆదివాసీలు వడివడిగా ఆకర్షితులౌతున్నారు. తాజాగా గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లా పోలీసుల ఎదుట ముప్పై మూడు మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇందులో రూ.3లక్షల రివార్డు ఉన్న ముగ్గురు మావోయిస్టులు ఉండటం గమనార్హం. వీరందరి లొంగుబాటును గ్రామస్తుల సమక్షంలో ఏర్పాటు చేసి వీరి లొంగుబాటుకు సంబంధించిన వివరాలను సుకుమా పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్తులతో ముచ్చటించి ఎవరూ ఉద్యమంలో పాల్గొనవద్దని మావోయిస్టు ఉద్యమంలో సాధించేది ఏమిలేదని ప్రాణాలు పోగొట్టుకోవద్దని గిరిజనులకు హితబోదచేసారు. శబరి దళ కమాండర్‌ను సందీప్‌ను తక్షణమే కోర్టులో హాజరు పరచాలని లేదంటే రెండు రాష్ట్రాల అధికార పార్టీ నేతలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం జిల్లా - అల్లూరి సీతారామరాజు



పోలీసుల ముందు లొంగిపోయిన మావోయిస్టులు

డివిజన్ కార్యదర్శి ఆజాద్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. పార్టీ పనిమీద వెళ్లిన శబరి దళ కమాండర్ కామ్రేడ్ సందీప్‌ను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. ఇప్పటి వరకు కామ్రేడ్ సందీప్ అరెస్టుపై పోలీసులు ఎటువంటి ప్రకటన విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. ఉద్యమ ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, సందీప్‌కు ఎటువంటి హాని తలపెట్టకుండా కోర్టులో హాజరు పరచాలన్నారు. లేదంటే బిఆర్ఎస్, వైఎస్సార్ పార్టీల నేతలకు తగిన మూల్యం తప్పదన్నారు. ఈ మేరకు ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

# లోకేష్ పాదయాత్రలో అడుగడుగున బ్రహ్మారథం పట్టిన మహిళలు

**పిచ్చాటూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 20వ రోజు బుధవారం కీలపూడి విడిది కేంద్రంలో దళిత సామాజిక వర్గంతో మాటామంతి కార్యక్రమం అనంతరం 10.45 గంటల నిమిషాలకు పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్రలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అడుగడుగునా మంగళహారతులు, కొబ్బరి కాయలు దిష్టి తీసి కొట్టడం గజమాలతో స్వాగతాలు పలకడం రోడ్ల పై పూల పాన్పులను ఏర్పాటు చేయడంతో పాటు మహిళలు జననీరాజనాలతో బ్రహ్మారథం పట్టారు. పిచ్చాటూరు బ్రహ్మంగారి గుడి వద్ద అయ్యప్ప స్వామి మాలధారణ ధరించిన ఏఎంసి మాజీ చైర్మన్ ఇళంగోవన్ రెడ్డి బృందం ఇరుముడిని లోకేష్ చేతులు మీదుగా కట్టించుకొని పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలంటూ అయ్యప్పకు మొక్కులు తీర్చడానికి వెళ్లారు. అనంతరం కాళహస్తి క్రాస్ రోడ్ గాంధీ సర్కిల్ వద్ద, చేపల మార్కెట్ల వద్ద శేషం పేట, రెప్పల పట్టు, ఎల్వి పురం అరుంధతి వాడ మధ్యాహ్న భోజన విడిది కేంద్రం అవరణంలో అద్దాలమేడ, గొల్లకంద్రిక బస్టాప్ వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు లోకేష్‌కు స్వాగత ఏర్పాట్లు చేశారు. రెప్పాలపట్టు సమీపంలోని శ్రీకాళహస్తి నుండి పిచ్చాటూరుకు వస్తున్న ఆర్టీసీ బస్సులో ఎక్కిన లోకేష్ ప్రయాణికులతో పెంచిన చార్జిలపై ఆరా తీసారు. కొంత సేపు కులాసా ప్రశ్నలతో ప్రభుత్వ వ్యతిరేక విధుల విధానాలను వారికి వివరిస్తూ చిట్ చాట్ చేశారు. చివరిగా బస్ దిగే సమయంలో బస్ కండక్టర్‌తో కరచాలనం చేయడానికి సందేహిస్తున్నారా, ఉద్యోగం పోదులే అని అన్నారు. అరుణానది వంతెన వద్ద తెప్పల పై చేపలు పడుతున్న మత్స్య కార్మికులతో కొంతసేపు ముచ్చటించారు. పిచ్చాటూరు పట్టణ సమీపంలోని రోడ్డు పరిసరాల్లో చిల్లరకొట్టు నడుపుతున్న రజియా అను మహిళతో లారీ డ్రైవర్‌తో జీవన విధానంపై కొంతసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పనపాక లక్ష్మి, ఎమ్మెల్సీ కాల్వ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే హేమలత, సత్యవేడు ఇంచార్జి హెలెన్, నర్సం యాదవ్, జెడి రాజశేఖర్, తిరుమల రెడ్డి, ఇలంగోవన్ రెడ్డి, పద్మావరాజు, సతీష్ నాయుడు, వాసు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నారా లోకేష్‌కు గజ మాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

# టిడ్కో ఇండ్ల లబ్ధిదారులను మోసం చేసిన వైఎస్సార్సీ

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో పేదలకు సొంత ఇంటి కలను నిజం చేస్తామని కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టిన సామినేని ఉదయభాను ప్రజల్ని మోసగించారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీరాం రాజగోపాల్ పట్టణ నాయకులు పాల్గొన్నారు. రాజగోపాల్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో నిర్మించిన టిడ్కో ఇండ్లను 70 శాతం పూర్తిచేసి ఎన్నికల కోడ్ కారణంగా మిగిలిన 30 శాతం పనులను నిలిపివేయటం జరిగిందన్నారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహనరెడ్డి, సామినేని ఉదయభాను టిడ్కో లబ్ధిదారులతో మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక ఎలాంటి రుణంలేకుండా లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా ఇండ్లు అందజేస్తామని హామీ పత్రాలను అందజేశారన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేండ్లు దాటినా కనీసం మౌళిక సదుపాయాల కల్పించకుండా, టిడ్కో ఇండ్ల నిర్మాణ పనులు ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్ళకుండా పూర్తిగా నిలిపి వేశారన్నారు. నేడు లబ్ధిదారులను బ్యాంకు ద్వారా రుణం తీసుకోవాలని స్థానిక ఎంఎల్ఏ, వారి కౌన్సిలర్లు చెప్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. లబ్ధిదారుల్లో గందరగోళం నెలకుందన్నారు. రేపు రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని లబ్ధిదారులకు ఖచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం వారికి ఇండ్లు ఇచ్చే బాధ్యతను తాము స్వీకరిస్తామని హామీ ఇచ్చారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, షేక్ సత్తార్, కన్నెబోయిన రామలక్ష్మి, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, గొట్టె నాగరాజు, నకిరికంటి వెంకట్, షేక్ మదార్, కర్ల జోజి, షేక్ ఖాసిం, సూర్యదేవర రాంప్రసాదు, గెల్లా వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పార్టీ నాయకులు

# వచ్చే ఎన్నికల్లో పోటీకి రెడీ

## ఎంఐఎం నట్లు, బోల్టులు కెసిఆర్ దగ్గరే ఉన్నాయి

## బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికలలో పోటీ చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానని బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్‌రావు అన్నారు. మల్కాజిగిరి ఎంపి స్థానం నుంచి ఆయన పోటీ చేస్తారన్న వార్తల నేపథ్యంలో స్పందించారు. పార్లమెంటుకు పోటీ చేసేందుకు తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. అసెంబ్లీ అయినా ఒకే అన్నారు. ఎంత మంది బిజెపిలో చేరినా ఇబ్బంది లేదని, వారికి ఏదో ఒక బాధ్యత అప్పగిస్తామని మురళీధర్ చెప్పారు. పార్టీలోని ఒరిజినల్ కేడర్ ఎక్కడా ఇబ్బంది పడటం లేదని వెల్లడించారు. రాహుల్‌గాంధీ ఏది మాట్లాడినా బూమరాంగ్ అవుతుం దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎం నట్లు, బోల్టులు అన్ని సిఎంకెసిఆర్ దగ్గర ఉన్నాయన్నారు. ఎంఐఎం 50 స్థానాలలో పోటీ చేస్తుందని తాను అనుకోవడం లేదన్నారు. తెలంగాణలో లెఫ్ట్ పార్టీల ప్రభావం పెద్దగా లేదని, వాటికి ఓటు బ్యాంకు కూడా లేదన్నారు.

# బిజెపి కార్యాలయానికి ప్రైవేటు సెక్యూరిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** నగరంలో బిజెపి కార్యాలయానికి భద్రత పెరిగింది. 18మంది ప్రైవేటు సిబ్బందితో సెక్యూరిటీని పెంచారు. బిజెపి కార్యాలయానికి ముప్పుఉందని గతంలో ఇంటెలిజెన్స్ వర్గాలు నివేది కలు ఇచ్చాయి. పలు భద్రతా లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేసుకోవాలని సూచనలు ఇచ్చారు. భద్రత బాధ్యత ప్రభుత్వంపై ఉందని బిజెపి నేతలు వాదించినప్పటికీ ప్రభుత్వంమాత్రం స్పందించలేదని బిజెపి నేతలు అంటు న్నారు. ఈ నేపథ్యంలో బిజెపి భద్రతకోసం ప్రైవేటు సెక్యూరిటీని నియమించు కుంది. పార్టీ కార్యాలయంలో మెటల్ డిటెక్టర్ ఏర్పాటు చేయనున్నారు. ఎన్ని కలకు సమయం దగ్గరపడుతుండడంతో జాతీయ నేతలు, కేంద్ర మంత్రులు కార్యాలయానికి వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే సోమవారం నుంచి బిజెపి కార్యాలయం పూర్తిగా ప్రైవేటు భద్రతా సిబ్బంది చేతుల్లోకి వెళ్లనుందన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సరే

# రిటర్నింగ్ అధికారి ఎక్కడ?

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించారని, ఇంకా రిటర్నింగ్ అధికారిని ఎందుకు ప్రకటిం చలేదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ప్రశ్నించారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రిట ర్నింగ్ అధికారి ఎవరో అనేది ఎన్నికల సంఘం ప్రకటించలేదన్నారు. ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలతో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అభ్యర్థి నేరాలా సమాచారం తెలిపే నిబంధన ఉందా? లేదా అంటూ ప్రశ్నించారు. ఓటరు కార్డుతో ఆధార్ కార్డు లింక్ జరిగిందని ఎన్నికల అధికారి తెలిపార న్నారు. హైదరాబాద్ అర్బన్ ఏరియా చాలా తక్కువ అయిందని, గ్రామీణ ప్రాంతాలలో 80శాతం అయిందన్నారు. మరి హైదరాబాద్‌లో ఎందుకు తక్కువ అవుతుందన్నారు. రూరల్ ఎందుకు ఎక్కువ అవుతుందన్నారు. అక్కడఅధికారులు ఆధార్‌తో జత చేయకపోతే ప్రభుత్వ పథకాలు రావని చెప్తున్నారన్నారు. ఈ విషయాలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాల న్నారు. నియోజకవర్గాల వారీగా సమాచారం ఇవ్వాలన్నారు. స్వచ్ఛందంగా ఈవిషయాలను చేపట్టాలన్న నిబంధనలు ఉన్నా, అధికారులు ఎందుకు ఒత్తిడి తెస్తున్నారని ప్రశ్నించారు.

# జాతీయ క్రీడల్లో ఆర్టీసీ ఉద్యోగులకు పతకాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** జాతీయ క్రీడల్లో ఆర్టీసీ ఉద్యోగులు పతకాలను సాధించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఆల్‌ఇండియా మాస్టర్స్ గేమ్స్‌లో ఆర్టీసీకి చెందిన ముగ్గురు ఉద్యోగులకు ఆరు పతకాలు లభించాయి. దీనికి సంబంధించి బుధవారం ఆర్టీసీ ప్రజాసంబంధాల విభాగం పంపిన ఒక ప్రకటనలో స్విమ్మింగ్‌లో కె శ్రీనివాస్ 50 మీటర్ల విభాగంలో రెండు బంగారు పతకాలు, 100 మీటర్లలో ఒక సిల్వర్, మహిళా కేటగిరిలో ఆర్చరీ 50మీటర్ల విభాగంలో ఎం అంజలికిబంగారు, 50 మీటర్ల విభాగంలో కె కిషన్‌కు సిల్వర్, షాట్‌అవుట్‌లో బ్రొంజ్ పతకాలను సాధించారు. ఈ మేరకు వీరికి సంస్థ ఎండి సజ్జనార్ అభినందనలు తెలిపారు.

# థియేటర్లలో 2.4 కోట్లకు తగ్గిన ప్రేక్షకుల సంఖ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య పడిపోయింది. కరోనాకు ముందు, తర్వాత థియోటర్లలో సినిమాలు చూసే వారిపై సర్వే నిర్వహించగా పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. కరోనా వైరస్ వ్యాపించక ముందు, తగ్గిన తర్వాత థియోటర్లకు వచ్చిన ప్రేక్షకులపై సర్వే చేస్తే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కరోనాకు మును పటితో పోలిస్తే థియేటర్లకు వెళ్లే వారి సంఖ్య గత ఏడాది దేశవ్యాప్తంగా 2.4 కోట్లకు పడిపోయింది. 2020 జనవరి నుండి మార్చి మధ్యకాలంలో 14.6 కోట్ల మంది ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లగా, గత ఏడాది ఆ సంఖ్య 12.2 కోట్లకు తగ్గిందని మీడియాకన్సల్టింగ్ సంస్థ ఒర్మాక్స్ అధ్యయనంలో తేలింది. కరోనా సమయంలో లాక్‌డౌన్ల కారణంగా థియోటర్లను మూసివేయడంతో వాటికి ప్రత్యామ్నాయంగా ఓటీటీల్లో సినిమాలు విడుదల చేయడం ప్రారం భించారు. దీంతో ఇంట్లోనే ఓటీటీల్లో సినిమాలు చూసేందుకు ప్రేక్షకులు అల వాటు పడ్డారు. ఈ నేపథ్యంలోనే కరోనా తగ్గిన తదుపరి సినిమా టికెట్ల ధర లు పెంచడం, స్నాక్స్ వంటి వాటి ధరలు విపరీతంగా పెరగడం తదితర కారణాలతో ఇంటిల్లిపాతికి భారీగా సొమ్ము ఖర్చు చేసి థియేటర్లకు వచ్చే బదులు ఓటీటీల్లో చూస్తే ఆ భారాన్ని తగ్గించుకోవచ్చనే ఆలోచనకు ప్రేక్షకులు వచ్చారు. ఈ విధంగా ఓటీటీలకు జనం అలవాటు పడినందువల్లే థియే టర్లకు వచ్చేవారి సంఖ్య తగ్గిపోయిందని గుర్తించింది. ఈ అధ్యయనంలో భాగంగా దేశంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన 15 వేల మంది సినిమా ప్రేక్షకులను సర్వే చేశారు. వారు ఇచ్చిన వివరాలతో సైజింగ్ ది సినిమా 2023 పేరిట అధ్యయన నివేదికను రూపొందించారు. థియేటర్లకు సినిమాలు చూసేందుకు వెళ్లే పురుషులు, మహిళలు, వారి వయస్సు, ఏ ప్రాంతం వారు, ఏయే భాషలకు సంబంధించిన సినిమాలను చూస్తున్నారు వంటి పలు అంశాలను గూర్చి జవాబులు రాబట్టి సమగ్ర వివరాలతో ఒక నివేదికను రూపొందించారు.

# పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టే వరకు ఉద్యమం

## 22న విజయవాడలో భారీ బహిరంగ సభ: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టాలని చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ప్రజల్లో చైతన్యం కల్పిం చడానికి ఈనెల 22నవిజయవాడలో బిసిసేన ఆధ్వర్యంలో భారీబహిరంగసభ నిర్వహించ తలపెట్టినట్లు బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు బుధవారం బిసిభవన్‌లో బిసిసేన నాయ కులు బర్కకృష్ణయాదవ్, సొంటి నాగరాజులు ఆర్.కృష్ణయ్యతో సమావేశమ య్యారు. ఈసందర్భంగా బిసిజనభేరి పోస్టర్‌ను ఆవిష్కరించి అనంతరం కృష్ణ య్య ప్రసంగిస్తూ 75సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వాలు బిసిలకు ఏరం గంలో కూడా జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వలేదని ఉద్యోగ రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో కనీసం ప్రాతినిధ్యం లభించలేదన్నారు. బిసిలు దేశసంపదను సృష్టిస్తున్నా,సంపద అనుభవించే హక్కులేకుండా పోయిం దన్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని కులాలకు, అన్ని సామాజిక వర్గాల కు వారివారి జనాభా ప్రకారంరాజకీయ ప్రాతినిధ్యం కల్పించినప్పుడే దేశం లోని బడుబలహీనవర్గాల అభివృద్ధి జరుగుతుందని అందుకు దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తెచ్చి ఉద్యమిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు గొరిగె మల్లేష్, వేములరామకృష్ణ,సి.రాజేందర్,శ్రీశైలం,రాములు పాల్గొన్నారు.



# గిరిజనులను మోసగించిన కాంగ్రెస్ పార్టీ

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శవంతమైన జీవితాన్ని అందరూ ఆచరించాలి: మంత్రి హరీష్‌రావు




బుధవారం శ్రీసంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం గిరిజనులను మోసం చేసి ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప అధ్యాత్మికవేత్త, సంఘసే వకులు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని..మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పిన ఆయన అదర్శవంతమైన జీవితాన్ని అందరూ అచరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం అవిర్భావించిన తర్వాత గిరిజనుల అరాధ్యదైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు 6శాతం నుంచి 10 శాతానికి రిజర్వేషన్లు పెంచిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. గిరిజన సంక్షేమశాఖలో 1650 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతినిచ్చిందన్నారు. 1,287 తండాలకు, గూడేలకు రహ దారి సౌకర్యం కల్పించడం కోసం 2,500 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి రూ.1,385 కోట్లు మంజూరు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 183 గిరిజన గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేయగా 75,410 మంది విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతుందన్నారు. అదివాసీ, బంజారా భవనాలను అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో 2 కోట్లతో బంజారా భవన్ నిర్మిస్తున్నా మన్నారు. రాబోయే నెల రోజుల్లో పోడు భూములకు పట్టాలు అందించడం జరుగుతుం దన్నారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో గిరిజనులు, బిఆర్‌ఎస్ ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని కెసిఅర్ నగర్ కాలనీలో మహాత్మాజ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 19 బిసి గురుకుల పాఠశాలలు ఉంటే సిఎం కెసిఅర్ చొరవతో 294 పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, అధికారులు మల్లయ్యభట్టు తదితరులు పాల్గొన్నారు.

# తండాల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం

## బంజారాహిల్స్‌లో సేవాలాల్ మందిరం నిర్మిస్తాం

## కొండగట్టు బాధితులను అన్ని విధాల ఆదుకోవాలి

## దమ్ముంటే గిరిజన రిజర్వేషన్లు అమలు చేయాలి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

## పార్టీ కార్యాలయంలో ఘనంగా సేవాలాల్ జయంతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** బిజెపి అధికారంలోకి వస్తే తండాల సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకంగా డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ హామి ఇచ్చారు. సేవాలాల్ నడయాడిన బంజారాహిల్స్‌లో సేవాలాల్ మందిరాన్ని నిర్మిస్తామన్నారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలలో మాజీ ఎంపి రవీంద్రనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవం, కారణజన్ముడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కట్టుబాట్లు, ఆచారవ్యవహారాలు, విలక్షణమైన దుస్తువులు, ఆభరణాలతో ప్రత్యేకతను చాటుకుని బంజారాజాతికి ఆదర్శప్రాయుడు అయ్యాడన్నారు. అటు బ్రిటీష్ పాలకులు, ఇటు ముస్లిం పాలకుల మత ప్రచారంతో అనేక ఇబ్బందులు పడ్డ బంజారాసమాజాన్ని తన ధర్మ ప్రచార బోధనలతో సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు అన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం ఎనిమిది మంది గిరిజనులకు కేబినెట్‌లో స్థానం కల్పించారన్నారు. ఆదివాసి మహిళను రాష్ట్రపతి చేశారన్నారు. తెలంగాణలో మాత్రం కెసిఆర్ గిరిజనులను మోసం చేస్తున్నారన్నారు. సేవాలాల్‌తో పాటు అంబేడ్కర్, పూలే, జగ్జీవన్‌రాం వంటి ప్రముఖుల జయంతి, వర్ధంతిలకు హాజరు కాడన్నారు. మంచి నీటి కోసం తండాలు ఇంకా అల్లాడుతున్నారన్నారు. మిషన్ భగీరథ నీళ్ల ఊసే కనిపించడం లేదన్నారు. ఈ రోజు హైదరాబాద్‌లో ఏ అడ్డా మీద చూసినా లంబడాలు కనిపిస్తున్నారన్నారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పి ఇచ్చి ఏళ్ల తరబడి అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారన్నారు.



బుధవారం బిజెపి కార్యాలయంలో జరిగిన సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్

# బిఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు: రేవంత్‌రెడ్డి



దేవరుప్పులలో బుధవారం రైతులతో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తొమ్మిదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్‌ఎస్ పార్టీతో ఎట్టిపరిస్థితుల్లో పొత్తు పెట్టుకునేది లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి చేపట్టిన పాద యాత్రలో భాగంగా దేవరుప్పుల మండలకేంద్రంలో ఆయన లోడెంగి కొండయ్య అనే రైతుతో ఆప్యాయంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని, పాలకుర్తిలో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఈసందర్భంగా రైతును రేవంత్‌రెడ్డి కోరారు. కార్యకర్తల మనోభావాలు దెబ్బతీస్తూ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఎవరూ మాట్లాడవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉన్నప్పుడు పొత్తులపై చర్చ అనవసరం అన్నారు. సర్వేలపై తనకు ఎలాంటి సమాచారం లేదని, నేను ప్రజాక్షేత్రంలో ఉన్నానని, ప్రజల సమస్యలు తెలుసుకునే పనిలోనే నిమగ్నమైనానని, కొంతమంది నాయకులు వారి విలాసవంతమైన స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం ఏసీ గదుల్లో కూర్చొని ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దు అన్నారు. అభ్యర్థులు ఎవరు..? ముందస్తు ఎన్నికలు వస్తాయా..? లేదా అనే విషయాలు ఎవరికీ తెలియదని, ఒక అస్పష్టమైన వాతావరణం రాష్ట్రంలో ఉన్నప్పుడు ఏ సర్వే ఏజెన్సీ కూడా స్పష్టంగా ఏమీ చెప్పలేదన్నారు. అలా ఎవరైనా చెబితే అది కేవలం వారి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే అవుతుందన్నారు. ఇలాంటి చర్చలతో తమకు ఎలాంటి ప్రయోజనం లేదని,రాష్ట్రంలో ప్రస్తుతపరిస్థితుల్లో భారాసా ఓట్ల శాతం38శాతానికి పడిపోగా కాంగ్రెస్28నుంచి 30శాతానికి పెరిగిందన్నారు. బీజేపీది 7నుంచి 11శాతంగా ఉందని, ఓట్ల శాతం ప్రజలు ఎవరివైపు ఉన్నారు అనే అంశాలపై కొన్ని అంచనాలు వచ్చాయే తప్ప ఏ పార్టీకి ఎన్నిసీట్లు వస్తాయనే విషయంలో ఎలాంటి స్పష్టత లేదని, పార్టీకి అధిష్టానం అన్ని అంశాలను గమనిస్తుందని, ప్రతీ విషయాన్ని పరిగణలోకి తీసుకుంటుందన్నారు. ఇక బీజేపీ గురించి చెబితే బోడిగుండు మీద బొచ్చు వచ్చేది లేదు.. తెలంగాణలో బీజేపీ వచ్చేది లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్‌ఆర్ పథకాలు

## ప్రజాసమస్యలను ఎత్తిచూపేందుకే పాదయాత్ర: షర్మిల

**పాలకుర్తి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచాయని అందరు ఆశీర్వదించి గెలిపిస్తే రాజన్న రాజ్యం తెస్తానని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. బుధవారం మండలంలోని శాతాపురం, తొర్రూరు, పాలకుర్తి, దర్దెపల్లి, వావిలాల, నారబోయిన గూడెంలో ప్రజాప్రస్థానం పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా లక్ష్మీనా రాయణ పురం గ్రామ సమీపంలో గౌడ్ తెచ్చిన తాటికల్లు తాగారు. అనంతరం మండల కేంద్రంలోరాజీవ్ చౌరస్తాలో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించారన్నారు. తెలంగాణలో ఏ వర్గానికి న్యాయం చేయడంలేదని, గ్రామాలలో సర్పంచ్‌లకు నిధులు ఇవ్వక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. నియోజకవర్గానికి వైఎస్ఆర్ హయాంలో 70వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని అనుకున్నారన్నారు. చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్‌లకు అనుమతులు ఇచ్చారని, వైఎస్ఆర్ హాయంలో ప్రారంభమైన ఈ రిజర్వాయర్లను ఇప్పటికి పూర్తిచేయలేదన్నారు. వైఎస్ఆర్‌ను పాలకుర్తి ప్రజలు ఇంకా గుర్తు పెట్టుకునే ఉన్నారన్నారు.



రుణమాఫీ అని,సున్నావడ్డీకే రుణాలు, ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం, డబుల్‌బెడ్‌రూంలు, మూడు ఎకరాల భూమి, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు అని సీఎం కేసీఆర్ మోసంచేశారన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే నాలుగులక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. ప్రజల సమస్యలు ఎత్తిచూపిస్తు పాదయాత్ర చేస్తున్నామన్నారు. కాంగ్రెస్‌లో గెలిచి అందరూ కేసీఆర్‌కు అమ్ముడుపోయారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసు జాగిలాల శిక్షణ పూర్తి

## మొయినాబాద్‌లో నేడు పాసింగ్ పెరేడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** నగర శివార్లలోని మొయినాబాద్‌లో గల పోలీసు జాగిలాల శిక్షణా కేంద్రంలో దేశ వ్యాప్తంగా రెండు రాష్ట్రాలకు చెందిన 48 జాగిలాలకు ఎనిమిది నెలలుగా ఇస్తున్న శిక్షణ ముగిసింది. వీటికి గురువారం నాడు పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించనున్నారు. ఈ సందదర్భంగా జరిగే కార్యక్రమానికి హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. మొత్తం 48 జాగిలాలు పాసింగ్అ అవుట్ పరేడ్‌లో పాల్గొననుండగా ఇందులో తెలం గాణ పోలీసు శాఖకు చెందినవి 36, అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన 12 వున్నాయి. మొయి నాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రెనింగ్ అకాడమిలో వీటికి ఎనిమిది నెలల పాటు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. మొత్తం జాగిలాలలో లెబ్రడార్ 21, జర్మన్ షెఫర్డ్ 1, బెల్జియం మాలివోస్ 21, కోకోర్ స్పానియల్ 4, గోల్డెన్ రిట్రీవల్ 1 వు న్నాయి. ఈ జాగిలాల వెంట 64 మంది హ్యాండ్లర్లు (జాగిలాల అలనా పాలనా చూసేవారు) కూడా వున్నారు. కాగా ఈ పరేడ్ ఎగ్జామినర్‌గా కేంద్ర హోం శాఖకు చె ందిన అధికారి డాక్టర్ చుగ్ రానున్నారు. మూడు నెలల వయస్సు కలిగిన పసి కూనలను ఇక్కడ శిక్షణ నిమిత్తం తీసుకువచ్చి భిన్నమైన కోణాలల్లో వాటికి శిక్షణ ఇచ్చి పేలుడు పదార్థాలను, అసాంఘీక శక్తులను గుర్తించడంలో శిక్షణ ఇస్తారు. విమానాశ్రయ భద్రతలోనూ వీటి పాత్ర అమోఘంగా వుంటుంది. మనుషులతో పోలిస్తే ఈ జాగిలాలకు వాసనను పసిగట్టే శక్తి 40రెట్లు అధికంగానూ, వినికిడి శక్తి 20 రెట్లు అధికంగానూ వుంటుంది. కాగా జాగిలాల వయస్సు 12 నుంచి 14 ఏళ్ల వయస్సు కాగా పోలీసుశాఖలో వీటి సేవలు ఎనిమిదేళ్లు మాత్రమే. ఆ వయస్సు వచ్చేసరికి వినికిడి శక్తితో, వాసన పసిగట్టే శక్తి వీటికి తగ్గిపోతుంది. పదవీ విరమణ చేశాక జాగిలాలను వాటి హ్యాండర్లు లేదా స్వచ్ఛంద సంస్థలు, విశ్రాంత అధికారులకు అందజేస్తారు. కాగా పోలీసు జాగిలాలు శిక్షణ పూర్తి అవడంపై డిజిపి అంజనీకుమార్ సంతోషం వ్యక్తం చేశారు. పాసింగ్ అవుట్ సంద ర్భంగా ఆయన అకాడమి అధికారులను అభినందించారు. జాగిలాల శిక్షణా అకాడమిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న నిఘా విభాగం అధిపతి అనిల్ కుమార్, డిఐజి తఫ్సీర్ ఇక్బాల్‌ను డిజిపి అభినందించారు.

# పన్ను వసూళ్ల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆదాయాలకు సంబంధించి పన్నుల వసూళ్లను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బిఆర్‌కెఆర్ భవన్‌లో అధికారులతో సమీక్షించారు. రాష్ట్రాల సొంత పన్నులు, పన్నుయేతర ఆదాయాలను సాధిం చిన పురోగతిపై సమీక్షించారు. కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్, రవాణా, మైనింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ యేడాది లక్ష్యాల సాధరనపై దృష్టిసారించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతివారం సమీక్షలు నిర్వహించి లక్ష్యాలను చేరు కోవాలన్నారు. ఆదాయాన్ని ఆర్జించే శాఖలైన కమర్షియల్ టాక్స్, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్, రవాణశాఖలు అదాయాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ ప్రణాళి కను ప్రతిపాదించాలని కోరారు. ఈ యేడాది జనవరి చివరి నాటికి పన్నుల వసూళ్లలో రూ.91,145 కోట్లు, పన్నుయేతర ఆదాయంలో రూ.6996 కోట్లు వచ్చాయని, మొత్తం రూ.98,141 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. ఈ సమావేశానికి కమిషనర్ ఇన్స్‌స్పెక్టర్,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ రాహుల్ బొజ్జ, కమర్షియల్ టాక్స్ నీతుకుమారి ప్రసాద్, ఫైనాన్స్ సెక్రటరీ రోనాల్డ్ రోస్, డైరక్టర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్ఫరాజ్ అహ్మద్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌తో పాటు పలువురు అధికారులు హాజరు అయ్యారు.

# సమాజానికి సేవ చేసేవారు ఉన్నత స్థానంలో ఉండాలి

## రమణాచారి సామాజిక సేవ ఉన్నతాధికారులకు మార్గదర్శనం కావాలి

## రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** సమాజానికి సేవచేసేవారు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే వారు ఉన్నతస్థానంలో ఉండాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. డాక్టర్ కె.వి.రమణాచారి ఐఏఎస్ అధికారిగా అనంతరం ప్రభుత్వ సలహాదారుగా ఆయన చేస్తున్న సాంస్కృతిక సామాజిక సేవ ఉన్నతాధికారులకు మార్గదర్శ నం కావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధినేత కళావిఎస్.జనార్ధనమూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మన సంక్షేమ పరిషత్ చైర్మన్ కెవి.రమణాచారి జన్మదిన సప్తాహం ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమంలలో భాగంగా ప్రముఖ సంగీత గురువు ఉదయ్ కుమార్ శిష్యబృందం ఆధ్వర్యంలో 'త్యాగ రాజస్వామి కీర్తనలు' మధురంగా గానం చేయగా, నాట్యగురువు రేణుక శిష్య బృందం కూచిపూడి నర్తనం ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సభలో ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ తెలంగాణ గడ్డంపై పుట్టిన రమణాచారి తెలుగు వారందరికి ఆత్మబంధువు అని కొనియాడారు. కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ అధికార పదవిలోఉన్న సమయంలో ఏశాఖలో ఉన్నా సమర్ధవంతంగా పనిచేసిన పాలనాధక్షుడు రమణాచారి అని అన్నారు. ఆయనకు పద్మ పురస్కారం రావాలని ఆకాంక్షించారు. డాక్టర్ కె.వి. రమణాచారి స్పందన తెలుపుతూ జీతం, హోదాల కోసం కాక సివిల్ సర్వీసెస్‌కు పోటీపడే వారు సామాజిక సేవ కోసం రావాలని అన్నారు. జీవించినంత కాలం ఎంత మన వల్ల ఇతరులకు మేలు కలిగింది అని ప్రశ్నించుకుంటే ఆ జీవితం సార్ధకమన్నారు.




కెవి.రమణాచారిని సత్కరిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, కళావిఎస్.జనార్ధనమూర్తి



# బైపాస్ రోడ్డులో తగలబడ్డ ఫర్నీచర్ కార్ఖానా

**హైదరాబాద్ (గోషామహల్), ఫిబ్రవరి 15ప్రభాతవార్త:** మూసినది అనుకుని ఉన్న పెద్ద రోడ్డులో ఉన్న ఓ గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసు కుంది. ఈ సంఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికుల కథనం ప్రకారం జియాగూడ దుర్గానగర్ చివరన్న ప్రాంతంలో డికె జైన్ సోఫాసెట్‌లకు ఉపయోగించే వస్తువు లను అమ్మకాలు చేస్తుంటారు. గత ఆరు నెలల నుంచి గోదాంలో ఎలాంటి పనులను చేపట్టకుండా మూసి వేసి ఉంచాడు. బుధవారం సాయంత్రంలో సమయంలో అకస్మాత్తుగా గోదాం నుంచి పోగలు రావడం కనిపించింది. వెంటనే స్థానికులు కుల్సుంపురా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకుని వెంటనే అగ్నిమాపకదళం ప్రమాదస్థలానికి చేరుకుని మంటలను అర్పి వేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగులేదన్నారు. అశోకా ఇండస్ట్రీస్ నిర్వాహకుడు డికెజైన్ కార్ఖానా కొనసాగిస్తున్నారు. ఈ కారా ్ఖనాలో ఫోమ్ చైర్స్, ఆఫీస్, ఎగ్జిక్యూటివ్‌చైర్స్, టేబుల్స్, ఐరన్, ఫ్లైఉడ్ రెగ్జిన్ స్పాంజి వర్క్‌లతో తయారు చేసిన నగరంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తుం టారు. ఎవరో సిగిరేటు తాగి పడవేయడంతోనే మంటలంటుకుని ఉండవచ్చునన్నారు. ఈ కేసును గోషా మహల్ ఎసిపి సతీష్‌కుమార్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. **సంఘటనాస్థలానికి చేరుకున్న జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్** శ్రీనివాసులు, గోషామహల్ ఎసిపి సతీష్‌కుమార్, సిఐ అశోక్‌కుమార్‌లతోపాటు కార్పొరేటర్ బోయిని దర్శన్‌లు అగ్నిప్రమాదం జరిగిన చోటు చేరుకుని ప్రమా దానికి గల కారణాలు తెలుసుకున్నారు.

# సనత్‌నగర్ ఇఎస్ఐ, ఎయిమ్స్‌లో కేన్సర్‌కు ప్రత్యేకవిభాగాలు

## కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫడరేషన్ వైస్‌చైర్మన్ కృష్ణమోహన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి) ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** కేంద్ర కార్మిక శాఖ ఆధీ నంలో ఉన్న సనత్‌నగర్ ఈఎస్ఐ మెడికల్ కళాశాలతో పాటు ఆసుపత్రిలో రైల్వేశాఖ పరిధిలోని లాలాగూడ రైల్వే సెంట్రల్ ఆసుపత్రి, కేంద్ర ఆరోగ్యశాఖ పరిధిలోని బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో క్యాన్సర్‌కు సంబంధించి ప్రత్యేకవిభాగాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫడరేషన్(సీసీజీజీఓఓ) నేషనల్ వైస్‌చైర్మన్ వి.కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 20లక్షల మందికిపైగా ఈఎస్ఐ లబ్దిదారులున్నారని, వీరేకాకుండా రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఇతర రాష్ట్రాల రోగులను కూడా సనత్‌నగర్ ఈఎస్‌కే రెఫర్ చేస్తుంటారనని, అయితే క్యాన్సర్ బారినపడే రోగులకు అధునాతన చికిత్సల కోసం నిమ్స్‌కు రెఫర్ చేస్తుం టారని అన్నారు. క్యాన్సర్ విభాగాల ఏర్పాటు కోసం అన్ని ఆసుపత్రుల అధి పతులు ప్రతిపాదనలు వెంటనే పంపించాలని డిమాండ్ చేశారు. అంకాలజీ విభాగం ఏర్పాటుతో రోగులకు ఆధునిక చికిత్సలందడమే కాకుండా వైద్య విద్యార్థులకు పీజీ సీట్ల సంఖ్య కూడా పెరుగుతోందని పేర్కొన్నారు.

## చీఫ్‌సెలెక్టర్‌పై వేటుకు బిసిసిఐ సిద్ధం!

**న్యూఢిల్లీ:** మీడియా స్టింగ్ ఆపేషన్‌లో కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మపై బిసిసిఐ వేటువేసేందుకు యోచిస్తోంది. భారత క్రికెటర్లు ఫిట్‌నెస్ సాధించేందుకు ఇంజెక్షన్లరూపంలోడ్రగ్స్‌తీసుకుంటున్నారని వెల్లడించిన సంగతి తెలిసిందే. కోహ్లీ రోహిత్‌శర్మ మధ్య ఇగో ఫైట్‌నడుస్తోందని అన్నాడు. అలాగే కోహ్లీ బిసిసిఐ మాజీ అధ్యక్షుడు గంగూలీమధ్య జరిగిన సంభాషనల్ని కూడా ఈ స్టింగ్ ఆపరేషన్‌లో చేతన్‌శర్మ బయటపెట్టాడు. జట్టు రహస్యాలతోపాటు టీమిండియాలో ఏంజరుగుతుంటో కూలంకషంగా చేతనశర్మ చెప్పడంతో బిసిసిఐలో దుమారం రేగింది. ఆతనిపై వేటువేయాలని బిసిసిఐపెద్దలు భావిస్తున్నారు. గత ఏడాది టి20 ప్రపంచకప్ ముగిసిన తర్వాతచేతన్‌శర్మని చీఫ్‌సెలక్టర్‌బాధ్యతలనుంచి తప్పించాలని బిసిసిఐ భావించింది. కానీ పాత సెలక్షన్ కమిటీసభ్యులను తప్పించినా చేతన్‌శర్మనిమాత్రం కొనసాగించారు. తాజా స్టింగ్ ఆపరేషన్‌తో ఇపుడు ఆతనిపై వేటు తప్పేటట్లులేదు.టీమిండియా సమావేశాలు సెలక్షన్ కమిటీ సమావేశాలు, ఆటగాళ్లు, బిసిసిఐ మధ్య జరిగే సంభాషణలు ఎవ్వరూ లీక్‌చేయకూడదు. జట్టుభవిష్యత్తునుప్రమాదంలో పడేస్తుంది. కానీ చేతన్‌శర్మ స్టింగ్ ఆపరేషన్‌లో మొత్తం వెళ్లగక్కాడు. డోపింగ్‌టెస్టులకు దొరక్కుండా ఇంజక్షన్లుతీసుకుంటున్నట్లు కూడా చెప్పాడు.

## ఆర్సీబీ ఉమన్‌టీమ్‌కు మెంటార్‌గా సానియామీర్జా

**బెంగళూరు:** వుమన్ ప్రీమియర్‌లీగ్ రాయల్‌ఛాలెంజర్స్ టీమ్‌లోకి భారత టెన్నిస్‌స్టార్‌సానియా మీర్జా ఎంపికయ్యారు. ప్రీమియర్‌లీగ్‌లో బరిలోకి దిగుతున్న ఆర్సీబీ ఉమన్‌టీమ్‌కి సానియా మెంటార్‌గా వ్యవహరిస్తారని ఫ్రాంచైజీ వెల్లడించింది. ఆర్సీబీ ఇప్పటికే స్మృతి మంధానతోపాటు చాలామంది స్టార్‌క్రికెటర్లను భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసింది. రెండుదశాబ్దాల కెరీర్‌లో టెన్నిస్‌లో ఆరుగ్రాండ్‌స్లామ్ టైటిల్స్ గెలిచిన సానియా మీర్జా 43 డబ్ల్యుటిఎ టైటిల్స్‌ని కూడా సాధించింది. ఒత్తిడిని ఎలా అధిగమించాలోసానియా కు బాగా తెలుసని చెప్పిన ఆర్సీబీ డబ్ల్యుపిఎల్‌లో ఆర్సీబీ ప్లేయర్లకి మెంటార్‌గా తన అనుభవ పాఠాల్ని చెపుతోంది. సుదీర్ఘ కెరీర్‌లో సానియా మీర్జాని పద్మభూషన్




అర్జున అవార్డుతోపాటు మేజర్‌ధ్యాన్‌చంద్‌ఖేల్‌రత్న అవార్డుకూడా వరించింది. మెంటార్‌గా తన నియామకంపై సానియా స్పందిస్తూ ఆర్సీబీ చాలా పాపులర్ టీమ్. కొన్నేళ్లనుంచి ఐపిఎల్‌లో ఆర్సీబీ టీమ్‌ను ఫాలో అవుతున్నాయ. వుమన్ ప్రీమియర్‌లీగ్‌తో ఉమెన్‌టీమ్‌ని ఆర్సీబీ బిల్డ్‌చేయడం చాలా అనందంగా ఉంది. ఈ లీగ్‌తో దేశంలో అమ్మాయిల క్రికెట్ మరో స్థాయికి చేరుతుంది. దేశంలోని అమ్మాయిల ఫస్ట్‌ఛాయిస్ స్పోర్ట్స్‌క్రికెట్ అవుతుందని ఆమె వెల్లడించింది.



# టీమిండియా నంబర్‌వన్

### ఐసిసి ర్యాంకుల్లో అన్నింటా అగస్థానమే

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు అత్యంత అరుదైన ఘనత సాధించింది. అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి బుధవారం విడుదలచేసిన టీమ్ ర్యాంకింగ్స్‌లో మూడు ఫార్మాట్లలోనూ టీమిండియా నంబర్‌వన్‌గా నిలిచింది. ఇప్పటివరకూ ఆసియాలో ఏ దేశం టీమ్‌కు కూడా ఈరికార్డుసాధ్యం కాలేదు. వారం రోజుల క్రితంవరకూ వన్డే, టి20 ర్యాంకింగ్స్‌లో టాప్‌లో ఉన్న టీమిండియా గత శనివారం నాగ్‌పూర్‌టెస్టులో ఆస్ట్రేలియా జట్టును ఓడించడంతో టెస్టుల్లోను అగ్రస్థానంలోకి వచ్చింది. ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్‌జట్టు ప్రస్తుతం 115 పాయింట్లతో టాప్‌లో ఉండగా ఆస్ట్రేలియా టీమ్ 111 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ 106, న్యూజిలాండ్ వంద, దక్షిణాఫ్రికా 85 టాప్ ఐదుస్థానాల్లో కొనసాగుతున్నాయి. అలాగే టి20 ర్యాంకింగ్స్‌లో భారత జట్టు 267 పాయింట్లతో టాప్‌లో ఉంది. ఇక్కడ కేవలం ఒక్కపాయింట్ వ్యత్యాసంతోనే ఇంగ్లండ్ టీమ్ 266 సెకండ్‌ప్లేస్‌లో ఉంది. ఆ తర్వాత పాకిస్థాన్ 258 పాయింట్లతోమూడోర్యాంక్‌తో ఉంది. వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ జట్టు 114 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలో ఉంటే ఆస్ట్రేలియా 112 పాయింట్లతో రెండోస్థానంలోను, న్యూజిలాండ్ ఇంగ్లండ్‌జట్లు రెండూ కూడా 111 పాయింట్లతోమూడు నాలుగోప్లేస్‌లో ఉన్నాయి. ఇక పాకిస్థాన్ 106 పాయింట్లతో ఐదులో ఉంది. ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్‌యాదవ్‌న ంబర్‌వన్ బ్యాటర్‌గాఉన్నాడు. ఫాస్ట్‌బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఐసిసి వన్డేర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ బౌలర్. ఇక టెస్టు ర్యాంకింగ్స్‌లో జడేజా నంబర్‌వన్ ఆల్‌రౌండర్‌గా ఉన్నాడు. భారత్ ఆస్ట్రేలియాలమధ్య నాలుగు టెస్టుల సిరీస్ జరుగుతుండగా తొలిటెస్టు నాగ్‌పూర్‌వేదికగా శనివారంముగిసింది. రెండో టెస్ట్‌మ్యాచ్‌శుక్రవారం ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియం వేదికగాప్రారంభం అవుతుంది. ఈ టెస్టుసిరీస్ ముగిసిన తర్వాత మార్చి 17నుంచి భారత్ ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్‌కూడా జరుగుతుంది.

## ఉమన్‌ప్రీమియర్‌లీగ్ షెడ్యూలు ఇదిగో!

**ముంబయి:** మహిళలప్రీమియర్‌లీగ్ క్రికెటర్ల వేలాన్ని విజయంతంగా నిర్వహించిన బిసిసిఐ లీగ్ షెడ్యూలును విడుదలచేసింది. ముంబయి వేదికగా మార్చి 4నుంచి 26వరకూ ఈ లీగ్‌జరుగుతుంది. ఐదు జట్లు బరిలోనిలిచిన తొలి ఎడిషన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో 20 లీగ్‌మ్యాచ్‌లు, రెండు నాకౌట్ మ్యాచ్‌లు ఉన్నాయి. వాటిని ఎలిమినేటర్, ఫైనల్‌మ్యాచ్‌లుగా ప్రకటించారు. ముంబయిలోని డివై పాటిల్, సిసిఐ బ్రబౌర్న్ స్టేడియాల్లో చెరి 11 మ్యాచ్‌లు జరుగుతాయి. మార్చి 4న శనివారం గుజరాత్‌జెయింట్స్, ముంబయి ఇండియన్స్ మధ్య డీవై పాటిల్‌స్టేడియంలోజరిగే తొలిమ్యాచ్‌తో డబ్ల్యుపిఎల్‌కు తెరలేవనుంది. తర్వాతరోజు ఆదివారం తొలి డబుల్ హెడర్ మ్యార్ అంటే ఒకేరోజు రెండు మ్యాచ్‌లు ఆర్సీబీ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్, యూపివారియర్స్ వర్సెస్ గుజరాత్ జెయింట్స్‌మధ్య జరుగుతాయి. ఈసీజన్‌లో మొత్తం నాలుగు డబుల్ హెడర్స్ ఉన్నాయి. అందులో తొలిమ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు మొదలవుతుంది. రాత్రి మ్యాచ్‌లు 7.30నుంచి జరుగుతాయి. లీగ్‌దశలో చివరిపోరు మార్చి 21న బ్రబౌర్న్‌లో యూపి ఢిల్లీమధ్య జరుగుతుంది. లీగ్‌స్టేజ్‌లో ఒక్కోజట్టు మిగతా నాలుగుజట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడుతుంది. లీగ్‌దశలో అగ్రస్థానం సాధించిన జట్టు నేరుగా ఫైనల్‌చేరుతుంది. రెండుమూడు స్థానాల్లో నిలిచిన జట్లు మార్చి 24న డివై పాటిల్‌స్టేడియంలో ఎలిమినేటర్‌లోపోటీపడతాయి. ఇందులోగెలిచినజట్టుతో లీగ్‌దశ టాపర్‌ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకుంటుంది. ఫైనల్‌మ్యాచ్‌ను మార్చి 26న బ్రబౌర్న్ స్టేడియంలో షెడ్యూలుచేసారు.

## వన్డేప్రపంచకప్ జట్టులో శిఖర్‌దావన్ డౌటే!




**ముంబయి:** భారత సీనియర్ ఓపెనర్‌శిఖర్‌ధావన్ గత రెండునెలలుగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉంటున్నాడు. భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ 2023 టోర్నీ జరుగతోంది. పరిస్థితులను చూస్తే గబ్బర్ ఈమెగా టోర్నీలో ఆడటం సందేహంగానే ఉంది. ఆతని స్థానంలో యంగ్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ వరుస ఛాన్స్‌లిస్తోంది. ఆసీస్‌తో మార్చిలో మూడు వన్డేలసిరీస్‌జరుగుతోంది. ఈ సిరీస్‌కు గిల్ రావడం ఖరారే. ఏడు ఇన్నింగ్స్‌లో ఏకంగా నాలుగు సెంచరీలు బాదేయగా ఇందులో ఒకటి డబుల్‌సెంచరీకూడా ఉంది. తాను ఎంపిక కాకపోవడం అనే అంశంపై శిఖర్‌ధావన్ మాట్లాడుతూ జీవితంలో ఎత్తుపల్లాలు సహజం. సమయం అనుభవం చాలా విషయాలను మనం ఎలా హ్యాండిల్‌చేయాలో నేర్పుతుంది. అత్యుత్తమంగా ఆడాను. కానీ వేరొకరు నాకంటే మెరుగ్గా ఆడారు. అందుకేనేను ఇక్కడ ఉన్నాను. ఆతడు అక్కడున్నాడు. అయితే ఎప్పటికైనా మళ్లీ జట్టులో చోటు దక్కించుకుంటానని గబ్బర్ ధీమా వ్యక్తంచేసాడు. టి20 జట్టులోస్థానం కోసం గబ్బర్ 2021నుంచి ఎదురుచూస్తున్నాడు. వన్డే టీమ్‌లోమాత్రం గత ఏడాది చివరివరకూ శిఖర్‌ధావన్‌కు ఛాన్స్ వచ్చింది. కానీ గిల్‌రాకతో ఆతడిని సెలక్టర్లు పక్కనపెడుతున్నారు.



## అయ్యర్ వస్తే భరత్‌కు కష్టం!

### ఆసీస్‌తో రెండో టి20పై జట్టుకూర్పులు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో బోణీచేసిన టీమిండియా రెండో టెస్ట్‌ను శుక్రవారం న్యూఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఆసీస్‌జట్టుతో తలపడుతోంది. తొలిటెస్టులో ఆసీస్‌ను ఇన్నింగ్స్ 132పరుగుల తేడాతో ఓడించిన టీమిండియా మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు వస్తోంది. భారత్‌చేతిలో పరాజయం చవిచూసిన ఆసీస్ పాఠాలు నేర్చుకుంటూ రెండో టెస్ట్‌కు సిద్ధం అవుతోంది. వెన్నుగాయంతో తొలిటెస్టుకు దూరం అయిన టీమిండియా స్టార్‌బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ పూర్తిగా రికవరీ అయ్యాడు. రెండోటెస్ట్‌కు ఆతడు అందుబాటులో కివస్తాడని బిసిసిఐ వెల్లడించింది. శ్రేయస్ అయ్యర్‌రాకతో టీమిండియా మేనేజ్‌మెంట్‌కు కొత్త తలనొప్పి ప్రారంభం అవుతోంది. టీమ్‌కాంబినేషన్‌పరంగా మూడు సమస్యలు రోహిత్‌ద్రవిడ్‌ముందున్నాయి. శుభ్‌మన్‌గిల్,కెఎల్‌రాహుల్,.సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్‌లలో ఎవరిని ఆడించాలనేది తేల్చుకోలేకపోతోంది.వికెట్‌కీపర్‌గా భరత్‌నుకొనసాగించాలా వద్దా? నేది రోహిత్‌సేనకు సవాల్‌గా మారుతోంది. నాలుగో స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్‌ను ఆడించాలా లేకబెం చ్‌కే పరిమితంచేయాలా అన్నదానిపైనా తుదినిర్ణయం తేలాలి. వాస్తవానికి విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగించాలని మేనేజ్‌మెంట్ ఆసక్తితో ఉంది. శ్రేయస్ జట్టుతోకలవడం తన హోంగ్రౌండ్ ఢిల్లీలో మ్యాచ్‌జరుగుతుండటంతో జట్టులోకి రావచ్చన్న అంచనాలున్నాయి. ఓపెనర్‌గా రోహిత్, రాహుల్‌లు బరిలోకి దిగుతారు. రాహుల్‌కు ఇదే చివరి ఛాన్స్ విఫలం అయితే మళ్లీ దేశవాళీ క్రికెట్‌లోనే సత్తా చాటిచెప్పాలి.వందవ టెస్టు ఆడుతున్న పుజారాకు ఢోకాలేదు. కోహ్లీసైతం నాలుగోస్థానంలో బరిలోకి వస్తాడు.
ఐదోస్థానంలో సూర్యకుమార్‌యాదవ్‌కు మరో ఛాన్స్‌రావచ్చు. అయ్యర్‌ను ఆడిస్తే సూర్యపై వేటు ఉంటుందని చెపుతున్నారు. తొలిటెస్ట్ ఆడని గిల్‌కు అవకాశం ఇవ్వాలనుకుంటే కెఎస్‌భరత్‌తోపాటు సూర్యపై వేటుపడనుంది.గిల్ ఓపెనర్‌గా వస్తే మిడిలార్డర్‌లో రాహుల్ ఉంటాడు. ఆతడే కీపింగ్‌కూడాచేస్తాడు. దాదాపు తొలిటెస్టు కాంబినేషన్‌ను కొనసాగించేందుకే టీమిండియా మేనేజ్‌మెంట్ మొగ్గుచూపిస్తోంది. ఇక కుల్దీప్‌యాదవ్‌కు మరోసారి నిరాశ తప్పదనిపిస్తోంది. పేసర్లుగా సిరాజ్, మహ్మద్‌షమీలకు ఛాన్స్ తప్పదు. దాంతో శార్దూల్‌ఠాకూర్ బెంచ్‌కేపరిమితం కావచ్చు అన్నది క్రికెట్ ఫాన్స్ అంచనా.

## వాణిజ్యం

## ఇఎంఐ చెల్లింపు లేటయినా పెనాల్టీ కట్టక్కర్లేదు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రిజర్వ్ బ్యాంకు వరుసగా 6 సార్లుగా వడ్డీరేట్లను పెంచుతూనే ఉంది. దీంతో బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీని పెంచుతున్నాయి. దీంతో చాలా మందికి లోన్ ఇఎంఐ చెల్లింపులు గతంలో కంటే భారంగా మారటంతో సమయానికి వాటిని చెల్లించడంలో మిస్ అవుతున్నారు. సమయానికి రుణ చెల్లింపులు చేయని వారిపై బ్యాంకులు 1-2 శాతం లోటు చెల్లింపు రుసుము వేస్తుంటాయి. అయితే దీని నుంచి త్వరలోనే రుణాలు తీసుకున్న వారికి పెద్ద ఊరట లభించనుంది. ఇలాంటి జరిమానాల గురించి బ్యాంకులు విడివిడిగా వివరాలు ఇవ్వాలని ఆర్‌బిఐ తెలిపింది. వాయిదా చెల్లింపులో జాప్యం కోసం విధించే జరిమానాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. అందుకే రిజర్వ్‌బ్యాంకు సమాచారం సేకరిస్తోంది. ఫిబ్రవరి ఎంపిసి మీటింగ్ తర్వాత దీనికి సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాన్ని విడుదల చేస్తామని ఆర్‌బిఐ తెలిపింది. ఈ విషయంలో అన్ని వాటాదారుల నుంచి అభిప్రాయాన్ని సేకరిస్తోంది. ప్రస్తుతం ఆలస్యంగా రుణాలను చెల్లించడం వల్ల బ్యాంకులు వసూలుచేస్తున్న జరిమానాను తొలగించాలని రిజర్వ్ బ్యాంకు ప్రయత్నిస్తోంది. పైగా జరిమానాను బ్యాంకులు లోన్ మొత్తానికి కలుపుతుంటాయి. అందువల్ల ఎంత పెనాల్టీ పడిందో తెలుసుకోవడం కష్టతరంగా మారుతోంది.



రుణ పరిమాణం, రకాన్ని బట్టి పెనాల్టీ మొత్తం ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు మీరు నెలకు చెల్లించాల్సిన వాయిదా రూ.25వేలు ఉంటే, దీనిపై నెలకు రెండు శాతం వడ్డీ బ్యాంకు పెనాల్టీగా వసూలు చేస్తున్నట్లయితే అది రూ.500 అవుతుంది. అయితే ఇకపై బ్యాంకులు ప్రత్యేకంగా పెనాల్టీని నిర్ణయించాల్సి ఉంటుంది. లోన్ తీసుకునే వ్యక్తులు చెల్లింపుల్లో ఆలస్యం చేయడం వల్లవారి సిబిల్ స్కోర్ ప్రభావితం అవుతుంది. అనేక మార్లు లోన్ చెల్లింపులు ఆలస్యం చేయడం వల్ల క్రెడిట్ హిస్టరీదెబ్బతింటుంది. సాధారణంగా బ్యాంకు లోన్ తీసుకున్న వారికి 60 రోజుల నోటీసును పంపుతుంది. ఈ వ్యవధిలో చెల్లింపు చేయలేకపోతే దానిని బ్యాంకులు ఎన్‌పిఎగా వర్గీకరిస్తాయి. ఆ తర్వాతరుణాలు చెల్లించని వారి వద్దకు రికవరీ ఏజెంట్లను పంపుతుంటాయి. పరిస్థితి ఇంతవరకు చేరకుండా చూసుకోవాలని నిపుణులు అంటున్నారు.

## ఫోర్డ్ ఉద్యోగులకు ఝలక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** అమెరికాకు చెందిన ఆటో దిగ్గజం ఫోర్డ్ భారీగా ఉద్యోగులను తొలగించింది. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో స్తబ్ధత, మాంద్యం భయాలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల వంటి కారణాల వల్ల డిమాండ్ తగ్గటం వంటి అనేక కారణాలు వ్యాపారాలకు ఇబ్బందులు కలిగిస్తున్న సంగతి విదితమే. తాజాగా ఫోర్డ్ భారీ సంఖ్యలోనే ఉద్యోగులను తగ్గించనుంది. ఈ క్రమంలో కంపెనీకి చెందిన 3,800 మంది ఉపాధి కోల్పోనున్నాయి. ప్రధానంగా యూకే, జర్మనీ, యూరప్‌లోని ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు దీని వల్ల ప్రభావితం కానున్నారని



తెలుస్తోంది. రానున్న మూడేళ్ల కాలంలో ఈ తొలగింపులు ఉండనున్నట్లు కంపెనీ తెలిపింది. ఫోర్డ్ మోటార్స్ ఇంత పెద్ద నిర్ణయం తీసుకోవటానికి ఒక ప్రధాన కారణం ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపార రంగంలో ప్రత్యర్థి కంపెనీల నుంచి పెద్ద పోటీని ఎదుర్కొంటున్నందున తొలగింపులు తప్పడం లేదని తెలుస్తోంది. 2025 నాటికి యూరోపియన్ ఇంజినీరింగ్ వ్యాపారాన్ని రీస్ట్రక్చర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం జరిగిందని తెలుస్తోంది. జర్మనీలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఫంక్షన్‌లలో కంపెనీ 2,300 మందిని తొలగించనున్నట్లు ఫోర్డ్ పేర్కొంది. అలాగే యూకేలో దాదాపు 1,300 మంది ఉద్యోగులను, యూరప్‌లోని కొన్ని ప్రాంతాల్లో మరో 200 మంది ఉద్యోగులను రానున్న మూడేళ్ల కాలంలో తొలగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. యూరప్‌లోని ఫోర్డ్ మోడల్ ఇ జనరల్ మేనేజర్, మార్టిన్ శాండర్ దీనిపై స్పందిస్తూ, ఇది కష్టమైన నిర్ణయమని, రానున్న నెలల్లో దీనిని ఎదుర్కొనేందుకు ఉద్యోగులకు మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.

## రెండోరోజూ లాభాలతోనే సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 15:** స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. బుధవారం ఉదయం నష్టాల్లో ప్రారంభం అయిన మార్కెట్లు చివరి గంటలో తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాయి. చివరిలో ఐటి, స్థిరాస్థి వాహనరంగ షేర్ల నుంచి వచ్చిన మద్దతు మార్కెట్లను గట్టెక్కించింది. ఆసియా మార్కెట్లు నష్టాల్లో ముగిసినప్పటికీ మన సూచీలు మాత్రం సానుకూలంగా స్థిరపడ్డాయి. ఇంట్రాడేలో 61,352.55 నుంచి 60,750.32 పాయింట్ల మధ్య సెన్సెక్స్ కదలాడింది. చివరకు 242.83 పాయింట్ల లాభంతో 61,275.09 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 17,986.60 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి చివరకు 86 పాయింట్ల లాభంతో 18,015.85 వద్ద ముగిసింది.




మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.78 వద్ద నిలిచింది. సెన్సెక్స్ 30 సూచీల్లో 10 షేర్లు నష్టపోయాయి. టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, ఎంఅండ్‌ఎం, టాటా స్టీల్, కొటాక్ మహీంద్రాబ్యాంక్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్ షేర్లు లాభపడ్డాయి. హెచ్‌యుఎల్, ఐటిసి, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్‌ఇండ్‌బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎన్టీపిసి పవర్‌గ్రిడ్; యాక్సిస్ షేర్లు నష్టపోయాయి. అదానీ గ్రూప్ షేర్లు మిశ్రమంగా ముగిసాయి. ఎన్‌డిటివి, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎసిసి, అదానీ విల్మర్, అదానీ పోర్ట్స్‌వంటి సంస్థలు లాభాల్లో ముగిసాయి. డిసెంబరు త్రైమాసికంలో మంచి ఫలితాలు వచ్చిన నేపథ్యంలో ఫినోలెక్స్ కేబుల్స్ షేర్లు ఇంట్రాడేలో 700 వద్ద 52 వారాల గరిష్టంలో ముగిసింది. చివరకు 12.45శాతం లాభంతో 672.20 వద్ద స్థిరపడింది. మూడో త్రైమాసికంలో ఫలితాలు అంచనాలను మించిన నేపథ్యంలో ఐషర్ మోటార్స్ షేర్లు బుధవారం 4.42 శాతం పెరిగి 3,316 రూపాయల వద్ద ముగిసింది.

## ట్విట్టర్ సిఇఒ కుర్చీలో పెంపుడు కుక్క

**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ మరోసారి వార్తల్లో నిలిచారు. తన పెంపుడు కుక్క ఫ్లోకిని ట్విట్టర్ సిఇఒ కుర్చీలో కూర్చొబెట్టారు. దీనికి సిఇఒ అని రాసి ఉన్న షర్టుని తొడిగారు. ట్విట్టర్ కొత్త సిఇఒ ఇతనే అంటూ ఆ ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అంతేకాకుండా ఇదివరకు సిఇఒగా పనిచేసిన భారతీయుడు పరాగ్ అగర్వాల్ కంటే తన కుక్క ఫ్లోకినే మెరుగ్గా పనిచేస్తుందన్నారు. తద్వారా పరాగ్‌పై మరోసారి తన అక్కసు వెళ్లగక్కారు. న్యాయ పోరాటం తర్వాత ట్విట్టర్‌ను హస్తగతం చేసుకునే మస్క్



అందులో పనిచేస్తున్న కీలక వ్యక్తులపై చర్యలు తీసుకున్నారు. ఈ డీల్ పూర్తయిన వెంటనే అగర్వాల్ ట్విట్టర్ లీగల్ హెడ్ విజయ గద్దె, సిఎఫ్ఒ సెగల్‌ను తొలగించారు. వారిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ తన చేతిలోకి రాగానే అనేక మార్పులు చేశారు.

## ఎస్‌బిఐ రుణాలు మరింత ప్రియం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రుణాలు మరింత ప్రియం కానున్నాయి. గత వారం ఆర్‌బిఐ కీలక రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చిన విషయం విదితమే. ఈ క్రమంలో ఎస్‌బిఐ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు బుధవారం ప్రకటించింది. సవరించిన రేట్లు తక్షణమే అమలవుతాయని బ్యాంకు స్పష్టం చేసింది. బ్యాంకు అధికారిక వివరాల ప్రకారం, వినియోగదారులు తీసుకునే వివిధ రుణాలపై ప్రభావం చూపే యేడాది కాలవ్యవధి కలిగిన ఎంసిఎల్‌ఆర్ రేటు 8.40శాతం నుంచి 8.50శాతానికి పెరిగింది. ఇక ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 10 బేసిస్ పాయింట్లు పెరిగి 7.95శాతానికి నెల రోజుల ఎంసిఎల్‌ఆర్ 8.10 శాతానికి, మూడు నెలల ఎంసిఎల్‌ఆర్ 8.10శాతానికి, ఆరు నెలల కాలపరిమితిపై 8.40శాతానికి, రెండేళ్లపై 8.60 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి ఉన్న ఎంసిఎల్‌ఆర్‌ను 8.70 శాతానికి పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయించింది. ఎంసిఎల్‌ఆర్ రేటు అనేది బ్యాంకు వినియోగదారులకు ఇచ్చే రుణాల కనీస రేటు. దీని పెంపు కారణంగా వినియోగదారులు తీసుకునే గృహ, వ్యక్తిగత, వాహన రుణాలపై వడ్డీరేట్ల ప్రభావితం అవుతాయి.

## 11 కోట్లకు పెరిగిన డీమ్యాట్ ఖాతాలు!

**ముంబై, ఫిబ్రవరి 15:** దేశీయ స్టాక్ మార్కెట్లలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య ఆరు నెలల గరిష్టానికి చేరాయి. ఈక్విటీ మార్కెట్లలో ఆకర్షణీయమైన రాబడి, కొత్త డీమ్యాట్ ఖాతా తెరిచేందుకు సులభ ప్రక్రియ, పెరిగిన పొదుపు వంటి కారణాలతో ఈ యేడాది జనవరిలో మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 11 కోట్లకు చేరుకుంది. ఇది యేడాది ప్రాతిపదికన 31 శాతం వృద్ధి అని మోతీలాల్ ఓస్వాల్ నివేదిక తెలిపింది. గత నాలుగు నెలల కంటే జనవరిలో అత్యధిక డీమ్యాట్ ఖాతాలు జోడించబడ్డాయి. అయినప్పటికీ 2021-22లో నమోదైన సగటు పెరుగుదల 29 లక్షల కంటే ఇది తక్కువగానే ఉంది. మోతీలాల్ ఓస్వాల్ ప్రకారం, గతేడాది సెప్టెంబర్‌లో 20 లక్షలు, అక్టోబరు, నవంబర్‌లలో 18 లక్షల చొప్పున, డిసెంబర్‌లో 21 లక్షల కొత్తడీమ్యాట్



ఖాతాలు పెరిగాయి. గణాంకాల ప్రకారం 2022, జనవరి నాటికి మొత్తం 8.4 కోట్ల డీమ్యాట్ అకౌంట్లు ఉన్నాయి. ఆర్థిక విషయాల గురించి పెరిగిన అవగాహన, యువతలో ట్రేడింగ్ పట్ల పెరుగుతున్న ఆసక్తి కూడా డీమ్యాట్ ఖాతాలు పెరిగేందుకు కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతా నికి జెరోధా, ఏంజెల్ వన్, గ్రో, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ మొదటి ఐదు స్టాక్ మార్కెట్ బ్రోకర్ సంస్థలుగా ఉన్నాయి.

## న్యూఏజ్ స్టాక్స్‌పై ఫండ్స్‌లో ఆసక్తి

**ముంబై, ఫిబ్రవరి 15:** జొమాటో, పేటిఎం, నైకా నూతన తరం కంపెనీలు. ఇవన్నీ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌ల అండతో వ్యాపారం నిర్వహించే సంస్థలు, తక్కువ ఖర్చుతో వ్యాపారాన్ని గణనీయంగా విస్తరించుకునే సామర్థ్యం కలిగినవి. మొబైల్ సాయంతో ఈ కంపెనీల సేవలను సులభంగా పొందవచ్చు. అందుకే జొమాటో, నైకా ఐపిఒలకు ఊహించనంత స్పందన వచ్చింది. ఆ తర్వాత అంతే వేగంగా ఇన్వెస్టర్లలో ఉత్సాహం ఆవిరైపోయింది. అమెరికా టెక్నాలజీ స్టాక్స్ భారీ పతనంతో మన దేశంలోనూ ఈ కంపెనీల షేర్లను విదేశీ ఇన్వెస్టర్లు తెగ అమ్మేశారు. దీంతో గరిష్టస్థాయి నుంచి ఇవి 50-70శాతం మధ్య నష్టపోయాయి. ప్రస్తుతం రెండో ఎపిసోడ్ మొదలైందని చెప్పుకోవాలి. మొదట ఈ కంపెనీల పట్ల అసాధారణ ఆసక్తి ఉంటే, ఆ తర్వాత మార్కెట్లో దిద్దుబాటుతో అది ఆవిరైపోయింది. ఫలితంగా




సరైన వాల్యూషన్లకు ఈ కంపెనీల విలువలు దిగివచ్చాయి. దీంతో మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు భవిష్యత్తు దృష్ట్యా ఈ కంపెనీలను ఆకర్షణీయంగా భావిస్తూ వాటాలు పెంచుకుంటున్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. జనవరిలో మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు నైకాలో 2.96 కోట్ల షేర్లు కొనుగోలు చేశాయి. ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, నిప్పన్ ఇండియా, మిరాయ్ కొనుగోలు చేసిన వాటిల్లో ఉన్నాయి. జొమాటోలో మ్యూచువల్ ఫండ్స్ 3.47 కోట్ల షేర్లను కొనుగోలు చేశాయి. పేటిఎం షేర్లను ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, మిరాయ్ అస్సెట్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, యుటిఐ, నిప్పన్ ఇండియా కొనుగోలు చేశాయి. దీర్ఘకాలంలో ఈ కంపెనీలు భారీగా వృద్ధి చెందగలవు. కనుక స్వల్పకాలంలో సవాళ్లు ఉన్నప్పటికీ ఇటీవల వీటి కొనుగోళ్ల పట్ల ఆసక్తి ఏర్పడిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయ్ కుమార్ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No.38,39 Industrial Estate, Ramanjaneyapuram, Kadapa,YSR Dist.516004. Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 64846/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.